*Issued*. 4—6—1955

# ANDHRA LEGISLATIVE ASSEMBLY DEBATES

# OFFICIAL REPORT

## SATURDAY, the 6th NOVEMBER 1954

VOL. X—No. 6

*CONTENTS*

| | | PAGES |
|---|---|---|
| I. | Questions & Answers ... ... | 141-171 |
| II | Adjournment motions :— | |
| | (i) Flood damage in Nellore district on 22-10-1954 (disallowed) ... | 172 |
| | (ii) Vow of an hon Member to sacrifice his life to achieve Visalandhra. (Disallowed.) ... | 173 |
| III. | Message from the Governor ... | 173 |
| IV. | Motion under Rule 48 of the Madras Assembly Rules (concluded.) ... | 174-265 |

PRINTED FOR ANDHRA GOVERNMENT PRESS
BY PATTABHI RAMA PRESS, ELURU

PRICE, 6 *annas*

# THE ANDHRA LEGISLATIVE ASSEMBLY

**Saturday, the 6th November, 1954**

The House met in the Assembly Chamber, Kurnool, at ten of the clock, Mr Speaker (the Hon. Sri N. Venkatramaiya) in the Chair.

## QUESTIONS AND ANSWERS

### Starred Questions.

*Ban on the Seetha Rama Raju Burra Katha Performance.*

*75-A Q.—Put by Sri C. Ramalingayya on behalf of Sri Pillalamarri Venkateswarlu:—Will the Hon. the Deputy Chief Minister be pleased to state:

(a) Whether the Seetha Rama Raju Burra Katha performance was banned by the Government;

(b) if so, why; and

(c) Whether the Government will consider the lifting of the ban on the performance?

The Hon Sri N. Sanjeeva Reddi:—Clauses (a) and (b): Yes, Sir, the recital of the Burrakatha was banned by the Composite Madras Government as it glorified violence as a means for the attainment of political ends and also contained lurid descriptions of police brutalities.

Clause (c): The Government are considering the question of lifting the ban.

Sri P. Narasimha Reddi:—కథలో బ్రిటిషు ప్రభుత్వానికి వ్యతిరేకముగా చేసిన పోరాటముమాత్రమే ఉంది. ఈ ప్రభుత్వానికి సంబంధం లేదుకాబట్టి ఎందుకు నిషేధం తొలగించకూడదు?

The Hon. Sri N. Sanjeeva Reddi:— అందుకే consider చేస్తున్నాము.

Sri P. Pundarikakshacharyulu:—అగ్గిరాముడు సినిమాలో బుర్రకథగా అది ఉన్నదికదా ఎందుకు బాన్ చెయ్యలేదు!

The Hon. Sri N. Sanjeeva Reddi :—పట్టుదల లేదు కాబట్టి కొంత allow చేసినాము. పూర్తిగా నిషేధం తీసివెయ్యడానికి ప్రయత్నం చేస్తున్నాము.

*Extent of Land Irrigated by the Tungabhadra High Level Canal.*

* 76 Q.—Sri N. Sivarami Reddi :—Will the Hon. the Deputy Chief Minister be pleased to state.

(a) the total extent of land that is proposed to be irrigated by the Tungabhadra High Level Canal as recommended by the Government for inclusion in the Five Year Plan ; and

(b) the extent that will be irrigated in each district in Andhra State ?

The Hon. Sri N. Sanjeeva Reddi :—(a) 3.6 Lakhs acres, including an extent of 80,000 acres in the territory transferred to Mysore State.

(b) 1,85,000 acres in Ananthapur District and 1,15,000 in Cuddapah District.

తుంగభద్ర హైలెవెలు ఛానలుక్రింద 3 6 లక్షలు, అంటే దాదాపు 4 లక్షల ఎకరాలు, సాగు అవుతూవుంది. 1 లక్షా 85 వేలు అనంతపురం జిల్లాలోను, 1 లక్షా 15 వేలు కడప జిల్లాలోను బళ్లారి ప్రాంతములో 80 వేల ఎకరాలు.

Sri N. Sivarami Reddi:—తుంగభద్ర ఎగువకాలువ స్కీములో ఒకభాగమని చెబుతున్న గండికోట ప్రాజక్టుక్రింద ఎంతపారుదల అవుతుంది. గండికోట ప్రాజక్టుక్రింది రిజర్వాయరు స్కీముఉండేది. దానిని విడిచిపెట్టి బారేజీస్కీము తీసుకొంటున్నారు అని తెలిసింది. ఎందుకు ఈమార్పు. ఈమార్పువల్ల కడపజిల్లాలో 50 వేల ఎకరాలుమాత్రమే అగుతుందని మంత్రిగారికి తెలుసునా?

**The Hon. Sri N. Sanjeeva Reddi**:—గండికోట అనేది తుంగభద్రక్రిందరాదు. తుంగభద్రనీరుగండికోటకురాదు. దానికి దీనికిసంబంధం లేదు. తుంగభద్ర నీటివల్ల 1 లక్ష 15 వేల ఎకరాలు సాగుకు వచ్చును. గండికోట క్రింద మరో లక్ష 50 వేలు సాగుచేసుకోవచ్చును.

6th November 1954]

Sri G. C. Kondayya :— నెల్లూరుజిల్లా జిల్లా దెబ్బతింటు న్నది. కాబట్టి తుంగభద్రానీరు పట్టిచేస్తే బాగుంటుంది

The Hon. Sri N. Sanjeeva Reddi. ,— తుంగభద్ర నీటి వల్ల లక్షల ఎకరాలు సాగుకానచ్చును పెన్నానీరు నెల్లూరుకు చాలును. క్రిష్ణనీరుకూడా తేవచ్చును నీరు ఎక్కువగావుంటే లక్షలఎకరాలు కడప అనంతపురం జిల్లాలలో ఉంది. క్రిష్ణనీరు తీసుకొనడానికి సందిగ్ధంక వస్తున్నది

The Sri N. Sivarami Reddi. :— నా ప్రశ్నకు సరిఅయిన సమాధానము లేదు. తుంగభద్ర ఎగువకాలవక్రింద లక్ష 15 వేలు సాగు అగుతుందని, గండికోట క్రింద లక్ష 50 వేలు సాగుఅగుతుందని ఉన్నది. ఇపుడు రిజరువాయరు స్కీము వదలివేసి బారేజిస్కీము తీసుకున్నారు. ఎందు చేత ?

The Hon. Sri N. Sanjeeva Reddi:—తుంగభద్ర వేరు, బారేజీ స్కీము వేరు పెన్న జీవనది కాదు. తుంగభద్రనీరు impound చెయ్య డానికి ప్రత్యేకముగా స్కీముఉంది. లక్షా 50 వేల ఎకరాలు సాగుకు తీసుకురావచ్చును. అది వేరేస్కీము.

Sri Pragada Kotaiah :— ఈ తుంగభద్ర ప్రాజెక్టు లోని ఒక భాగమని చెప్పే హై లెవెలు ఛానలుక్రింద ఎంత ఖర్చు చేయ బడింది' ఎంత ఆయకట్టులోనికి వచ్చింది.

The Hon. Sri N. Sanjeeva Reddi :—మరొకప్రశ్న వేయండి.

Sri C. Subbarayudu :—గండికోటక్రింద పారుదల లెక్కపెట్టు కొని మంత్రిగారు ఆయకట్టు చెప్పారా ? 50% commandable area అని అర్థంచేసి కొన్నారా ? హై లెవలుకాల్వక్రింద 14 లక్షల సాగుకు వీలుఉన్నది. 7 లక్షలు ఆయకట్టులో చేర్చుకోడానికి వీలుఉంది అని మంత్రిగారికి తెలుసునా? ఎంత ప్రాంతానికి నీటిని ఉపయోగిస్తారు?

The Hon. Sri N. Sanjeeva Reddi :—ఏడు లక్షల ఎకరాలు సాగుకుఉన్నదన్నారు? ఉంటే తప్పకుండా సంతోషముగా స్వీకరిస్తాము; capacityని బట్టి డాముకట్టారు. Sluices మార్చడానికి వీలులేదు

దానినిబట్టి అంచనాలు వేసుకొన్నాము. 4 లక్షల ఎకరాలని ప్లానులో వున్నది. అనంతపురంలోని ధర్మవరం తాలూకాకు తీసుకొనిపోవడానికి అవకాశములు యిచ్చి కాలవ త్రవ్విన తరువాత పెన్నకు నీరువిషయం ఆలోచిస్తాము.

Sri D. Dasaratharamaiah Naidu :- నెల్లూరు డెల్టాలో drought వచ్చిన సంవత్సరాలలో పంట పోతున్నది; K. C. కెనాలు నుంచి నీరు ఇవ్వవచ్చునని ఖోస్లాకమిటి రికమండేషనులలో ఉంది. అటు వంటి ప్రయత్నం ఏమైనా చేస్తారా?

The Hon. Sri N. Sanjeeva Reddi :—నెల్లూరు జిల్లా సముద్ర ప్రాంతం.ఎక్కడ నీరువదలినా పోతుంది. మిగిలిననీరుఉంటే వదలవచ్చును. surplus నీరు ఉన్నది లేనిది ఆలోచించుకొనవలయును.

Sri T. Mallayya :— బళ్లారి ప్రాంతంలో 80 వేల ఎకరాలు సాగు అవుతుందని అన్నారు. అయితే అది ఇప్పుడు మైసూరు ప్రాంతమా? ఇంతకుముందు బళ్లారిలోనుంచివచ్చిన ఆలూరు, ఆదోని తాలూకాలకు సంబంధించినదా ?

The Hon. Sri N. Sanjeeva Reddi :—ఇప్పుడు బళ్లారి ప్రాంతం అంటే మైసూరు లోనిదే. ప్రస్తుతము ఆదోని, ఆలూరు తాలూకాలు కర్నూలు ప్రాంతము.

Sri T. Lakshminarayana Reddi :—అనంతపురం జిల్లాలోని ధర్మవరం, పెనుకొండ తాలూకాలలో ఎగువ కాలువ క్రింద సాగుఅయ్యే అవకాశం ఉన్నది అన్నారు. ఎంతసాగు కాగలదో చెప్పగలరా?

The Hon. Sri N. Sanjeeva Reddi:— ఇప్పటి లెక్కలనుబట్టి ఫలాని గ్రామాలకు ఇంత అని చెప్పలేను.

Sri C. Pulla Reddi :—తుంగభద్ర హైలెవెలు ఛానలు తుంగభద్ర మొత్తం ప్రాజెక్టులో ఒకభాగం. ఇదివరకు sanction అయినది కనుక తిరిగి high level channel ప్రారంభించడానికి ఎందుకు ప్రయత్నం చేయవలసివచ్చింది? మనమే ప్రాజెక్టు ప్రారంభించాము కనుక కేంద్ర ప్రభుత్వంవారి అనుమతి లేకుండా పని ప్రారంభించడానికి ఏమిటి అభ్యంతరం?

6th November 1954]

The Hon. Sri N. Sanjeeva Reddi .— మీరు అనుకున్నట్లే Mysore ప్రభుత్వంవారు అంటే సులభమే అయివుండేది దీనికిరూపా యిలు కావాలి. రూపాయిలు వుంటే మనమే ప్రారంభించవచ్చు రూపా యిలు కావాలంటే కేంద్రప్రభుత్వం వారిదగ్గరకు పోవాలి. వారి అను మతిలేకుండా ప్రారంభిస్తే సహాయం సాధ్యంకాదు.

Sri T. N. Venkatasubba Reddi :—ఇప్పుడు high level channel త్రవ్వలేదు కాబట్టి ఆనకట్టలో చాలానీళ్లు వున్నాయి. పోయినసంవత్సరం 30000 ఎకరాలకు కృష్ణాజిల్లాలో నీళ్లు యిచ్చారు. ఈ సంవత్సరము కొంచెము ముందుగా తెలియజేసి నీళ్లు ఇచ్చే ఆలోచన ఏమైనా వున్నదా ?

The Hon. Sri N. Sanjeeva Reddi :— గడచిన సంవత్సరం Planning Commission వారు కొంచెం ఆలస్యంగా పర్మిషన్ ఇచ్చారు. అందుచేత రైతులు నీటినిసరిగా ఉపయోగించుకోలేకపోయారు. 30 వేల ఎకరాలకు కాదు, దాదాపు లక్ష ఎకరాలకు నీళ్లు ఇవ్వవచ్చు. ఈసారి ముందుగానే notify చేశాము. అందుచేత రెండవపంటకు లక్ష ఎకరాలకు నీళ్లు వుండే అవకాశాలు వున్నాయి.

Sri N. Sivarami Reddi :—గండికోట ప్రాజెక్టు ఉత్తర దక్షిణ కాల్వలక్రింద ఎంతసాగుఅవుతుంది? బారేజిని తరువాత రిజర్వాయరుగా మార్చవచ్చునంటున్నారు. అందుచేత ఆవిధంగానే plans వేసి foundation వేస్తారా?

The Hon. Sri N. Sanjeeva Reddi :—నీళ్లు ఎక్కువగావుంటే పారేప్రదేశం చాలావున్నది. పులివెందల; జమ్మలమడుగు తాలూకా లున్నాయి. Additional ఖర్చుచేసి dam కట్టాలంటే విధిగా కడతాము. ఎక్కువ ఖర్చుపెట్టటానికి సరదా ఏమిటో అర్థం కావడంలేదు మొన్న dam ప్రదేశానికి పోయాను. కావలసినంత ప్రదేశం వున్నది. నీళ్లు సిద్ధవట్టంవరకుపోవచ్చు. Surplusగా నీరువుంటే కాలువ వచ్చినాక dam సంగతి చూచుకోవచ్చును. ఉత్తరదక్షిణ కాలవల వివరాలుసరిగా ఇవ్వలేదు.

Sri A. Venkatramaiah :—తెనాలి తాలూకాకు రెండవపంట నీరుఇస్తాము అన్నారు. గత సంవత్సరం సకాలంలో నీరులేదు ఈ సంవత్సరమైనా నీళ్లుసకాలంలో అందచేస్తారా?

[6th November 1954

The Hon. Sri N. Sanjeeva Reddi :—ఆ విషయంలో ప్లానింగ్ కమిషనుకు వ్రాశాము. కాని మైసూరు, హైదరాబాదు ప్రభుత్వముల వారు నీళ్ళు తీసుకునేదానికి పేచీపెట్టారు. ఆ పేచీ తెగి నేను, పంతులుగారు ఢిల్లీ పోయి permission తెచ్చేసరికి ఆలస్యమైనది ఈసారి ముందుగానే notify చేశాము. Mysore, Hyderabad Governments కు surplus water ఉపయోగపడక వదలిపెట్టింది ఎట్లాగా కృష్ణకు చేరక తప్పదు. డెల్టా areas లో తెనాలి మొదలైన ప్రాంతాల్లో లక్షఎకరాలలో రెండవ పంటకు వీలువున్నది శాసనసభ్యులుకూడా ప్రచారంచేసి రెండవపంట పండించడానికి కృషిచేయండి.

Sri C. Subbarayudu:—గండికోట dam site క్రిందవుండే water ఉపయోగించు కోవాలంటే unlined canal 4000 lined canal 4000 అవుతుంది. ఆ మాదిరిగా design చేయడానికి మంత్రిగారు ప్రయత్నిస్తారా ? హామిఇస్తారా ,

The Hon. Sri N. Sanjeeva Reddi:—Technical details నేను చెప్పలేను. Maximum capcity నీరు తీసుకోడానికి చర్చలు అన్నితీసుకుంటాము. తుంగభద్ర నీళ్ళు ముందు ఈ ప్రాంతానికి పూర్తిగా ఉపయోగ పడాలి అనే దాన్ని ఇక్కడ అందరూ అంగీకరిస్తారు; అట్లాగే తుంగభద్ర నీళ్ళు ప్రతి చుక్క ఇక్కడ ఉపయోగించడానికి ప్రయత్నము చేస్తాము.

Sri B. Krishnamurthy Rao:—తుంగభద్ర ప్రాజెక్టుకు ఇంతవరకు చాలా డబ్బు ఖర్చుపెట్టినారని, నీళ్ళను రైతులు ఎవరూ తీసుకోవడానికి ముందుకు రావడం రాలేదని, దీనికి అదనంగా మరొక high level channel ఎందుకు అని ప్రచారం ఒకటివున్నది. ఇదేనిజమైతే ప్రభుత్వం ఆ కృషినుండి విరమించుకుంటుందా ?

The Hon. Sri N. Sanjeeva Reddi:—బాగాచెప్పారు. ఇక్కడే కాదు, ఢిల్లీలో కూడా అటువంటిప్రచారంవున్నది. ఈ సంవత్సరం ఆంధ్ర రాష్ట్రం ఏర్పడినాక క్రొత్త bull dozers పెట్టి బాగుచేసారు. సెప్టెంబరు ఆఖరులో గాని నీళ్ళు వదలలేదు. అప్పటికే ground nut వంటి dry crops వేసారు. సెప్టెంబరు ఆఖరువరకు నీళ్ళు వదలని కారణంచేత ఉపయోగించుకోలేకపోయారు. రైతులు ఉపయోగించుకోడానికి సిద్ధం

గానే వున్నాను వచ్చే సంవత్సరం లక్షువికరాలు నాటు చేస్తారు.

Sri S. Vemaiah:—ఈస్కీము క్రింద original estimate మొత్తం revised estimate ఎంత ? అందులో ఆంధ్రప్రభుత్వం వారి share ఎంత ? ఇతర ప్రభుత్వాల share ఎంత ?

The Hon. Sri N. Sanjeeva Reddi:—Cost కు సంబంధించిన details లేవు 1942 లో orginal estimates వేశారు ఇప్పుడు high level channel కు మాత్రము దాదాపు 19 కోట్లు అవుతుంది అనుకొంటున్నాను. పాత estimates ఇప్పుడు చెప్పలేను. ప్రత్యేకమైన ప్రశ్నవేస్తే విన్నవిస్తాను

*Provision of Vigilance or Rescue Homes.*

*77 Q.—Sri K. Krishna Rao:—Will the Hon. the Minister for Finance and Law be pleased to state :

(a) how many vigilance homes, or rescue homes the Government have provided under the Madras Suppression of Immoral Traffic Act in the Andhra Districts and where; and

(b) Whether the Government have made arrangements in various districts of Andhra for "such other suitable custody (other than a police station or jail,")as contemplated in section 7 of the said Act, and if so, whether all the district and taluk headquarters of the different Andhra districts are provided with a place answering the description in section 7 of the said Act?

The Hon. Sri T. Viswanatham :—(a) There are no vigilance homes or rescue homes under the Madras Suppression of Immoral Traffic Act in the Andhra State at present.

(b) No places have been fixed by the Government in the various districts of Andhra for "such other suitable custody (other than a police station or jail)" contemplated in section 7 of the Act. There are no places answering the above description in the district or taluk headquarters of various districts.

Madras Suppression of Immoral Traffic Act క్రింద ఆంధ్రరాష్ట్రంలో vigilance homes నూ rescue homes ఇంకా

ఏర్పాటుచేయ లేను. సెక్షను7 క్రింద "such other suitable custody" విషయమై ఏర్పాట్లు చేయటానికి ఆలోచిస్తున్నాము. ఎందుచేతనంటే అందులో చెప్పిన మాస్తరుగా ఇండ్లు, షాకెళ్ళు, సిబ్బందికోసము ప్రయత్నం చేస్తున్నాం

Sri K. Krishna Rao :—ఈ Act క్రింద అరెస్టులుచేస్తున్నారా? అరెస్టుచేసిన వాళ్ళను పోలీసుస్టేషను ల లోనే పెడుతున్నారా ?

The Hon. Sri T. Viswanatham :—వారివిషయమై చెన్న పట్నం గవర్నమెంటువారితో ఒక arrangement చేసుకున్నాము. అత్యవసరంగా ఏమైనావస్తే అక్కడకు పంపిస్తాము.

Sri K. Krishna Rao :—కోర్టులోహాజరకు పెట్టకముందు ఎక్కడ పెడుతున్నారు ? పోలీసుస్టేషనులో lock-up చేస్తున్నారా ?

The Hon Sri T. Viswanatham :—పోలీసు స్టేషనులో పెట్టి నట్లు నాకుభోగట్టాలేదు. వుంటే నాకుచెబితే విచారణచేస్తాను

*Termination of the services of Sri S. Krishnaiah, Secretary of the Kurnool District Co-operative Central Bank.*

* 78 Q.—Sri K. Krishna Rao :—Will the Hon. the Minister for Planning and Public Health be pleased to state whether it is a fact that the President of the Kurnool District Co-operative Central Bank was instructed by the Registrar of Co-operative Societies and his deputy in Kurnool to terminate the services of Sri S. Krishniah, the Secretary of the said bank; and if so, the reasons therefor?

The Hon. Sri D. Sanjivayya :—The answer is in the negative.

Sri K. Krishna Rao :— ఎటువంటి communication పంప లేదా? D. O. letter కూడా పంపలేదా ?

The Hon. Sri D. Sanjivayya :—ఏవిధంగాను పంపలేదు.

*Exemption of Co-operative Stores from Sales Tax.*

*79-Q.—Sri T. Lakshminarayana Reddi :—Will the Hon. the Minister for Education and Industries be pleased to state whether the Government have any proposal to exempt Co-operative Stores from Sales Tax?

The Hon. Sri S. B. P. Pattabhirama Rao :—No, Sir.

6th November 1954]

*Forest shooting licenses issued in the State*

*80 Q.—Sri P. Narasimha Reddi:—Will the Hon. the Minister for Local Administration and Agriculture be pleased to state:

(a) the number of single division forest shooting licenses issued in the State in the years 1952-53 and 1953-54;

(b) the number of plural division forest shooting licenses issued in the State in the above years,

(c) Whether it is a fact that the Members of the Board of Revenue, the District Collectors, etc, are granted the privilege, namely that they can go for hunting without the forest shooting licenses; and

(d) Whether the same privilege will be extended to the Members of the Assembly and Parliament?

The Hon. Sri P. Thimma Reddi:—(a) 103 in 1952-53 and 88 in 1953-54.

(b) 15 in 1952-53 and 14 in 1953-54.

(c) Yes, Sir, within the limits of their respective jurisdictions.

(d) The question will be examined.

(a) అడవులలో single division license 52-53 లో 103; 53-54 లో 83 లైసెన్సులు యివ్వబడినవి.

(b) Plural shooting licenses 52-53 లో 15; 53-54 లో 14

(c) & (d) కలెక్టర్లు బోర్డుమెంబర్లు మొదలైన ఆఫీసర్లకు ఈ అడవులలో వేటాడడానికి ఉత్తరవు లున్నాయి. ముఖ్యంగా అసెంబ్లీ మెంబర్లకు, పార్లమెంటరీ సభ్యులకు ఆడే వేటలు చాలా వున్నాయనుకోండి. కాని తుపాకు లైసెన్సువున్న వారికి అనుమతి యిచ్చేదానికి ఆలోచన చేస్తున్నాం.

Sri P. Narasimha Reddi:—తు పా కు ల కు లైసెన్సులున్న అసెంబ్లీ సభ్యులకు రెవిన్యూబోర్డు మెంబర్ల మాదిరిగా privileges యిస్తారా? అని అడుగుతున్నాను.

The Hon. Sri P. Thimma Reddi:—Privilege గురించి యోచన చేస్తున్నాం.

2

[6th November 1954

Sri R. Siddanna Gowd :— మంత్రులుకూడా వేటాడేదానికి హక్కులున్నవా ?

The Hon. Sri P. Thimma Reddi .—Ministers కూడా M. L A. లే

Mr. Speaker :—The Minister shall not answer it. The hon. Member gets up of his own accord and puts questions.

Sri Pragada Kotaiah :—మంత్రిగారు యింతకు ముందు సమాధానంచెబుతూ సభ్యులు ఏవేటయినా ఆడడానికి అవకాశం వుంటుందని మధ్యలో మింగేశారు. ఏమిటండీ ఆవేట ?

The Hon. Sri P. Thimma Reddi :—Privileges అన్నీ అసెంబ్లీ సభ్యులకు చాల privileges వుంటాయి. వేటాడడానికి లైసెన్సులు కావాలన్నాను. లైసెన్సులేకుండా చేసే కొన్ని వేటలు వుండనే వున్నాయి

*Export of " groundnuts, onions and chillies in the State ".*

* 81 Q.—Sri S. Vemiah :—Will the Hon. the Minister for Land Revenue be pleased to state the quantity of " groundnuts " " onions " and " chillies " exported by this State in 1953-54 ?

The Hon. Sri K. Koti Reddi :—Information regarding the total quantities of onions and chillies allowed for export from this State for the year July 1953 to June 1954 is not available. The quantities allowed for export by the co-operative societies alone as recommended by the Government during this period are 1859 tons of onions and 30 tons of chillies.

The export of ordinary groundnut from India was banned since July 1952. Only " hand-packed and selected groundnut " has been allowed for export during 1954 by established shippers. The quantity of this select variety, exported from this State by established shippers is not known. "

Sri S. Vemiah :—ఈ export ఏఏ యితర రాష్ట్రాలకు పంపించారు ? యితర దేశాలకు కూడా export జరిగిందా అని నా ప్రశ్న ?

6th November 1954]

The Hon Sri K. Koti Reddi:—ఇతర రాష్ట్రాలకు పంపించే దానికి ఆక్షేపణ ఏమీ లేదు

Sri G. C. Kondayya:—కాని పత్రికలలో చదివాము యీ onions chillies growers associations కు export చేసేదానికి అనుమతిస్తున్నారని చూచాము. ఆవిషయం ప్రభుత్వం ఆలోచిస్తున్నదా ?

The Hon Sri K. Koti Reddi :—Associations కు లేదు Co-operative Societies కు మాత్రం special quota యిస్తూ వున్నారు తక్కిన associations కు Government of India వారు special licenses యిస్తారు. Co-operative Societies కు మాత్రం ముందు chance యిస్తాము.

Sri T. N. Venkatasubba Reddi:—అధ్యక్షా! ఈ శనక్కాయ, ఎర్రగడ్డలు మన రాష్ట్రంలో వుత్పత్తి అవుతున్నాయి. మన రాష్ట్రం కేవలం వ్యవసాయరాష్ట్రం కనుక యిదివరకువలె Madras లోని exporters కు quotas యివ్వకుండా మన వ్యాపారస్తులకు, మన producers కు యీ export quotas యిచ్చేదానికి చర్యతీసుకుంటారా ?

The Hon. Sri K. Koti Reddi :—Co-operative societies కు మాత్రం హెచ్చుగా quota allow చేస్తున్నారు ఇతరులకు కూడా యిచ్చేదానిక కేంద్రప్రభుత్వంతో correspondence చేస్తున్నాం

Sri C. Pulla Reddi :—ఈ వేరుశనగ ఎగుమతి ఆంధ్రదేశం నుంచి ఎక్కువ జరగవలసి వున్నది కాని ఎగుమతి తక్కువగా వున్నది. వుత్పత్తి అధికంగా వున్నది కనుక రైతాంగంయొక్క పరిస్థితి గురించి ఎగుమతికోటా ఎక్కువచేయడానికి ప్రభుత్వం ప్రయత్నిస్తుందా?

The Hon. Sri K. Koti Reddi:—రైతుల కష్టాలు గురించి నందువల్లనే ఎగుమతిపన్నుతగ్గించాము. Export కోటాలు ఎక్కువచేయడానికి ఆలోచిస్తాం.

Sri L. Lakshmana Das:—అధ్యక్షా, ఈ groundnuts onions, chillies పై దేశాలకు ఎగుమతి మూలంగా చాలా లాభం కనుపించే టట్లున్నది. కాబట్టి ప్రభుత్వమే వాటినికొని లాభాలు రైతుల కివ్వడానికి పూనుకుంటుందా ?

The Hon. Sri K Koti Reddi :—ఇది చాలా పెద్దవిషయం. Government of India తో ఆలోచన చేయవలసివున్నది ఈ వ్యాపారం ప్రభుత్వం తీసుకుంటుందని చెప్పడానికి వీలులేదు.

Sri T. N Venkatasubba Reddi :—Director of Exports and Imports వారు ఎగుమతులను regulate చేస్తున్నారు 47-48, 48-49 లో మనరాష్ట్రంలోని వ్యాపారస్తులకు లైసెన్సులు యివ్వలేదు. అట్లుకాకుండా మనరాష్ట్రంలోని producers కే యివ్వవలెనని కేంద్ర ప్రభుత్వంతో ఈప్రభుత్వం సంప్రదింపులు జరుపుతుందా?

The Hon. Sri K. Koti Reddi :—జరుపుతామండి.

Sri P. Gunnayya:—ఈ పుల్లిపాయుల, మిరపకాయల export లైసెన్సులు శ్రీకాకుళం జిల్లాలో ఎన్నిచ్చారండి?

The Hon. Sri K. Koti Reddi·—Co-operative Societies కు మాత్రం యిచ్చారు. అయితే application ను Registrar recommend చేసుంటే అది యిచ్చివుంటారు.

Sri N. Sivarami Reddi :— ఈ వేరుసెనగ విషయంలో దేశంలో వుత్పత్తిగురించి, దేశ అవసరాలకు పోను మిగిలిన దానిగురించి సరైన అంచనాలు లేకపోవడంవల్ల కేంద్ర పరిశ్రమలశాఖ మంత్రి తగిన మిగులు లేదనడం సంభవిస్తున్నది అందుచేత సరైన లెక్కలు తయారు చేయడానికి మంత్రిగారు పూనుకుంటారా?

The Hon. Sri K. Koti Reddi :— ఇప్పుడున్న system లో సరైన లెక్కలు రావని నేనుకూడా ఒప్పుకుంటాను. అయినప్పటికీ గ్రామ కరణాల దగ్గరనుండి information తెప్పించి accurate figures సేకరించడానికి ప్రయత్నం చేస్తాం. పంట రాకముందే యీపని చేస్తే రైతులకు నష్టం రాదని తెలుసుకుని Government of India కు రాయడం కూడా చేస్తాం.

Sri K. Varadachari :—అధ్యక్షా, ఏదిఎట్లుండినా మిరపకాయలు జాస్తీగా export చేస్తే చాలాకష్టంగా ఉంటుంది. మన ఆంధ్రజాతి తత్వమే మారిపోతుంది

(No Answer.)

Sri G. Nagabhushanam —In my opinion the Andhra State has not taken any active steps in permitting export of groundnut when taken into consideration the efforts made by Tamil Nad; so also with regard to onions Even with regard to export of onions they are making only from Madras, whereas the benefits are deprived to the ryots, co-operative societies and merchants of Andhra State. Therefore what I submit is Andhra State must take very active steps and see that the ryots get all the benefits in exporting groundnut, chillies, tobacco and other things.

(Laughter)

No answer.

*Aerodrome at Kurnool.*

*82 Q.—Sri S. Vemiah:— Will the Hon. the Deputy Chief Minister be pleased to state

(a) Whether there are proposals with the Government to start an aerodrome at Kurnool; and

(b) if so, the expenditure involved for the same?

The Hon. Sri N Sanjeeva Reddi :—(a) A proposal for the provision of an air strip at Kurnool is under the consideration of the Government of India.

(b) The construction of an air strip at Kurnool is estimated to cost about Rs 22.5 lakhs.

Sri S. Vemiah :— అధ్యక్షా, 22 లక్షలపెట్టి aerodrome ఒకటి ఇక్కడ కట్టించేటట్లు ఈ ప్రభుత్వం కేంద్రప్రభుత్వమునకు తెలియ జేసిందని చెప్పుతున్నారు. మనకు త్వరలో హైదరాబాదు రాజధాని కాబోయే పరిస్థితులలో, తాత్కాలిక రాజధానిగా నిర్ణయించుకొన్నటు వంటి ఈపట్టణంలో అంతడబ్బు ఖర్చుపెట్టి aerodrome ను కట్టవలసిన అగత్యమేమో తెలియజేస్తారా?

The Hon. Sri N. Sanjeeva Reddi :—దీనికి మనము డబ్బు ఖర్చుపెట్టడంలేదు. కేంద్రప్రభుత్వమే కట్టదలచుకొన్నప్పుడు వద్దంటారా?

Sri K. Govinda Rao :-ఆంధ్ర దేశంలోఉన్న ఇతర aerodromes కూడ అభివృద్ధి చేయడానికి ప్రభుత్వం ఏమైన ఆలోచిస్తుందా?

The Hon. Sri N. Sanjeeva Reddi :— ఈ ప్రభుత్వం ఏమి చేసినా కేంద్ర ప్రభుత్వానికి recommend చేయగలదు. అంటే చేయ

వలసిందేమో కేంద్రప్రభుత్వమేగాని మనంగాదు. ఇదివరలో విశాఖపట్నంలో విమానం రోజూ దిగవలసిందని recommend చేశాము. దాన్ని అంగీకరించారు. మొన్న ఒకటవ తేదీ నుంచి అక్కడ ప్రతిరోజూ విమానాలు దిగుతూఉన్నవి. బెజవాడలో గూడ విమానం దిగేటట్లు చేశాము. మొన్న శ్రీ జగ్జీవనరాంగారు గూడ చూచిపోయారు. మనం ఆవిధంగా' చెప్పగలమేగాని చేయలేము. అయినా అంత తొందరపడితే ఎట్లా అవుతుంది.

Sri B. Lakshminarasa Raju:—ఇదివరకు తాడేపల్లిగూడెములో ఉన్న దాన్ని తీసివేయాలని చూస్తున్నారు. దాన్ని అలాగె ఉంచడానికి ఏర్పాట్లు చేస్తారా

The Hon. Sri N. Sanjeeva Reddi:—యుద్ధపురోజులలో అవసరాన్నిబట్టి ఊరికొక aerodrome ఉండేది. రాజమండ్రిలో ఒకటి కడపలో ఒకటి హిందూపురములో ఒకటి ఈ విధంగా చాలా చోట్ల ఉండేవి. వాటన్నిటికి చాలా ఖర్చు అవుతుంది. అవన్నీ ఇప్పుడు కావాలంటే అడగడానికైనా సబబుగా ఉండదు. ఎక్కడైన traffic ఎక్కువగా ఉంటె ఉపయోగమైన చోట్ల కావాలన్నా ఎన్నో లక్షలు కావలసియుంటుంది. విజయవాడలో ఈనాడువిమానందిగకపోయినాఅక్కడ staff అంతా అట్లనే maintain చేస్తున్నారు. దానికి recurring expenditure జరుగుతూనే ఉన్నది కాబట్టి మనము తాడేపల్లిగూడెం హిందూపురం మొదలైన చోట్లంతా కావాలంటే వాళ్లు చేయరు.

Sri C. V. K. Rao :—అధ్యక్షా! కర్నూలులో కట్టబోయేటటు వంటి Aerodrome కు సంజీవ విమాన కేంద్రమనేమైనా పేరు పెడతారా'

The Hon. Sri N. Sanjeeva Reddi :—కృష్ణా విమాన కేంద్రమని పెడదామనుకొంటున్నాను.

### *Candidates selected for judiciary.*

*83 Q.—Sri S. Vemiah :—Will the Hon. the Minister for Finance and Law be pleased to state :

(a) the number of candidates selected for Judiciary in May, June and July of 1954 in view of the formation of Andhra High Court; and

(b) the number of Harijans out of them so selected ?

6th November 1954]

The Hon Sri T. Viswanatham :—

(a) Gazetted ......1.
Non-Gazetted...153.

(b) Gazetted . . Nil
Non-Gazetted...6

Sri S. Vemiah :—అధ్యక్షా, 153 గురు non-gazetted ఉద్యోగులకుగాను, హరిజనులను ఆరుగురినే select చేసినట్లు మంత్రిగారు సెలవిచ్చారు. వారిని ఇంత తక్కువగా select చేయడానికి కారణం హరిజనులు ఎవరూ లేరనియా, లేక ప్రభుత్వంయొక్క policy వారికి ఎక్కువ representation ఇవ్వకూడదనియా?

The Hon. Sri T Viswanatham:—ప్రభుత్వంయొక్క policy, ఇదివరకు ఉన్నటువంటి orders, గౌ॥ సభ్యునికి తెలుసును. అయితే ఈ ఉద్యోగాలవిషయంలో గవర్నమెంటుకు సంబంధం తక్కువ. ఇవి High Court వారు వేయవలసినటువంటి ఉద్యోగాలు. దీంట్లో Public Service Commission కు కూడ సంబంధం లేదు. Availability ని బట్టి దానికి తగినటువంటి ఉద్యోగస్థులను High Court వారే వేసుకొంటారు.

*Number of Co-operative Societies for consolidation of holdings in the State.*

*84 Q.—Sri Vemiah :—Will the Hon. the Minister for Planning and Public Health be pleased to state:—

(a) the number of co-operative societies for consolidation of holdings in the State, and

(b) the amount of money advanced to each society?

The Hon. Sri D. Sanjivayya :—(a) 10 (ten).

(b) No financial assistance has been given to these societies by Government.

*Girl students' units in National Cadet Corps in the State.*

*85 Q.—Sri S. Vemiah :—Will the Hon. the Minister for Education and Industries be pleased to state whether there are any girl students' units in National Cadet Corps in the State now in 1954-55?

[6th November 1954

The Hon. Sri S. B. P. Pattabhirama Rao .—None at present.

Sri S. Vemiah —Girl students ను తీసికొని Notional Cadet Corps లో units గా చేయకుండా పోవడానికి కారణమేమిటో తెలియ జేస్తారా ?

The Hon. Sri S. B. P Pattabhirama Rao :—ఇంతకు పూర్వము లేదనే మనవి చేశాను. అయితే ఇక ముందు ఈ units పెట్ట డానికి గాను కేంద్రప్రభుత్వానికి ఈ రాష్ట్ర ప్రభుత్వము సిఫార్సు చేయడమైంది. మూడు girls' units ఉండేటట్లున్నూ, అందులో Senior Division లో ముగ్గురు లేడీ ఆఫీసర్లు, 90 మంది cadets, Junior Division లో అదేమాదిరిగా, ముగ్గురు ఆఫీసర్లు, 30 మంది cadets, చొప్పున ఉండేటట్లు recommend చేయడమైనది. కేంద్ర ప్రభుత్వము యొక్క అనుమతి ఇంకా రాలేదు.

*Cases of castration of bulls conducted in the State.*

*86 Q.—Sri . S. Vemiah :—Will the Hon. the Minister for Local Administration and Agriculture be pleased to state the number of castration cases of bulls conducted in the Government Veterinary Hospitals in the State during the year 1952-53?

The Hon. Sri P. Thimma Reddi :—The number of castrations of bulls performed at Government Hospitals and Dispensaries during 1952-53 was 18,004.

1952-53 లో 18,004 దూడలకు castration జరిగింది.

Sri G. Satynarayana :— ఇందులో ఎన్ని బిగిశాయండీ ?

The Hon. Sri P. Thimma Reddi :—ఆ రకంగా లేకుండా ఉంటే గౌరవనీయ సభ్యులు, ఎక్కడైనా ఒకటి, రెండు చోట్ల, సరిగా జరగలేదని చెప్పినట్లైతే, అదివిచారణ చేస్తాము.

*Applications under Takkavi loans in Nellore district.*

*87 Q.—Sri S. Vemiah :—Will the Hon. the Minister for Land Revenue be pleased to state-

(a) the number of loan applications received from 1st January 1954 to 30th June, 1954 under Takkavi loans in Nellore district.

6th November 1954]

(b) the amount of money disbursed to them, and

(c) the number of rejected applications?

The Hon. Sri K. Koti Reddi :—(a) 715

(b) Rs 98,700/-. (c) 303.

Sri T Lakshminaravana Reddi .—ఈతక్కావి అప్పలుఎద్దులు కొనడానికి మాత్రము ఇస్తున్నారు. ఆవులు ఎనుములు, గొఱ్ఱెలు, కొనడాని కూడ అప్పలు ఇస్తే బాగుంటుంది. కనుక ఆవిధంగా చేస్తారా ?

The Hon. Sri K. Koti Reddi :—ఎద్దులుకొనడానికే అప్పలు ఇవ్వడం కష్టంగాఉంటే, గొఱ్ఱెలు, ఎనుములుమొదలైనవాటికి,ఏవిధంగా ఇచ్చేదానికి సాధ్యమవుతుంది. మన శక్తినిబట్టి, ఏది urgent ఏది అవసరమో వాటికి ఇవ్వవలసియుంటుంది.

Sri K. Venkayya.—దరఖాస్తులలో దాదాపుసగం అంటే 715లో 303 దరఖాస్తులను reject చేయుబడినవి దీనికికారణం ఏమిటో చెప్పతారా?

The Hon. Sri K. Koti Reddi :—ఒక్కొక్కదానికి కారణం చెప్పాలంటే చాలాకాలం పడుతుంది అయినా ముఖ్యమైన కారణాలు చెపుతాను. Application వేయువలసిన అవసరముండినా, లేకపోయినా, apply చేసేవాళ్ళు కొంతమంది ఉంటారు. శక్తివుండేవారు గవర్నమెంటు సహాయ్యంలేకనే కావలసిన loans స్వయముగా తెప్పించుకొంటారు. అటువంటి సందర్భంలో ప్రభుత్వమునకు అందరికి ఇవ్వడానికి డబ్బులేకుండినప్పుడు, ఉన్నవారిలో, భాగ్యవంతులకంటె బీదవారికి preference ఇచ్చి comparative గా సహాయం చేయుగలదు. రెండవది కొంతమందికి ఏ ఆస్తికూడా లేకుండాపోవచ్చును. తరువాత joint families లో ఎవరైనా ఒకరు apply చేసిఉంటారు. అప్పుడు ఆకుటుంబంలోని తక్కినవారు మేము ఆయనకు security ఉండము, మాకు దీంట్లో జవాబుదారి లేదని చెప్పవచ్చు. ఈవిధంగా ఒక్కొక్కదానికి ప్రత్యేక కారణాలుంటాయి. అవన్నీ చెప్పాలంటే వీలుండదు.

Sri S. Vemiah:—ఈమధ్య ఈ loan applications ఎక్కువగా త్రోసివేయబడ్డానికి joint పట్టాదారుగాఉంటే loan యివ్వమనే ఒక condition ఉండబటి అని తెలుస్తోంది. జాయింటు పట్టాలు

ఎక్కువగా 100 కి 90 ఉండడంజరుగుతోంది. అందుచేత joint పట్టాలు ఉన్నవాళ్లకుకూడా loan యిచ్చేదానికి నిబంధనలను సవరించి ఉత్తర్వు జారీచేస్తారా ?

The Hon. Sri K. Koti Reddi:—ఇప్పుడు కూడా joint పట్టా దారులకు యివ్వమని చెప్పడంలేదు, ఇద్దరు జాయింటు పట్టాదారులు కూడా ఒప్పుకుంటే అతనికి యిస్తాము. జాయింటు పట్టాదారులలో కొంత మంది అందుకు ఒప్పుకోకుండా పోవచ్చు. అయినప్పటికీ మీరు చెప్పిన విషయం ఇంతకు ముందే మా ఆలోచన లోఉంది Joint పట్టా లే లేకుండాచేసి సాధ్యమైనంత ఎవరెవరికి ఎంతహక్కు ఉందో ఆ ప్రకారం singleపట్టాచేయాలనిఅనుకున్నాం. అదంతా శ్రీఘ్రకాలంలోచేయుడానికి ప్రయత్నం చేస్తాము. తప్పకుండా అనేక విషయాల్లో చాలా ఉపయోగ పడుతుంది. కరణాలు ఎంతో బాధపెడుతున్నారంటారు. ఈవిషయంలో కూడా కొంతసహాయం చేయవచ్చు ఈవిషయం చాలా urgent అయిన దని నాకు తెలుసు. సాధ్యమైనంతవరకు శ్రీఘ్రకాలంలో వీటిని జరప వలయుననుకుంటున్నాము. అయితే కొంతకాలం పడుతుంది. సాధ్య మైనంత త్వరలో joint పట్టాలను అన్నింటిని single పట్టాలు చేయ డానికి ప్రయత్నం చేస్తామని మీకు నేను assurance యిస్తున్నాను.

Sri K. V. Ramesam:—అధ్యక్షా! ఈ loans పంపకం చేసిన ఆఫీసర్స్ అనేకచోట్ల చాలా commission తీసుకొని చాలా అన్యాయం చేస్తున్నట్లు ప్రభుత్వదృష్టికి తేబడింది. అందువిషయమై ప్రభుత్వం ఏమైనాచర్య తీసు కొన్నారా ? లేక తీసుకోబోతున్నారా ? ఈవిషయమై అనేకజిల్లాలనుంచి representations వచ్చాయని రూఢిగా నాకు తెలుసును. నేను personal గా మా విశాఖపట్టణంజిల్లాలో జరిగినటు వంటిదాని విషయమై మంత్రిగారి దృష్టికి తీసుకురావడం జరిగింది.

The Hon. Sri K. Koti Reddi :—జరిగియుండి యుండ వచ్చును. ఇటువంటి instances అన్నింటినీ విచారణ చేస్తాము. విచారణకూడా చాలాచోట్ల జరగదు. కారణం ఏమిటంటే పిటిషన్

6th November 1954]

యిచ్చినవాడు కూడా ఇవ్వలేదంటాము. 100 అప్లికేషన్లు వస్తే బహుశః 20, 30 కంటె ఎక్కువ యిచ్చేదానికి వీలుండలేదు. అందువల్ల competition లో ఆతురతలో కొంతమంది commission కూడా యిస్తామని చెప్పవచ్చు. దానికి కొంతమంది లొంగిపోవచ్చు.

An Hon. Member — Commission అంటే...

The Hon. Sri Koti Reddi:— Commission తీసుకున్నా లంచమే. గవర్నమెంటు ఉద్యోగస్థులు బొత్తిగా లంచమే తీసుకోలేదని నేను చెప్పను అయినప్పుడు దీనిని ఏవిధంగా విచారణ చేసినా కూడా, ఏమిచేసినా కూడా పూర్తిగా ఆపుదలచేయాలంటే ఈవిషయాలలో కష్టంగా నేడుంది. అయినప్పటికి single instance అయినా తీసుకొస్తే enquiry చేస్తాము. Enquiry చేయడంవల్ల కొంతవరకైనా మెలుకల్గుతుందేమో. సాధ్యమైనంతత్వరలో నివృుదల చేసే దానికి ప్రయత్నం చేస్తాము. ఇంతకంటే హెచ్చు చెప్పజాలను.

Sri P. Venkataswamy Reddi :—అయ్యా ! ఇపుడు reject చేయబడినటువంటి అర్జీలలో ఇంతకు పూర్వం ఉన్నపనులు చెల్లించకుండా ఉండిన వారికి, ఇపుడు ఈ అప్పులు మంజూరు చేయడానికి వీలు లేదనే కారణంచేత నిలిపివేయ బడ్డాయి. క్షామానికి గురియైనటువంటి ప్రాంతాల్లో ఆ అప్పులు చెల్లించుట వాయిదా వేసినటువంటి కారణంచేత వాళ్ళు చెల్లించక ఉన్నారు. కాబట్టి అటువంటివి పునః పరిశీలనచేసి వాళ్ళకు మళ్ళీఅప్పులు మంజూరుచేసే దానికి ఆలోచిస్తారా?

The Hon. Sri. K Koti Reddi :—వాయిదాలు వేసినప్పటికీ చెల్లించకపోయినాకూడా, అది అప్పులు reject చేసేందుకు కారణమేకాదు. అటువంటిది ఏదైనా general instance ఉంటే యిస్తామని చెప్తున్నాను.

Sri T. N. Venkatasubba Reddi:— అయ్యా ! ఈ joint పట్టాల విషయంలో ఇప్పుడు మంత్రిగారు joint పట్టాదారులలో apply

చేసినటువంటి application దారునికి loan యివ్వవచ్చునని అవతలి పట్టాదారు అంగీకరించకపోతే loan యివ్వమని చెప్పారు. Revenue Department వారు జాయింటు పట్టా భూమి అంతా గవర్నమెంటుకు తాకట్టు పెట్టమని అడుగుతున్నారు. అట్లా తాకట్టు పెట్టడానికి తక్కిన జాయింటుదారులు ఒప్పుకోకుండా పోవడంతో, అవసరం ఉన్న అర్జీదారుకు అప్పులు రాకుండా పోతున్నాయి. కాబట్టి మంత్రిగారు వారి Department కు సరైన instructions యిచ్చి ఆమాదిరి తాకట్టు పెట్టవలసిన అవసరం లేదని చెప్తారా?

The Hon. Sri K. Koti Reddi .—దీనిలో ఒక difficulty ఉందనుకుంటాను. ఈవిషయంలో legal difficulty కూడా ఉంది. అందుకనే జాయింట్ పట్టాదారు ఒప్పుకోకుండాపోతే ఇతనికి భూమి రాదు; ఇతనికి loan యిచ్చినట్లైతే అతను దానివి యివ్వకుండాపోతే, ఆభూమిని అమ్మవలెనంటే వీలుండదు. వేలంవేసినా ఎవరూ దానిని తీసుకొనడానికి రారు. ఆభూమిలో వుండే అతని share నూ అమ్మవలెనంటే అతని share లోని భాగం ఏఏభాగంలో ఏనంబరులో ఉందో చూసి దానిని తీసుకోవాలి. లేదా కోర్టుకు పోవలసివస్తుంది. సాధారణంగా ఈ share తీసుకోవడానికికూడా ఎవరూ రారనే అభిప్రాయంతో ఇది ఈవిధంగా చేస్తున్నాము. అందువల్ల ఆ ఇబ్బంది లేకుండా సులభంగా సహాయంచేసే విషయమై ప్రయత్నంచేస్తాము. మొత్తానికి joint పట్టాలు లేకుండా చేసి single పట్టాలుగా చేయడమే దీనికి proper remedy అనుకుంటాను. దానికి ఎంతత్వరగా ప్రయత్నం చేయాలో అంతత్వరగా ప్రయత్నం చేస్తాము.

Sri K. Ranga Rao :-Joint పట్టాలు లేకుండా చేయడమనేది ఇప్పటిలో సాధ్యపడే విషయంకాదు. ఇప్పుడు పదిరూపాయలు తగ్గించే సందర్భంలోకూడా ఈ joint పట్టాలు ఉన్నటువంటి చిన్న చిన్న రైతులకుకూడా అది వర్తించేటట్లు ఆలోచిస్తామని, ఆ సందర్భంలో చేసినట్లులాగే స్థానికంగా ఉన్నటువంటి మునసబుల, కరణాల, certificates పైన ఆధారపడి, ఆస్తిమీద వాళ్లకు హక్కు ఉన్న [illegible] loan యివ్వడానికి ప్రభుత్వం అనుమతిచ్చేట్లయితే ఉప

6th November 1954]

ద్రోగ పడుతుందని గుర్తించి తక్షణం ఈవిధంగా orders జారీ చేయిస్తారా?

The Hon. Sri K. Koti Reddi:—దానిని కూడా ఆలోచిస్తాము. Joint పట్టాలు single పట్టాలుగా చేసేదానికి ఒక నెలలో సాధ్యంకాకుండా పోవచ్చు. ఒక సంవత్సరంలో పూర్తిగా చేయుగలమని నా నమ్మకం చేసితీరుతాం అని చెప్పగలను.

Sri G. Suryanarayana:—అర్యా! ఈ loans విధానంలో 5 ఎకరాలు, 6 ఎకరాలు, భూమి ఉన్నవారికే అప్పులు యిస్తున్నారు. కాని 2 ఎకరాలు, 3 ఎకరాలు వుండే పేదరైతులకు యివ్వడంలేదు. బీదరైతులు చాలా యిబ్బంది పడుతున్నారు, కాబట్టి పేదరైతులకు సహాకారం చేయడానికి ప్రభుత్వం ఆలోచిస్తుందా?

The Hon. Sri K. Koti Reddi:—ఇది అప్పుగా యిస్తున్నాము. అప్పును వెనుకకు రాబట్టుకోనేదానికి, ఎవరైనా ప్రయత్నం చేస్తారు. గవర్నమెంట్ కూడా అట్లానే, ఈ అప్పును ఇస్తూంది. అందువల్ల కొద్ది security లేకుండాకూడా అప్పయిస్తే అది మళ్లీ వస్తుందో లేదో అని చూచుకోవాలి. ఈ విషయమై security లేని బీదవాళ్ళకు అప్పు యివ్వకుండా ఉన్నారేమో! అయినప్పటికి 5 ఎకరాలు, 2 ఎకరాలు అని లేదు, కాని మాగాణీ భూమి ఎకరం రెండువేలో 3 వేలో చేసే టటువంటిది ఉన్నా, అటువంటప్పుడు, ఒకనూరో, రెండు నూర్లో తయిదునూర్లో అప్పు యివ్వడానికి ఏలాంటి ఆక్షేపణ ఉండదు. అయినప్పటకీ కూడా securtiy లేకపోయినా కూడా ఇవి ఇచ్చి కొంతవరకు బిదలకు, సహాయం చేసేదానికి వీలుంటుందా? అనేది ఆలోచిస్తాము. అది కొంచెం కష్టమైన విషయమే!

Sri H. Satyanarayana Dora:—Tiled houses లేనందువల్ల రైతులకు ఈ తక్కావి అప్పులను reject చేశారు. అదిలేకుండా ప్రభుత్వం ఏమైనా ఆలోచిస్తారాండి?

The Hon. Sri K. Koti Reddi:—ఆలోచిస్తాము,

[6th November 1954

Sri B. Sankarayya:—అధ్యక్షా! నాలుగు వందలకో, 5 వందలకో applications పెట్టితే ఏ 50 రూపాయలో, 100 రూపాయలో ఖర్చుపెట్టి encumbrance certificate produce చేయవలసి ఉంటుంది. తరువాత అసలు reject చేస్తే ఈ విధంగా చాలానష్టం కలుగుతుంది. అటువంటిది Government అడిగితే కానీ కూడా ఖర్చులేకుండానే యిస్తారు. దానివిషయమై encumbrance certificate లేకుండా చేయడానికి ఏమైనా ఆలోచిస్తారా?

The Hon. Sri K. Koti Reddi.-Encumbrance certificate కు అంత హెచ్చుగా పడదనుకుంటాను. 10 వేల రూపాయలకు apply చేస్తే హెచ్చుగా భూములు కావాలి; అందువల్ల encumbrance certificate కు హెచ్చుగా ఖర్చుపెట్టవలసి వస్తుందేమో! తక్కువగా, 2 వందలకు, 5 వందలకు కొద్ది భూమైనా, సరిపోతుంది. కాబట్టి encumbrance certificate కు చాలా హెచ్చుగా అవసరం లేదు. అయినప్పుడు ఈ మధ్యఖర్చు కూడా, ఊరినుంచి తహసిల్దార్ దగ్గరకు పోయేటటువంటి ఖర్చుకూడా, మీరే యిచ్చి మాకు అప్పులు యివ్వమంటే, బాగుండదు. ఈ ఖర్చులన్నీ కూడా పెట్టుకొని, ఈ loans ఇచ్చినట్లైతే గవర్నమెంటుకు నష్టం వస్తుందేమో. ఈ పై ఖర్చులు మీరే పెట్టమని అంటే, అది దీర్ఘంగా ఆలోచించినమీదట చేయవలసిన విషయమిది. అందువల్ల ఈ encumbrance certificates బొత్తిగా లేకుండా చేసేదానికి వీలులేదని చెప్తున్నాను.

*Constitution of Planning Committee.*

*88 Q.—Sri V. Rama Rao :—Will the Hon. the Minister for Planning and Public Health be pleased to state:

(a) Whether the Government propose to appoint Planning Committees at the district level; and

(b) if so, the basis on which these Committees are to be constituted?

The Hon. Sri D. Sanjivayya :—(a) The Government have already constituted a District Planning and Development Committee for each district.

(b) The Collector is the Chairman of the Committee and the District Planning Officer is the Ex-officio Secretary. It includes as members all District Officers connected with development, Members of Parliament, and Members of State Legislature, Provision is made for coopting not more than 12 members to represent special interests like scheduled castes, scheduled tribes, social service agencies etc.

Sri G. Anjaneyulu —అధ్యక్షా దీన్ని తెలుగులో చెప్పించాలండి.

(No answer)

Sri V. Rama Rao—Other agencies అని చెప్పారు ఈ other agencies ఏమో specific గా names చెప్తారా ?

The Hon. Sri D. Sanjivayya.—Other agencies like Red Cross and Guild of Service

Sri B. Krishnamurthy Rao —అధ్యక్షా, ఈ Planning Committee లో జిల్లాలో వున్న అన్ని శాఖలకు సంబంధించిన ఉద్యోగులు అందరూ ఉన్నారని చెప్పారు. అది నిజమే. ఈ Planning Committee లో మేము అందరం అనేక విషయాలనుగురించి తీర్మానాలు చేసి వాటిని పరిష్కారం చేయమని చెప్పితే, ఈ రెవెన్యూ డిపార్టుమెంట్ పట్టించుకోదు. ఈ Planning ను గురించి ముఖ్యంగా Highways వాళ్లు, P. W. D. వాళ్లు బొత్తిగా ఖాతరుచేయడం లేదు. కాబట్టి planning వెనుకబడిపోతుంది. వారికి ప్రత్యేకంగా ప్రభుత్వం ఏమైనా ఉత్తరువులు పంపించి Planning Committee తీర్మానాలను అందరూ మన్నించి పనిచేయుటకు ఏమైనాఉత్తరువులు ఇప్పిస్తారా?

The Hon. Sri D. Sanjivayya :—ఈ జిల్లాప్రణాళికా సంఘానికి జిల్లా కలెక్టరు అధ్యక్షులుగా ఉంటారు. కాబట్టి ముఖ్యంగా రెవిన్యూ అధికారులు బాగాశ్రద్ధతీసుకుంటున్నారేమో. ఇతర అధికారులు శ్రద్ధ తీసుకోకపోతే వారికి సరైన ఉత్తరువులు జారీచేసి ఇందులో అమిత శ్రద్ధాసక్తులను చూపి పనిసక్రమంగా సాగించడానికి అవకాశం కల్పిస్తాం.

Sri K. Malakondaiah :—ఈ Planning Committee Meetings లో ఆమోదింపబడిన కొన్ని ముఖ్యమయి నటువంటి విషయములు కూడా వెనుకబడి పోతున్నాయి. ఇట్లా పోకుండా ఉండడానికి ప్రభుత్వం ఏమైనా చర్యతీసుకుంటారా?

[6th November 1954

The Hon. Sri D. Sanjivayya:— తప్పకుండా చర్య తీసుకుంటాం.

Sri M. Veerabhadram·—అధ్యక్షా! జిల్లాలలో జరిగేటటువంటి అభివృద్ధి కార్యక్రమ విషయాలలో ఈ అభివృద్ధి కమిటీయొక్క అజమాయిషీ ఎంతవరకూ ఉంటుంది? చేసిన తీర్మానాలు ఎవరు అమలు జరుపుతారనే విషయం తెలవిస్తారా?

The Hon. Sri D. Sanjivayya.—ఈ తీర్మానం ప్రభుత్వమే అమలుజరుపుతుంది. ఈ తీర్మానం నిజంగా అవసరం అని తోస్తే, ఆచరణయోగ్యం అయితే తప్పకుండా అమలుజరుపుతుంది. ఈ కమిటీ సిఫార్సు చేస్తుంది. కమిటీవారు ఆమోదించిన తీర్మానాలను అమలు జరిపే అధికారం వాళ్ళకు లేదు?

Sri K. Govinda Rao :— ఇంతవరకూ ఏ యే జిల్లాలలో District Planning Boards ప్రణాళికలను approve చేసి పంపించాయి? పంపించిన వాటిలో వేటిని గవర్నమెంటు accept చేసింది?

The Hon. Sri D. Sanjivayya :-ప్రత్యేక ప్రశ్న వేస్తే details అన్నీ తెప్పిస్తాను.

Sri M. Lakshmanaswamy :-ఈ Committee recommend చేసిన వాటిలో కొన్ని district level లో ఉంటాయి. కొన్ని State Government చేసేవి ఉంటాయి కాబట్టి రెంటికి recommendatory ఏనా? లేక district level లో mandatary గా ఉంటుందా అని అడుగుతున్నాను.

The Hon. Sri D. Sanjivayya :-District level లో చేయవలిగింది District Officers కు అధికారం ఉంటే వాళ్ళే చేస్తారు. ప్రభుత్వం యొక్క మంజూరు కావలస్తే ప్రభుత్వానికి తెలియచేస్తారు.

Sri G. Sivasankara Reddi :- Committee లో Municipal Chairmen కూడా సభ్యులుగా ఉంటున్నారు. కాబట్టి జిల్లాబోర్డులస్థానే స్థాపించబోయే జిల్లా పంచాయితీ కౌన్సిల్సుకు కూడా ప్రాతినిధ్యం ఇస్తారా?

The Hon. Sri D. Sanjivayya :—అది ఎన్నడో జరుగనున్న విషయం. భావినిగురించి ఇప్పుడు ఆలోచించవలసిన అవసరం లేదనుకుంటాను.

6th November 1954]

Sri V. Sri Krishna :—అధ్యక్షా, ప్లానింగ్ బోర్డులను ఏర్పాటు చేసినతరువాత వాటి సమావేశాలు జరిగాయి. గుంటూరు జిల్లా ప్లానింగ్ బోర్డు గురించి కొన్ని reference లను వెనుక ప్రభుత్వానికి clarification కోసం అడగడం జరిగింది నవంబరు 15 వరకు సమాధానం రాలేదని ఈ Planning Board Meetings ఆగిపోయినాయి ఇప్పుడైనా ప్రభుత్వం clarification ఇచ్చి, ఆ Planning Board function అవడానికి సావకాశం కలిగిస్తుందా ?

The Hon. Sri D. Sanjivayya ,—సావకాశం తప్పకుండా కలిగిస్తాం. కమిటీలు కనీసం సంవత్సరానికి 3 సార్లు అయినా సమావేశం కావాలని ఆదేశాలు అందజేశాం

Sri V. Rama Rao :— ఇందులో కొన్ని sub-committee లు ఏర్పాటు చేయడానికి సూచించాము ఆ sub-committees సంఖ్య ఇంతకు మించి ఉండకూడదని ఏమైనా నిబంధన ఉందా ?

The Hon. D. Sanjivayya — అటువంటి నిబంధనలు ఏమీ లేవు. కాని sub-committees ఉండాలని ఆదేశించారు.

Sri P. Rama Rao:— ఈ sub-committee లు recommend చేసిన పనులలో సగం ఖర్చు, ప్రభుత్వం సగం ప్రజలు ఇవ్వాలని ఉంది. కాని ఆ సగం అనేది 10 వేలకు మించకుండా మాత్రమే government ఇస్తుంది అని వుంది. అటువంటప్పుడు కొన్ని bridges మొదలైన వాటికి ప్రజలు సగం ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నప్పటికీ ప్రభుత్వం వారు 10 వేలు మాత్రమే ఇవ్వడం మూలంగా మిగతా మొత్తం 30 వేలో 40 వేలో ప్రజలు పెట్టుకోడం కష్టం కాబట్టి ఎన్ని వేల రూపాయలు ఖరీదు అయినప్పటికి సగం డబ్బు ప్రభుత్వం ఇవ్వడానికి సిద్ధంగా ఉంటుందా ?

The Hon. Sri D. Sanjivayya;—ఈ సంఘం వారు ఆలోచించే వాటిలో ఒక విషయంగురించి గౌరవనీయ సభ్యులు చెప్పారు. వారు చెప్పినటువంటిది స్థానిక అభివృద్ధి పనులకు సంబంధించినది. మిగతా విషయాలకు ఆ 10 వేలు అని కనుక లేకపోతే సగం ప్రజలు భరించాలనేటటువంటిది వర్తించదు,

Sri Vavilala Gopalakrishnaiah ,— ఈ కమిటీలు చర్చించే వాటిలో education విషయం లేదా అని ఒక ప్రశ్న. ఎందుచేతంటే D. E. O. ఇందులో member కాడు. ఈకమిటీలకుడబ్బుఎక్కడఉంది. పనిచేసేది ఎలాగ ?

The Hon. Sri D. Sanjivayya:—ప్రశ్నలో రెండవ భాగానికి జవాబు గోపాలకృష్ణయ్యగారు సరిగా వివరించుకోలేదేమో పాపం. It includes as members all District Officers connected with development. అభివృద్ధికి సంబంధించినటువంటి ప్రతిజిల్లా ఆఫీసరూ ఇందులో సభ్యుడుగా ఉంటాడనిఉంది. మరి D. E. O. కూడా ఇందుకు సంబంధించినవారే.

Sri Vavilala Gopalakrishnaiah:— D. O. copy ఇస్తాను. చూచుకోండి దానిలో D. E. O. లేడు.

The Hon. Sri D. Sanjivayya:—All Officers connected with development అన్నాం కాని. D. E. O. ఉండాలి పంచాయితీ ఆఫీసరు ఉండాలని, ఇంకో ఆఫీసరు ఉండాలని కాదు. ఫలానా ఆఫీసరు ఉండాలని ఉందా ?

*"Hindi" in all the colleges and secondary schools in the State.*

*89 Q.—Sri S. Vemiah:—Will the Hon. the Minister for Education and Industries be pleased to state whether the Government made "Hindi" as a compulsory subject in all the colleges and secondary schools in the State from this academic year ?

The Hon. Sri S. B. P. Pattabhirama Rao:—The answer is in the negative.

*Representation from the Agricultural Farm Workers' Union, Anakapalli.*

*90 Q.—Sri K. Govinda Rao :—Will the Hon. the Minister for Local Administration and Agriculture be pleased to state-

(a) Whether the Government have received any representation from the Agricultural Farm Worker's Union Anakapalli in March and May 1954, about the grievance of the mazdoors employed in the Agricultural Research Station at Anakapalli, and

(b) if so, the action taken thereon ?

The Hon. Sri P. Thimma Reddi :—(a) No.

(b) Does not arise.

1954 మార్చి, మే నెలలమధ్య అనకాపల్లి agriculture farm కూలీలనుంచి ఎలాటి representation రాలేదు.

ఇక పనివిషయం. కూలీలు వాళ్ళ ఉద్యోగం 60 సంవత్సరాల వరకూ చేసుకోడానికి అవకాశం ఇవ్వబడింది. పని బాగా తెలిసి, మంచి నైపుణ్యం కలవారికి 15 రూపాయల నుంచి 30 రూపాయల వరకూ మామూలు జీతాలు. తరువాత dearness allowance కూడా ఉంది. అన్‌స్కిల్డ్ మజదూర్స్‌కు 10 రూపాయలనుంచి 16½ రూపాయల వరకు జీతం. తరవాత dearness allowance గ్రాట్యుయిటీ మిగతా services కూలీల మాదిరిగానే వీళ్ళకు కూడా ఉన్నది. సంవత్సరంలో 49 రోజులు వీళ్ళకు leave ఉంది leave ఉపయోగించుకోకుండా పోతే leave రోజుల్లో కూడా వాళ్ళకు కూలీ జీతం, ఇవ్వబడుతుంది ఇవి వాళ్ళకు ఇచ్చిన సౌకర్యాలు.

*Petition from Sri D. Jagannadham of Tirupathi.*

*141 Q.—Sri D. Seetharamaiah :—Will the Hon. the Minister for Finance and Law be pleased to state:

(a) Whether the Government have received any petition dated 18-2-1954 from Sri D. Jagannadhan of Tirupathi complaining that though the term of office of the members of the Tirupathi Panchayat Court has expired on 16-1-1954, they have conducted the Court till 3-2-1954 without any checking from the concerned authorities;

(b) if so, the action taken thereon;

(c) Whether the Revenue Divisional Officer, Chandragiri has held the proceedings of the above court from 16-1-54 to 3-2-54 as illegal;

(d) if not, the reasons therefor;

(e) Whether the Revenue Divisional officer has dealt with the objection filed by the person referred to in (a) and others contesting against the election for the above Court held on 10-2-54 and against the re-election of the members referred to in (a) ; and

(f) if so the results thereof ?

The Hon. Sri T. Viswanatham : (a) Yes.

(b) The Collector of Chittoor is taking necessary action under provisions of the Madras Village Courts Act, 1888 (Madras Act I of (1889).

(c) No.

(d) The Revenue Divisional Officer has no power to hold the proceedings of the Court held after 18-1-1954 (the date on which the term of the office of the members of the Court expired) as illegal.

(e) Yes.

(f) Dismissed.

(a) .— అందిందండి.

(b) —చిత్తూరు Collector దీనిపై తగినటువంటి action తీసుకుంటున్నారు.

(c) :—ఏమీలేదు.

(d) :—Revenue Divisional Officer గారికి ఇటువంటి విషయంలో కలుగచేసుకునేందుకు హక్కులేదు.

(e) :—అవును.

(f) :—Dismiss అయిపోయింది.

## *Promotion of Tutors in Government Colleges.*

*142 Q.—Sri P. Narasimha Reddi :—Will the Hon. the Minister for Education and Industries be pleased to state :

(a) Whether it is a fact that candidates passed in third Class in M. A. and B. A. (Hons.) Degree Examinations are not promoted to Assistant Lecturers posts in Government Colleges in spite of their long service as Tutors in the very same colleges;

(b) Whether the Government are aware that in the affiliated private colleges the above candidates are appointed as Assistant Lecturers,

(c) Whether the Government are in receipt of any memoranda from the tutors serving in the Government Colleges requesting the removal of this discrimination, and

(d) if so, the action taken thereon ?

The Hon. Sri S. B P Pattabhirama Rao---(a) The qualifications prescribed under the rules for appointment to the posts of Assistant lecturers in Government colleges are Ist or IInd class degree of B A. (Hons) or B Sc (Hons) or M A. In the absence of persons possessing the prescribed qualifications, persons with III class degree also are promoted temporarily, to be replaced by qualified persons when they become available, subject to the approval and recognition of the University to which the college where such lecturers are working, is affiliated

(b) In the private colleges affiliated to the Andhra University, the minimum qualifications prescribed are the same as for Government Colleges. Only when persons with prescribed qualifications are not available, 3rd class M. A, or B A (Hons.) degree holders are permitted by the University to be appointed as Lecturers by granting temporary exemption.

(c) A few representations have been received.

(d) The tutors were informed that their request for lowering of qualifications cannot be complied with.

*Increase of the rate of sugarcane.*

*143 Q.—Sri K. Venkatakurmi Naidu:---Will the Hon. the minister for Local Administration and Agriculture be pleased to state :

(a) Whether it is a fact that the State Sugarcane Advisory Committee have informed the Government that the rate of sugarcane is very low and it has to be increased

(b) If so, whether the Government have recommended to the Central Government the increase of the rate; and

(c) if so, by how much ?

The Hon. Sri P. Thimma Reddi:---(a) Yes, The State Sugarcane Advisory Committee at its meeting held on

15-5-54 resolved that the Central Government be addressed for raising the minimum price of sugarcane for 1954-55 season from Rs 1-7-0 to Rs 1-12-0 per maund.

(b) This Government did not recommend the proposed increase in the rate of sugarcane for the 1954-55 season, as the Government of India already decided as early as in September 1953 that the same rates as were obtaining during the 1953-54 season should apply also to the 1954-55 season.

(c) Does not arise.

Sri K. Govinda Rao .— ఇది ముఖ్యమైనప్రశ్న దీనిని రేపు తీసుకుంటే బాగుంటుంది.

Sri T. Nagi Reddi .—Next meeting చాలా రోజులు తరువాత జరుగుతుంది కాబట్టి ఇప్పుడు చెప్పేస్తేనే బాగుంటుంది. supplementary questions కావలసివస్తే మళ్ళీ క్రొత్తగా questions పంపించు కుంటారుగదా.

The Hon. Sri P. Thimma Reddi:— 15-5-1954 వ తేదీన సమావేశమైన Sugar Advisory Committee లో 1954 - 55 లో sugarcane ధరలు రు 1-7-0 నుంచి రు 1-12-0 వరకూ పెంచమని తీర్మానం చేశారు. కాని, దానికి సంబంధించి 1953 September లోనే కేంద్ర ప్రభుత్వము, 1954-55 ధరలు, 1953-54 లో వున్నట్లే వుండవలెనని నిర్ణయించుటవల్ల దీనిని గూర్చి వేరేమీచేయలేదు.

Mr. Speaker :-- Questiou No. 144 will go to the next day.

Sri B. Krishnamurthy Rao:—On a point of order, Sir అధ్యక్షులవారికి ఒక విన్నపం చేయదలచు కున్నాను. అందరుసభ్యులు కూడాప్రశ్నలు యిస్తున్నారు. కాని కొన్ని బొత్తిగారానేరావు. సంవత్సరముల తరబడి, ఆ ప్రశ్నలు ఏమి అవుతున్నాయో మాకు అర్థంకావటంలేదు. వరుసగా, ఒక్కొక్కసారి చూస్తే, 40, 50 ప్రశ్నలను మేము కూడా యిస్తున్నాము. ప్రశ్నలకు జవాబులురావు. నాకొక సందేహము కలదు. Main Secretariat కు యీ Legislature Secretariat కు

కొద్ది అధికారలేవున్నవని భావిస్తున్నదా? లేక, దీనియొక్క హక్కులను కించపరుస్తున్నారా ? అనేటటువంటి సందేహము కల్గుతున్నది. మాకు చాలా పర్యాయములు సామాన్య విషయాలపైన ప్రశ్నలకు జవాబులు కూడా యిక్కడినుండి reminders పెడితేకూడా, అక్కడనుంచి జవాబులు రావటం అనేది బొత్తిగా సూన్యంగావున్నది. ఈ ఆచారం చాలా విరుద్ధమైనది. ఇది Legislature ను చాలా అగౌరవ పర్చేటటువంటిది. సభ్యులయొక్క కనీసహక్కులకు చాలా నష్టం కల్గుతున్నది. కనీసం మా ప్రశ్నలఅన్నిటికీ ఆఖరికి జవాబు వచ్చేటట్లు చేయిస్తారని, అధ్యక్షులవారు యిక ముందు దాని విషయమై తగుచర్యలు తీసుకొని సకాలంలో మాకు ప్రత్యుత్తరములు వచ్చేటట్లుగా చేయిస్తారని, ఆశిస్తున్నాను.

Mr. Speaker:— చర్యతీసుకొంటూనే వున్నారు అధ్యక్షులవారు. అయితే ప్రశ్నలు వేలు అయిపోతున్నాయి వాటికి సంబంధించిన జవాబులు వెతకటం కొంచెం కష్టంగా వుంటుంది.

Sri C. Subbarayudu:—వెనుక కూర్చునటువంటివారు చేతులు గూడ యెత్తుకొన్నా మీదృష్టి మామీదికి ప్రసరించటంలేదు. అది చాలాబాధకరంగా వున్నది. కాబట్టి దానిని చేయటం బాగుంటుందని గురించి కొంచెము ఆలోచించి, మీరు మాపైన కాస్త దృష్టిని ప్రసరింప నేను మనవి చేస్తున్నాను.

Mr. Speaker :— ఆపద్ధతి parliamentary సాంప్రదాయంలోనేవున్నది. You mustcatch the speaker's eye. దానికి వేరేమి చేస్తాము.

Sri R. Siddanna Gowd:—అధ్యక్షా, నాదొక చిన్నమనవి వున్నది. మొదటినుంచి ఆఖరువరకు చేయి యెత్తినప్పటికి ఒక్క chance కూడా దొరకలేదు. అందుకని అధ్యక్షులవారి 'eye catch' చేసే నిమిత్తము చేతికి గంట కట్టుకోమంటారా? అని అడుగుచున్నాను.

Mr. Speaker:—అదికూడా చూడండి. గంటకట్టుకొనేరండి రేపు తెలుస్తుంది.

[6th November 1954

There is no time to consider the privilege motion of Sri Venkatasubba Reddi, which was handed over yesterday, I will take it up on the next working day Then we come to the usual adjournment motions.

---

## II ADJOURNMENT MOTIONS

### (i) *Flood damage in Nellore District on 22-10-1954*

Sri G C. Kondaiah.— నా adjournment motion ఒకటి వుంది.

Mr. Speaker:—ఆవిషయమే చెబుతున్నాను.

Sri G.C Kondaiah :-This House stands to discuss flood damages in Nellore district on 22-10-1954 which caused breaches to more than 30 tanks and roads bringing heavy loss to the people as well as to the Government.

మొన్నవచ్చిన వరదలవల్ల నష్టంజరిగింది నేను వింటున్నది ఏమి టంటే, Revenue Board వుత్తరువు లేకుండా యీ flood damage works యేమీ జరుగవని, అందువల్ల P. W. D. వారు tanks, roads విషయం Revenue Board కు వ్రాసి, వారు అంగీకరించిన తరువాతనే repair చేయాలంటే, యీ సంవత్సరం కాకపోవచ్చునని, అందువల్ల తీవ్రమైన నష్టాలు జరుగుతాయని మనవి చేస్తున్నాను. యీ flood damages విషయం ఆలోచించటం కొరకు, యీ House నుadjourn చేసి, discuss చేస్తే, బాగుంటుందని నేను అభిప్రాయపడుతూ, యీ adjournment motion ను ప్రవేశ పెడుతున్నాను.

Mr. Speaker :—The grievance can be redressed by meeting the P. W. Minister. The motion is not an urgent matter. The motion is disallowed.

Sri G.C. Kondaiah :—గవర్నమెంటు యేదైనా సమాధానం చెప్పినట్లయితే వింటామని అనుకొంటున్నాను.

Mr Speaker :—ఏమీ లేదు మీరు చెప్పారు. వారు విన్నారు. జరిగే పనియేదో జరుగుతుంది. ఎందుకు యింకా ?

*(II) Vow of an hon. Member to sacrifice his life to attain Visala Andhra*

Sri M. Rajeswara Rao :—Mr. Speaker, I hereby give notice of this adjournment motion:—

" Whereas it is apprehended that there may not be an opportunity for the members of this Assembly to meet again if the motion of no-confidence in the Ministry now before the Assembly is adopted,

" Whereas a serious situation has arisen out of the terrific vow solemnly taken on the floor of this House by an hon. Member of this Assembly, namely, Sri Sagi Suryanarayana Raju of Thangedu, to the effect that he would sacrifice his life if the long cherished wish of the Andhras namely, the formation of Visala Andhra is not materialised before the 27th November 1956 at 11 05 a.m , and

" Whereas the views of this Assembly on the said solemn vow of the hon. Member should be immediately communicated to the Government of India, in the interest of the public in general and the safeguard of the privileges of the members of this House in particular,

now, therefore this Assembly stands adjourned to discuss this definite matter of urgent public importance. "

(Laughter)

Mr. Speaker : If the Assembly, were to be adjourned for every vow that is being taken by the hon. Members, we cannot function. The adjournment motion is disallowed.

## III. MESSAGE FROM GOVERNOR.

Mr. Speaker : I have to announce to the House that the following message dated 5th November 1954 has been received by me from the Governor of Andhra.

" I acknowledge with thanks your letter of today's date and I am grateful to the House for its resolution to present an address thanking me for the Address delivered to the House on the 29th October 1954."

## IV MOTION UNDER RULE 48 OF THE MADRAS ASSEMBLY RULES (Concld )

Sri P. V. R. Gajapathi Raju.—Mr Speaker, when speaking on the Governor's Address, Mr Sanjeeva Reddi made a few remarks about the Praja-Socialist party At that time, I interfered and said that in supporting this no-confidence motion, we were in essence trying to protect the good manners and traditions of democracy in our State I want all of us to realize that today the problem before us is no longer a question of Prohibition. The Prohibition debate took place in March and again in May. The fact that Government appointed a Committee to go into the question of Prohibition policy in the State with a view to modifying it or even abolishing it, meant that not only the Treasury Benches were aware that Prohibition as a problem existed in our State, but the Opposition also was aware of that same fact. The report was forthcoming and twice we debated on that report. The matter is now over. Today the no-confidence motion, as far as I and my party are concerned, no longer is a question of deciding the merit of Prohibition as such, but it is a question of deciding the merit of the decision of the Assembly taken on this Prohibition issue. I know that there is a tendency to disregard decision of this House Not only that, our public life today in Andhra has gone so low that we had an example of the Alice in Wonderland mind with which members approach this Assembly. Just now, my friend Mr. Rajeswara Rao brought in an adjournment motion. I do not want to say anything about it, but it was degrading this House by making fun of the sincerity of a member's opinions. In that same way, the politics of our State is being played in the House and outside without any due regard to the sovereignity of this Assembly and I believe that the sooner the Government Benches and the Opposition decide to respect the institution of parliament, the better for us. If we went to abolish parliament, if we do not believe in parliamentary method, let us go off it completely. I know there are conflicting theories about the efficacy of parliament and whether it is right or wrong. And in this context the basic theory of the communist party believes in a one-party democracy. They call it democratic centralism. The Congress party also could believe in the same doctrine and we can dispense with the parliamentary concept of Britain where disputes between the various shades

of public opinion may survive in an open forum where the public also may participate If that is the idea, let us continue without parliament But, I believe that coming here and then disregarding its sovereignty will develop bad traditions and cause untold harm to our future Mr Sanjeeva Reddi made a few remarks about the Praja-Socialist Party and some were uncalled for For instance, he referred to a political crisis that is taking place in our own party today. I do not know if a political crisis is taking place in the Congress party and whether Mr. Sanjeeva Reddi has already put his application for becoming an All-India leader. Mr. Nehru is retiring from Prime Ministership, he is welcome to do so and I am sure the whole of Andhra will be proud if a Telugu man can become the Prime Minister of India I would forward his application to Mr. Nehru But, whatever the position may be in the Congress Party, I want them to realize that I for one am not a person who will approve of evil whether it is in the Congress party or the Praja-Socialist Party. Mr. Sanjeeva Reddi may say that the Congress party is protecting the Travancore-Cochin minority Government. I do not want the protection of the Congress party and I do not approve of Mr. Pattam Thanu accepting the protection of the Party. I call it evil if an act takes place in Travancore-Cochin as much as it takes place anywhere else, and I have made no secret of the fact that I do not approve of Mr. Pattam Thanu Pillai resorting to firing in Travancore-Cochin for fulfilling a *bourgeois* right of Malayalee imperialism over the Tamil areas of that State That is my position clearly and I want Mr. Sanjeeva Reddi to understand that. If he wants to convey this criticism against the P. S. P. he may do it to that section of the P. S. P. which supports a compromise with the rightist forces, which supports a compromise with capitalism today. I feel it unnecessary for Mr. Sanjeeva Reddi to find fault with me on the score that I am expressing a dual personality. I oppose the evil of Congress Party here and I will support all such forces in India in our own party which try to efface this tragedy in our own socialist movement.

As far as the Communist Party is concerned, I have only one thing to say. Two friends from them came and met me at Guntur, Mr. Katragadda Rajagopala Rao and Mr. Pillalamarri Venkateswarlu. I have clearly stated that

day that the Praja-Socialist Party is prepared to give a co-equal support to the Communist Party if it formed the Government There is nothing equivocal about my statement I am prepared here and now to state that if I feel that there is evil in the Congress party, I have never hid the fact that I believe that communism is a retarded doctrine, it is a mutation of the mind. I believe that there is something more than communist theory I may be historically wrong and if history is to prove me wrong, let it do so. But history is the outcome of a combination of action and reaction and therefore whether the socialist forces of India ultimately fight their battle on the unitary plane of a class struggle and go further and fight a threefold battle of the caste and the concept of the depth of sub-continent of India, that is another matter. I cannot discuss it here That may be discussed in a class for students or a class for theory But I would like to say one thing to the communist party in Andhra: "If you believe that you have a progressive role to play, don't object to our offering you honest straight forward support." We do not go further. We do not want to co-operate in any coilition; but if you form one, please do so, we have no objection whatsoever". But to say, 'if you tolerate us, you be apart of us', it will be a presumption on the part of the communist party today in the context of present politics. Not only that, it is a measure today of the crisis that is going on in the communist party. I cannot understand how the communist party can flirt with J. Nehru on the one hand and object to the honest hand of friendship that we give them. If the communist party magazines like Visala Andhra express their honest view-point, I believe that the Andhra Communist Party is in greater turmoil than is attempted to be made out. If you want to help the Congress Party, please do so. If you want to oppose them, we are ready to help you to oppose them, but oppose them on strong grounds, oppose them on socialist principles. Let us not have articles on the vintage by Mr. Nanduri Prasada Rao who holds that today is not the revolution of the redistribution of land and who is trying to make a distinction between those who cultivate land and those who are absent from the land. A cultivating land lord if he has one thousand acres is a land lord who has to be supported because he fulfils the norms of production; a quibble and twiddle, does not go with me. If you believe in revolutions, do so.

If you do not believe in them, come out clearly and say 'we are no different from the Congress party and for external consumption we express no-confidence motions [illegible] In fact if we offer you the hand of friendship it should be rejected because the only method of subverting a straight answer, the only method of telling the public clearly what you stand for, would be clouded if you accept the offer for what it is worth Today in about six or seven hours, the no confidence motion will be decided one way or another As far as I and my party are concerned, we will continue to fight the Congress party whether it survives in office or not and if there is to be an alternative Government, we would fight this doctrine of Mr. Nanduri Prasada Rao if the alternative Government proposes to continue that fuedalism under the garb of the doctrine of increased production I say this now as a fore-runner to any change that may take place in this State

The next unreal position that is taking place here is that members on both sides of this Assembly are continuously discussing personalities all the time. It is not for me to be pedantic. But, I believe if we are to do any work in future, a system should develop in our Assembly and here I would like to say that the British parliamentary tradition should be taken up. In Britain no member is allowed to name another member in the chamber of the House. It is always, 'the hon Member from Kalahasti, the hon. Member from Anantapur, the hon. Member from Srungavarapukota, etc.' Because once we come here from a particular area, we represent not sectional interest, but the 70,000 voters in that area. I believe that tradition should come here lest heat will be generated. I would humbly suggest to the Chair that this should be strictly enforced as far as possible. Let us learn from which area we come, because it is not the question of merely insulting the members present here, it is a question of insulting the electorate that sends them. Thank you very much.

Sri M. Nageswara Rao :—అధ్యక్షా, ఈ రోజు ఆంధ్రదేశ చరిత్రలో చాలా ప్రధాన స్థానము వహించవలసిన సమస్యలగురించి చర్చిస్తున్నాము. భావి చరిత్రకారులు చదువుకొని వివిధ పార్టీలకు ప్రతినిధులుగా ఉన్న శాసనసభ్యుల కర్తవ్యము ఏమిటో నిర్ణయం చేసేరోజు ఇది. ఈ దినం ఇక ఆంధ్రదేశములో శాంతిభద్రతలా

[Sri M. Nageswara Rao] [6th November 1954

ప్రధానము లేక రాజకీయ అల్లరులా ప్రధానము? అని నిర్ణయించే రోజు కూడా కావచ్చును ఇటువంటి పరిస్థితులలో గుంటూరునుండి వచ్చిన నాకు గర్వంగా ఉన్నది. ఆంధ్రప్రభుత్వ స్థాపన అయిన తొలిరోజుల లోనే అధ్యక్షస్థానం వహించిన నల్లపాటి వెంకటరామయ్యగారు మా గుంటూరు జిల్లావారు ఈనాడు మన ఆంధ్ర ముఖ్యమంత్రిగా ఉన్న ప్రకాశంగారు కూడా గుంటూరువారే. ప్రతిపక్ష ఉపనాయకులుగా ఈ తీర్మానమును ప్రతిపాదించిన మోటూరి హనుమంతరావుగారు కూడా మా జిల్లావారే.

ఆంధ్ర రాజకీయాలు మనము పరిశీలనచేస్తే విజయనగరం రాజాగారు చెప్పినట్లు వ్యక్తిగత నిరసన అని ప్రత్యక్షముగా కన్పిస్తూ ఉంది. ఈ పరిస్థితులలో ఏమిచెయ్యవలయును. ఈ విశ్వాసరాహిత్యతీర్మానము ఒకటి రెండు రోజులనుండి సాగుతూ ఉంది. నేను ఈమధ్యనే ప్రజల మధ్యనుండి వచ్చాను. ప్రజల అభిప్రాయం వెల్లడి అయినదని నా ఉద్దేశము. మొన్న దుగ్గిరాల bye-election జరిగినపుడు కల్లు మాకు అక్కరలేదు, వ్యక్తిస్వాతంత్ర్యం కావాలి అని ప్రజలు నిర్ణయించారు. విజయనగరం రాజుగారు ప్రభుత్వం తీర్మానం అమలుపరచలేదు కాబట్టి ఈ no confidence motion ను బలపరుస్తున్నాము అన్నారు. లచ్చన్నగారు పంచమహాపాతకాలలో ఇది ఒకటి అయినా అనేకమందికి నాకు కూడా వృత్తిగా ఉన్న తాటిచెట్టు సత్యాగ్రహం చేయిస్తున్నాను అన్నారు లచ్చన్నగారు. 1930 నుండి గాంధీగారు చెప్పినట్లు నిరంతరం కృషిచేస్తూ మరి ఈరోజున ప్రభుత్వంమీద విరక్తికొద్ది ఈ మాట వారు చెపుతున్నట్లు నాకు కన్పిస్తున్నది. పంచమహాపాతకాలలో ఇది ఒకటి అని చెబుతూ ప్రభుత్వాన్ని ప్రతిఘటిస్తున్నారు. తీర్మానము తెచ్చిన లచ్చన్నగారు, మోటూరివారు ఇది దేశానికి అనర్థకం అని అంటున్నారు. ఇది అంతా చూస్తే ఇద్దరు చేపలు పట్టేవారి కథలాగుంది. ఒడ్డునఉన్న మోటూరివారు ఒకటి అంటున్నారు. పైన ఉన్న నాగిరెడ్డి గారు ఇంకొకటి చెబుతున్నారు.

లచ్చన్నగారు ఇది మాకు శకునం అన్నారు. మేనెల 27 వ తేది non-official day. మళ్ళీ ఈ రోజుకూడా non-official day. కాబట్టి రెండు దుశ్శకునాలు ఒక సుశకునంతో సమానం అంటున్నారు. నాకు లచ్చన్నగారు స్నేహితుడు. మాకు అన్యోన్య ప్రేమ ఉన్నదని నాకు, వారికి కూడా తెలుసును. ఇటువంటి పరిస్థితులతో ప్రభుత్వం ఏమి చేస్తున్నది మాకు అవసరంలేదు, మేముతప్ప కాంగ్రెసు ప్రభుత్వం అనేది ఈ దేశములో ఉండకూడదని పంచకూళ్ళ కషాయంగా ఈ తీర్మానము తెచ్చారు. ఇది నిజముగా తెలుసుకొనవలెను. భారతజాతి పిత అయిన గాంధిగారు దేశానికి చేసిన సేవగురించి లచ్చన్నగారు రొమ్ము గుద్ద నక్కరలేదు. గాంధిగారిని రష్యా విజ్ఞాన సర్వస్వంలో ఏ విధముగా సృష్టించారో మాకు అర్థం అవుతున్నది గాంధిగారు దేశాన్ని తాకట్టు పెట్టారు అన్నారు ఆలాంటివారు ఈనాడు దేశానికి లీడర్సు? ఈ పరిస్థితులలో ఈ అవిశ్వాస తీర్మానము అభిప్రాయభేదములమీదనా? వ్యక్తులమీదనా? విజయనగరం రాజాగారున్ను ప్రతివారికి స్వేచ్ఛ ఉండాలని అన్నారు. ఇతర రాష్ట్రాలలో ప్రశాంతంగా ఉంది. ఆంధ్రలో నేడు అల్లరి కనబడుతున్నది కమ్యూనిస్టుపార్టీవారు, సోషలిష్టుపార్టీవారు ఈఅల్లర్లు పెంచడం ధర్మంకాదని చెబుతున్నాను. ఇటువంటి పరిస్థితులలో అభివృద్ధి ప్రణాళికల విషయంలో ప్రభుత్వం ఏమైనా చేస్తున్నదా? ప్రజల ముందు ఏమైనా చెప్పగలమా ఆలోచించుకొనవలెను. ఈ నాడు విజయ నగరంరాజాగారు, లచ్చన్నగారు ఈమోహమును వుండవలెనని ప్రభుత్వాన్ని పడతోయ్యడం మన ముఖ్యపని అనిఅంటున్నారు.

P. V. G. రాజుగారు వారికి బాధ్యతలేదు అన్నారు. G. C. కొండయ్యగారు మాట్లాడుతూ ప్రజాభిప్రాయం మీకు అనుకూలంగా వుంటే పోల్సుకు రండి అంటునారు పార్లమెంటు సాంప్రదాయాల మీద నమ్మకం వుంటే నాగిరెడ్డిగారు రాజ్యాంగ చట్ట ప్రకారం రాజీనామా చేయాల్సిన అవసరం లేకుండా ప్రభుత్వం పాలిస్తారు అన్నారు. ప్రతి పక్షానికి ప్రజలమీద విశ్వాసం వుంటే మీరే రాజీనామాచేసి ప్రజాభిప్రాయాన్ని మీ ప్రక్కకు ఎందుకు తిప్పుకోకూడదు. మీకు విశ్వాసం వుంటే ఈ issue మీద మీరే polls కు వెళ్లండి రష్యాక్ వాజ్మయాన్ని

కమ్యూనిష్టులు ఆంధ్రదేశంలో వెదజల్లుతున్నారు. రాజకీయబాధితులకు 5, 10 ఎకరాలు భూమి ఇస్తే ఆక్షేపణీయం అని గోవిందరావుగారు ఇపుడు చెబుతున్నారు. (Interruption) నాకు ఎంతభూమి ఇచ్చారో చెబుతాను లెండి. దాచడానికి ఏమిలేదు.

(At this stage the Deputy Speaker occupied the Chair.)

రెండు సంవత్సరాలుకు పూర్వం మీకు వోటుఇస్తే 5 ఎకరాల భూమి ఆవు ఇస్తాము అని ప్రచారంచేసారే. ఒక వోటు ఇచ్చినంత మాత్రాన 5 ఎకరాలు, ఆవు ఇవ్వడానికి సాహసించిన మీరువుంటే, 20 సంవత్సరాలు ప్రతిఫలాపేక్ష లేకుండా సేవచేసినపుడు ...

Sri K. Malakondayya :—Point of order, మీరు కమ్యూనిష్టుపార్టీవారు అయిదుఎకరాలు, ఆవు ఇస్తాము అన్నారని చెబుతున్నారు. కాని మీఎన్నిక సమయంలో మీనియోజకవర్గంలో కాంగ్రెసుగవర్నమెంటు 25 ఎకరాలుపరిమితి నిర్ణయించి అంతకుమించినభూమిని పేదలకు పంచుతారని అబద్ధపు ప్రచారం చేస్తూ కరపత్రం వేసారు దానికి ఏమి చెబుతారు ?

Deputy Speaker :—Where is the point of order?

Sri M. Nageswara Rao :—Point of order అన్నారు. అంటే ఆజ్ఞాసూచన ఏమిటి అందులో వున్నది? ఆకరపత్రం ఎదో చూపిస్తే జవాబు చెబుతాను. Time అయిపోయింది అంటున్నారు. చిన్నమనవి. గడచిన ఆరుసంవత్సరాల్లో ఎక్కడో విన్నట్లున్నాను. ప్రథమంలో ఉపన్యాసం ఇచ్చేసభ్యుని మధ్యలో ఆపకూడదని, ఆప్రకారం time ఇస్తే మాట్లాడుతాను. లేకపోతే విరమిస్తాను.

Sri N. V. L. Narasimha Rao:—Point of order స్పీకరుగారు ఏర్పాటుచేసిన పేరులు ప్రకారం పిలుస్తారా ? డిప్యూటీస్పీకరుగారు ఏదైనా ఒకటి, రెండు పేరులు చేర్చే అధికారం వున్నదా ?

Deputy Speaker :—What is the Point of order ? మీాకు తెలుసుననుకుంటాను. Deputy Speaker అయినా Chair లో వున్న ప్పుడు Speaker యొక్క powers అన్నీ చెలాయిస్తాడు.

Sri N. V. L. Narasimha Rao:—అలా చెలాయి స్తే, చెలా యించగలిగి తే, నేను మూడురోజులబట్టి మాట్లాడాలి అని కోరాను. నాదరఖాస్తు మన్నించిన వాళ్లెవరూ కన్పించ లేదు ఆదరఖాస్తు మీారు పరిశీలించి orders వేయగలరా ?

Deputy Speaker:—ఇప్పుడు మీారుమాట్లాడ్డానికి సావకాశం లేదు.

Sri N.V.L. Narasimha Rao .—అయి తే ఉపన్యాసం వ్రాసుకు వచ్చాను రికార్డులో దానిని వేసే ఏర్పాటు చేస్తారా ?

Deputy Speaker:—You are expected to make extempore speeches, మీారు చాలా అనుభవజ్ఞులు

Sri N. V. L. Narasimha Rao :— చాలా అనుభవజ్ఞుణ్ని, అందులో సందేహం లేదు.

Deputy Speaker :—మీా ఉపన్యాసం రకార్డులో వేయడానికి వీలు లేదు.

Sri N. V. L. Narasimha Rao :—Thanks. మాట్లాడ్డానికి అవకాశం లేక మాట్లాడ లేదు కాని ఇష్టం లేక కాదని తెలియడానికి లెండి.

The Hon. Sri S. B. P. Pattabhirama Rao :—ఉపాధ్యక్షా, నాకు ఈ అవకాశం ఇచ్చినందుకు కృతజ్ఞత. అసలు విషయమై సభా నాయకులు మాట్లాడుతారు. దీనికి సంబంధించిన నాలుగు విషయాలు మాత్రం సభాముఖంగా మనవిచేసి తప్పుకుంటాను. ఏ పరిస్థితుల్లో మన రాష్ట్రంవచ్చింది ? దీనికి ఎవరు కారకులు, అన్నవిషయాన్ని దీర్ఘంగా ఆలోచించాలి అని తమ సముఖాన స్పష్టంగా మనవి చేస్తున్నాను. సర్వాంధ్ర ప్రజానీకానికి ప్రతినిధియై ఆంధ్రకేసరియైన త్యాగమూర్తి ప్రకాశం పంతులుగారు ఆనాడు కంకణం కట్టుకోకపోతే ఆంధ్రలో పరిస్థితులు ఏ విధంగా వుండేవో ఆలోచించండి. రాష్ట్రాన్ని కోరాము. తెచ్చుకున్నాము. ప్రభుత్వాన్ని కూడా ఏర్పరుచుకో లేని పరిస్థితిలో ఆంధ్రులున్నారనే అగౌరవంనుంచి తప్పించినవాడు

ఆ మహా వీరుడు. ఆయన ఈనాటివరకు అతిజాగ్రత్తగా పేద ప్రజల శ్రేయస్సును తన శ్రేయస్సుగా భావించి ఈ చక్రాన్ని నడుపుకు పోతున్నారు. ఆయన దగ్గర పనిచేయడానికి మేము గర్విస్తున్నాము పేద ప్రజలకు మంచి చేయాలనే ఉద్దేశంతో, ఆంధ్రరాష్ట్రం భాషారాష్ట్రంగా విడిపోయాక ఉమ్మడి మద్రాసు రాష్ట్రంలో వున్నదానికన్న అభివృద్ధి చెందుతోందని ఇతరరాష్ట్రాలకు చూపించడానికి ఆయనకొన్ని ప్రణాళికలు వేసారు. వాటిని జాగ్రత్తగా నడిపించుకు వస్తున్నాం. మీకుమనవి చేసినట్లు, సామాన్య ప్రజలకు ఎంతత్వరలోనైనా లాభం కలుగ చేయడమే ఆయన పరమావధి. ఆ ఆశయంతోనే ఇంతకాలం ప్రభుత్వాన్ని నడపడం జరిగింది. ఈ Prohibition issue ఒకపెద్ద issue పేద ప్రజానీకానికి ఏవిధంగా లాభం చేస్తోంది, నష్టం చేస్తోంది, అనేవిషయం కూడా ఇందులో ఇమిడివున్న విషయం రాజ్యాంగ చట్టంలో ఇది ఒక సూత్రంగా చెప్పబడింది. అన్నిరాష్ట్రాల్లోను మద్యపాన నిషేధాన్ని అమలు చేయాలని అందులోవున్నది. అందులో చాలా కష్టాలు వచ్చిన మాటనిజం మంచికలిగిన మాటనిజం ఏదిహెచ్చు అన్న విషయం పరిశీలించి మొత్తం ప్రజానీకానికి మంచి చేయడమే ప్రభుత్వంయొక్క విధి. కొన్ని మాసాలుగా మాజీగీత పనివారికి ఏవిధంగా మంచిచేయాలి అనేది ఆలోచిస్తున్నాం

ఎవ్విధంగా యీ తాటిచెట్లలోనుంచి వచ్చేపదార్థాన్ని ఉపయోగించి ప్రజానీకానికి మంచిచేసే రీతిగా మాజీపనివారికి ఎవ్విధంగా మంచి వృత్తులు కల్పించాలి అని చూశాము. అయితే మంచిపద్ధతులలో మంచి వృత్తులు కల్పించాలని ప్రభుత్వ ఆశయం. ఆ ఆశయంతో ప్రయత్నాలు చేశాము. మా పార్టీ వారుకాదు, కృషీకార్ లోక్ పార్టీ వారు శ్రీ వెంకటయ్యగారు ఎంతో శాస్త్రవిజ్ఞానం కలిగినవారు. మంచి విద్యకలిగి కొంతకాలం తరిఫీదుపొందిన శ్రీ వెంకటయ్యగారు ఒక స్కీమునిచ్చారు. తాటిచెట్లనుంచివచ్చే నీరా నుపయోగించి చక్కెరతీస్తే, దేశానికిలాభం కలగడమేకాకుండా మాజీగీతపనివారికి వృత్తి లభిస్తుందని చెప్పారు. ఈ స్కీముపై ఒకకమిటీవేసి వారిచ్చిన సలహాలు పరీక్ష జరుపుతున్నాం. తరువాత palm gur products విషయంలో All India లో గజానన నాయక్ specialize చేశారు. ఆయనకూడావచ్చి, ఆయన వెంకటయ్యగారు మేము ఆలోచించి ఎవ్విధంగా చౌకపద్ధతులలో చక్కెర [illegible] చేయాలో ఆలోచించి యీ నీరాపద్ధతిని అమలులో పెట్టడానికి

ఏర్పాటుచేశారు. రెండు factory లు పెట్టి వెంకటయ్యగారు చెప్పిన స్కీము మొదట అమలుపరిచి, అది సాధ్యమైనంత త్వరలో రాష్ట్రమంతటా అమలుచేయడానికి ఏర్పాటు చేయడంకూడా జరుగుతుంది దానికి కావలసిన machinery తయారుచేయడానికికూడా రామకృష్ణయ్యగారు suggestions యిచ్చారు. అతిత్వరలోనే మాజీగీతపనివారికి పని కల్పించడానికి యీవిధంగా ఏర్పాటుచేశాము. అదికాకుండా ఒకవేళ కొంతమందికి యిష్టంలేక, అలవాటు తప్పివున్నవారికి, బంజరుభూములకు అర్హులైన బీదవారికి, బంజరుభూములు యివ్వడానికికూడా ఏర్పాట్లు చేస్తున్నామని మనవిచేస్తున్నాను తండ్రి చేసినవృత్తి కొడుకు చేయకపోవచ్చును. తాత చేసినవృత్తి తండ్రి చేయకపోవచ్చును అందుచేత నాకున్న అనుమానం ఏమిటంటే 4, 5 సంవత్సరాలయిన తరువాత తగినంతమంది నీరా గీతకు ఏవిధమైన శిక్షణ యివ్వకుండా వస్తారా? అన్న అనుమానం లేకపోలేదని మనవి చేస్తున్నాను. కాని కల్లుగీత కలకాలం వుండాలనే ధోరణిలో ప్రతిపక్షంవారు ఆలోచించడం మిక్కిలి దురదృష్టకరమైన విషయమని మనవిచేస్తున్నాను మంచిపద్ధతులలో మంచి వృత్తులను కలుగచేయడానికి మన ప్రభుత్వం పనిచేస్తుందని మనవి చేస్తున్నాను. శ్రీ వెంకటయ్యగారు కొన్ని figures యిచ్చారు. మన ఆంధ్రలో 18·5 లక్షల టన్నుల చక్కెర తాటిచెట్లనుండి తయారుచేయవచ్చునని చెప్పారు. 20 లక్షల టన్నులకు పైగా బెల్లం తయారుచేయవచ్చునని చెప్పారు. ఇప్పుడు మనరాష్ట్రంలో తయారవుతున్న చక్కెర 12, 13 లక్షల కంటె ఎక్కువలేదని చెప్పారు. ఇవి ఆషామాషీ లెక్కలుకావు. ఎంతో అనుభవంతో శాస్త్రజ్ఞానంతో సేకరించారు. తరువాత చెరుకు పండించడానికి వీలైన భూములను ఉపయోగించడం తప్పించి చవిటిపట్టులలో వచ్చే తాటిచెట్లనుంచి నీరాతీసి సరైనమార్గంలో చక్కెర చేసి దేశానికి మంచి రాబడి చేయడానికి పథకం చూపించారు. వారి లెక్కలప్రకారం 2,50,000 మాజీ గీతపనివారికి పని కలుగుతుందని చెప్పారు. ఈచక్కెర మన వుపయోగాలకు పోగా మిగిలినదానిని యితరదేశాలకు ఎగుమతిచేసి మన పరిశ్రమ అభివృద్ధి చేసుకోవచ్చునని మనవిచేస్తున్నాను. ఈస్కీమును

పరీక్షచేసి దేశంయొక్క అభివృద్ధికి అనుగుణంగా వుండే విధంగా ఆచరణలో పెట్టదలచుకున్నాము. ప్రొహిబిషను అమలులోనికివచ్చి 7 సంవత్సరాలు మాత్రము అయినది. 7 సంవత్సరాలలో నిజంగా ప్రొహిబిషను successful అయినదా, లేదా అని చెప్పడానికి తగిన కాలం కాదని ఆ వ్యవధిలో చూచినట్లయితే పేదప్రజానీకానికి ఎంత లాభంకలిగినదనే దృష్ట్యా చూచి నిర్ణయించడం కోసము Planning Commission అన్ని రాష్ట్రాలకు ఒక ప్రశ్నావళి పంపినది అన్నిరాష్ట్రాలలోను Special Officers ను నియమించే ఏర్పాట్లుకూడా చేస్తున్నారు. ఇంత తొందర పడి మనం దీన్నిగురించి ఏదో ఒక నిర్ణయంచేసి ఆ నిర్ణయాన్ని అమలు పరచాలనడం బీదప్రజకు మంచిదికాదని మనవిచేస్తున్నాను. అయితే కొంతకాలం మేము తలపెట్టిన స్కీము పనిచేసినతరువాత దాని ఫలితాలు ఏవిధంగా వున్నాయో చూచి దేశవ్యాప్తంగా అమలు పరుస్తాం అని మనవిచేస్తున్నాను. ఏదైనా ఒకకమిటీని వేసినప్పుడు ఆకమిటీ సిఫార్సులన్నిటినీ యథాతథంగా ఆచరించడం ఏదేశములోగాని ఏపార్లమెంటరీ విధానంలోగాని లేదు. ఆసిఫార్సులు ఆచరణయోగ్యమైనా బీదల మంచిని దృష్టిలో నుంచుకొని అమలుచేయాల్సిన అవసరంవుంది. చేయవలసినవి ఈప్రభుత్వం చేస్తూనేవున్నది. ఈ మధ్య నల్లమందును అలవాటున్న వారికి ప్రతిదఫా permits renew చేయడం కష్టంగా వుంటుందని medical certificates అక్కరలేకుండా యివ్వవచ్చునని వుత్తర్వులు యిచ్చాం. కాని క్రొత్తగా అలవాటు చేసుకున్నవారికి medical certificate కావాలని అడిగాము తరువాత District Prohibition Officer, Collector లకు apply చేయనవసరం లేకుండా Tahsildar permit యివ్వవచ్చునని, ఉత్తర్వులిచ్చిన సంగతి మీకు తెలుసును. ఈవిధంగా చేయగల పనులు ప్రజలకు నష్టంలేకుండా, సరైన పద్ధతులలో యింతవరకు అమలుపరచడానికి ఏర్పాటుజేస్తున్నాం.

Constitutional విషయాలు ఏవో కొందరు మిత్రులు చెప్పారు. దానికి మేము చెప్పకలిగింది ఏమీలేదు. అయితే విజయనగరం రాజాగారు మాత్రం ఆంధ్రదేశంలో వుండికూడా ఇంగ్లీషులో బాగా మాట్లా

దారు, బాగుంది. ఒక level ను maintain జేశారు. సంతోషం. అయితే వారు మాట్లాడుతూ personalities లోకి వెళ్లడం సభా సాంప్రదాయంకాదని మొన్న చెప్పారు కాని వారుకూడా, అంతటివారుకూడా ఒకసారి మాత్రం exception పెట్టారని అనుమానం మా నాయకులు సంజీవరెడ్డిగారిని గురించి మాట్లాడుతూ ఏదో చెప్పారు ఢిల్లీకి వెళ్లి Pandit Nehru ను replace చేయడానికి వీలవుతుందేమోనని చెప్పారు సంతోషం. కాని నెహ్రూగారిని పండిట్ నెహ్రూ అని దేశదేశాల ఖండఖండాల మారుమ్రోగుతూవుంటె దానిని ఉచ్చరించడానికి అవగాహనలేక కాబోలు J. Nehru అని చెప్పారు. Nehru ను replace చేయడానికి సంజీవరెడ్డిగారు వెళ్లాలని దీవించారు. ఆదీవన మంచిదేనని మనవిచేస్తున్నాను.

సంజీవరెడ్డిగారిని గురించి మాట్లాడుతూ పండిట్ నెహ్రూను కూడ వారు replace చేయడానికి వీలు అవుతుందేమోనని అన్నారు జవహర్లాల్ నెహ్రూ అనకుండా జె నెహ్రూ అన్నారు. జె నెహ్రూ అంటె బహుశా వారి గౌరవము తగ్గిపోతుందను కొన్నారేమో కాని నా అనుభవాన్నిబట్టి చెప్పుచున్నాను. సంజీవరెడ్డిగారు ఇప్పుడు మనరాష్ట్రప్రభుత్వంలో పరిపాలనను నడిపిస్తున్న విధంగానే ఇదేదక్షతతో, కేంద్రప్రభుత్వముకూడ నడిపించగలిగితే ఆయన ఆస్థానాన్ని బంగారువస్తువుకు మణి అలంకరించినట్లుగా అలంకరించగలరని చెప్పుతున్నాను. మనం ఏమి చెప్పగలం. యువకులు, పెద్దలు ఏపదవికైనా ఏస్థానానికైనా వెళ్ళడానికి అవకాశ ముండవచ్చు. కనుక మనం ఆమాటను ఏనాటికైనా తీసివేయడానికి వీలులేదు. విజయనగరం రాజాగారు కూడ పెద్దపెద్ద స్థానాలకు వెళ్ళడం మంచిదే. అది మాకోరికకూడ అని చెప్పుతున్నాను. దాన్ని గురించి సందేహింప నక్కరలేదు.

తరువాత ఇంకొక సభ్యుడు Constitutional విషయంకూడ చెప్పారు. అసెంబ్లీలో pass చేసిన తీర్మానాన్ని అమలు పరచకపోతే, తప్పకుండా ప్రభుత్వము తప్పుకోవలసి యుంటుందని చెప్పారు. కాని వారుకూడ ఒకప్పుడు ఒకపార్టీకి, పార్టీనియమాలకు నిలబడినటువంటి వ్యక్తి, ఇప్పుడు కాదనుకోండి. వారు వారి పార్టీనుంచి తప్పుకొన్న తరువాత మన విశ్వనాథంగారు చేసిన విధంగా వారి పదవికి రాజీనామా

[Sri S.B.P. Pattabhirama Rao] [6th November 1954

నిచ్చి, మరల ఎన్నికకు నిలబడినట్లైతే, వారుచెప్పినది నేను సగౌరవంగా తీసుకొనే వాణ్ణి కాని, ఆయోగ్యత వారికిదక్క లేదు. ఆభాగ్యము నాకు అబ్బలేదు. కనుక నేను వారిమాటలను కేవలము రిక్తవాక్కుగానే తీసుకొన్నానని మనవిచేస్తున్నాను.

ఇంకొకరు మాట్లాడుతూ క్రిష్ణా, పెన్నారు ప్రాజెక్టును, వెనుకటి Cabinet వారు సిఫార్సు చేశారని అన్నారు. దాన్ని challenge చేయకపోతే, అది పొరపాటుగా ఉంటుంది. వారుచెప్పింది యథార్థంకాదని మాత్రం చెప్పాచున్నాను పోయిన ప్రభుత్వము అంటె ఐక్య మద్రాసు రాష్ట్రంలో ఉండినటువంటి మా ప్రభుత్వము ఎన్నడు క్రిష్ణా, పెన్నారు ప్రాజెక్టును support చేయలేదు. నందికొండ ప్రాజెక్టును support చేశాము ఈవిధంగా వారు విషయాలు తెలుసుకోకుండా చెప్పడం. ప్రజానీకాన్ని మోసపుచ్చడమే అవుతుందేమోనని సవినయంగా మనవిచేస్తున్నాను. ఇంతకంటె నేను చెప్పవలసిన విషయాలు ఏమిలేవు. మేము ఆంధ్రప్రజయొక్క మంచికోసం, వారి లాభంకోసమే, ఆలోచనచేసి ఈప్రభుత్వాన్ని నడిపిస్తున్నాము.

Sri K. Rajagopala Rao:—ఒక విషయం మనవిచేస్తాను.

The Hon. Sri S. B. P. Pattabhirama Rao:–నన్ను మాట్లాడనివ్వండి. మీరు తరువాత మాట్లాడవచ్చు. కనుక ఈ ప్రభుత్వం చేయగలిగిందంతా ప్రజానీకంయొక్క మంచినే దృష్టియందుంచుకొని చేస్తున్నదని మనవిచేస్తున్నాను. ఇది సభవారికి అంగీకారంగా ఉన్నప్పుడు తప్పకుండా అంగీకరించవలసిందని, అదికాదు అనిననాడు, తప్పకుండా వారి నిర్ణయానికి బద్ధుడుగా ఉంటానని మనవిచేస్తున్నాను.

Sri T. Lakshminarayana Reddi :—On a point of information Sir, తాటిచెట్లున్న ప్రాంతాలలోనే కల్లుగీతవారికి పరిశ్రమ కల్పిస్తాము. వారిని నిరుద్యోగం లేకుండ చేస్తామని అన్నారు. అయితే ఈతచెట్లున్న ప్రాంతాలలో వారికి ప్రభుత్వం ఏమి సహాయంచేస్తుందో తెలియచేస్తారా !

The Hon. Sri S. B. P. Pattabhiramarao.—తాటిచెట్లు ఉన్న చోట్ల అంటె ఈతచెట్లు కూడ అందులో కలసివస్తాయని వారు గుర్తించాలి అని మనవి చేస్తున్నాను.

Sri K. Rajagopala Rao:—పట్టాభిరామారావుగారుcomposite Stateలో ఉన్నప్పుడు ఆమంత్రివర్గము క్రిష్ణ పెన్నారు ప్రాజెక్టును support చేయలేదని అన్నారు అయితే ఆంధ్రదేశంలో ఈ ప్రాజెక్టువద్దని ఆందోళన జరుగుతున్నప్పుడు నందికొండ ప్రాజెక్టును గాని లేక మరొకదాన్ని గాని మంత్రివర్గం చేత సిఫార్సుచేయించారా? మంత్రివర్గం దేన్నైనా సిఫార్సు చేసిందా ?

The Hon. Sri S. B. P Pattabhirama Rao:—అసలుఆ ప్రశ్న రాలేదు. అప్పటి నా speeches చూచినట్లైతే ఆ విషయం మీకే తెలుస్తుంది వేరే చెప్పనక్కరలేదు ప్రభుత్వం ఏమిచేసింది clearగా చెప్పాను.

Sri M. Subba Reddi :— Prohibition policy ని ఇంకను అమలు జరపాలనే అభిప్రాయముతో ఉన్నారనుకుంటున్నాను. కాని ఆ చట్టాన్ని సవరించి దాన్ని కట్టుదిట్టంగా అమలుజరుపుతామని మాకు ఏమి హామీరాలేదు దీన్ని కట్టుదిట్టంగా చేయవలసి యుంటుందని మేము ఎన్నోమార్లు శాసనసభలో చెప్పాము ఇప్పటికైనా ప్రభుత్వము అటువంటి ప్రయత్నం చేస్తుందా

The Hon. Sri S. B. P. Pattabhirama Rao:—మానాయకులు అదంతా చెప్పుతారు ఇంకేదైనా ఉంటే అదంత మా నాయకులకు వదలిపెట్టాను.

(At this stage Mr. Speaker resumed the Chair)

Sri N. V. L. Narasimha Rao :—అధ్యక్షా, మళ్లీ question hour ప్రారంభించారు ఈ అయిదు నిమిషాలుకూడ అయిపోతుందేమో ననుకొంటాను. నాకు ఈ అవకాశము ఇచ్చినందుకు, ముందు అధ్యక్షులవారికి నా వందనాలు అర్పిస్తున్నాను. అయితే 5 నిమిషాలలోనే నేను ముగించవలసి యుంటుంది. కాని 2 నిమిషాలలోనే ముగిద్దామని ఆలోచిస్తున్నాను. ఈవిశ్వాసరాహిత్య తీర్మానం తీసుకు రావడానికి కారణమేమిటో ఆ తీర్మానాన్ని చదివినట్లైతే తెలుస్తుంది. దానిలోనే వ్రాశారు. సామాన్యంగా ఇటువంటి అవిశ్వాస తీర్మానాలలో కారణాలు వ్రాయరు. కాని దీనిలో ఒక ముఖ్య విశిష్టత ఉన్నది. ఈ సభవారు pass చేసినటువంటి ఒక తీర్మానాన్ని అమలులో

[Sri N. V. L. Narasimha Rao] [6th November 1954]

పెట్టలేదు. అది అమలులో పెట్టతగిందిగాని ఒక పాతకాగితంక్రింద జమ కట్ట కూడదని చెప్పడానికి ఈ తీర్మానం తీసుకురాబడింది తక్కిన విషయాలు సమస్యలు గురించి ఈ సందర్భంలో ఉద్రేకంగా ఉపన్యాసాలు ఇవ్వవలసిన అవసరం లేదు పంతులుగారన్నా, సంజీవరెడ్డి గారన్నా, ఈ మంత్రులంతా మణులే - బ్రహ్మాండమైన మణులు. ఇటువంటి మణులు దొరకరు కూడాను ముఖ్యంగా నాకు తెలిసినంత వరకు. అయితే ఇటువంటి బ్రహ్మాండమైనటువంటి ధర్మసంస్థాపనలు చేసేటటువంటి మహానుభావులు ఈచిన్నపని ఎందుకుచేయలేక పోయారా అనేదే చాలా విచారంగా ఉన్నది. సభలో ఆమోదింపబడినటువంటి తీర్మానం, అన్నిపార్టీల వారు అంగీకరించినటువంటిది దీనిమీద division కోరడానికి గవర్నమెంటు వారు భయపడ్డారు. అటువంటి తీర్మానాన్ని ఎందుచేత అమలులో పెట్టలేదు అని ఆలోచిస్తే నాకు రెండు విషయాలు తోచాయి. అవి బహుశా పొరపాటు కావచ్చు. ప్రారంభంలో దీనికి ప్రకాశంగారి Cabinet అని పేరు. ఇది ప్రకాశంగారి Cabinet గనుక మేమందరం వారికి సహాయం చేయడం జరిగింది. ఎందుకంటే, వారు బ్రహ్మాండమైన నాయకులు, మాకే ఒక్కరికే కాదు, ఆంధ్రదేశాని కంతటికి నాయకుడైనటువంటి ఉత్తమ పురుషుడు. అటువంటి వారిని రాష్ట్రపరిపాలన చేయడానికి, పిలచినపుడు మేమంతా సంతోషించాము, చాలా ఆనందపడ్డాము విశాఖపట్నం సమావేశంవరకు అట్లాగే జరిగిందని అనుకుంటాను. తరువాత ఏదో కొంత కథ అడ్డము తిరిగింది, కొంత కథ మారింది. ఇపుడున్న కాంగ్రెసు, అపుడున్న పాతకాంగ్రెస్ కాదు. ఇపుడున్న కాంగ్రెస్ ఇది సర్వదష్టమైనటువంటిది, నలుపు కాదు బాహుక్ కాంగ్రెస్ ఈ మద్యపాన నిషేధచట్టము తీసివేస్తే కాంగ్రెసువారు నాలుక పీక్కొంటామన్నారు. ఈసమస్యలో సంజీవరెడ్డిగారు ప్రకాశంపంతులుగారు కలిసిపోయారు. ఈసందర్భంలో సరా ఉపాయం suggest చేస్తే అదికూడ వారికి అందుబాటుకాలేదు. దానిమీద వొత్తడి ఎక్కువ అయింది. ఇపుడు దాన్ని అమలుపరచ లేనటువంటి పరిస్థితులేర్పడ్డాయి. అందుచేతనే మొన్న ఈ House యొక్క leadership ను సంపూర్ణంగా డిప్యూటీ చీఫ్‌మినిష్టరుగారికి సంక్రమింపచేశారు. ఇప్పుడు పంతులుగారు "నెపోలియన్ ఇన్ సెంట్ హెలీనా" గా ఉన్నారు. ఆయన నెపోలియనేకాని సెంట్ హెలీనాలో ఉన్నవాడు ఏమిచేయలేడు. రాహుగ్రస్త సూర్యునిలాగా ఉన్నారు. బోనులో సింహంలాగా వున్నారు.

పోనీ, సంజీవరెడ్డిగారేదైనా బ్రహ్మాండమైన నాయకుడా అంటె, నేను ఒప్పుకోను. మీకునాయకుడుకావచ్చు, మరొకరికికావచ్చు, leader గా కన్పడవచ్చును. అది సూక్ష్మదృష్టిలోనే. స్థూలంగా మరొకలాగున్నాను. ఆయన రామభద్రరాజుచేత ఓడింపబడినటువంటి కాంగ్రెసు నాయకుడు ఆయన రాజ్యం చేస్తున్నాడు. ఆ రాజ్యంలోనుంచి తొలగిపొమ్మంటు న్నాను పంతులుగారిని నేను

కాంగ్రెస్ ఈవేళ పుట్టింది కాదు, త్రేతాయుగంల్లో కాంగ్రెస్ పుంట్టిదా ? అని నాకు జ్ఞాపకం వస్తున్నది. పూర్వకాలంలో కంసుడు కాంగ్రెస్ అయివుంటాడు అని నా నమ్మకం. ఆయన దేవకిని జైల్లో పెట్టాడు. ఎందుకైనా మంచిదని అదే మోస్తరుగా ఈవేళ కాంగ్రెస్ రూపం ధరించినటువంటి ఈ కాబినెట్ యశోదాదేవిని జైల్లో పెట్టింది. దానినిగురించి ఇపుడు నేను విలాపం చేయుడానికి వచ్చాను. వారి ప్రెసిడెంట్ అయినటువంటి గోపాలరెడ్డిగారు దూరదృష్టి కలవారు. కాంగ్రెస్‌లో అవినీతి వచ్చింది కనుక ఆడవాళ్లు, రండరా, ఇహనుంచి మనం ఈసభ అంతా ఆడవాళ్లమయం చేద్దాము అన్నారు. దానికి నేనూ ఒప్పుకున్నాను. నేనుకూడా ఎవరినో చూస్తున్నాను, ఏ మనుమ రాలునో ఒక ఆవిడను మెంబర్‌గా ఏర్పాటు చేద్దామని. ఆరోజు వచ్చె ట్లయితే మీమగవాళ్లందరినీ జైళ్లలో పెడుతుంది ఆవిడవచ్చి. బ్రహ్మాండ మైన స్కీము ఒకటి వెంకటయ్యగారు చెప్పారు. అది తాజ్‌మహల్‌లాగా కన్పించింది నాకు. చూడడానికి బ్రహ్మానందమే కాని అనుభవించడానికి లేదు, దానిని ఇంప్లిమెంట్ చేసినంతమాత్రాన ప్రొహిబిషన్‌కు ఎమైనా అనాచారము వస్తుందనికాని, ఆచారం పోతుందని కాని ఇందులోలేదు. ఇప్పుడైనను ఏమీ మిగిలిపోలేదు. పంతులుగారిని నేను బ్రతిమాలు తున్నాను, 'assert చేసుకోండి మీరు' అని. ఇది నేను కాంగ్రెస్ కాబినెట్ కాదు, ప్రకాశం కాబినెట్, అని చెప్పండి. చెప్పి వాళ్లందరినీ విడుదలచేస్తామని చెప్పండి. నేను అమలుచేయుడానికి సిద్ధంగా ఉన్నానని చెప్పండి. చెప్పేటట్లయితే ఈతీర్మానంయొక్క substance పోతుంది, సారాంశము పోతుంది, అర్థం పోతుంది. అప్పుడు మమ్మల్ని, ఇటువైపు

ఉన్నటువంటివారిని అందరినీ disarm చేసినవారవుతారు. అందుచేత నేను వారికి సాష్టాంగ నమస్కారంచేసి మనవిచేసేది ఏమిటంటే 'మీరు అవస్థలో పడవద్దు, మమ్మల్ని అవస్థలో పెట్టవదు.' మీరు నిజంగా ప్రకాశ జ్వాల చూపించండి, ఈ ఆంధ్రదేశానికి. వాళ్లను విముక్తి చేయండి. ఆడవాళ్లను జైల్లో పెట్టడం ఇప్పటినుండి ప్రారంభిస్తే, జైలుకు పోయి రేపు రాజ్యం చేయడానికి కూడా సిద్ధమవుతారని మీరు చూస్తున్నారో లేదో నాకు తెలియదు ముందే ట్రైనింగ్ యిస్తున్నారేమో కాని మీ గవర్నమెంట్‌లో స్త్రీజాతిని తీసుకువెళ్లి జైల్లో పెట్టడమనేది చాలా పౌరుషహీనము అందుచేతను తమరు ఇపుడు ఈరోజునే చెప్పండి. 'పిల్లందర్నీ వదలివేశానని, నేను ఈకమిటీ రిపోర్టును adopt చేస్తున్నాను' అని శెలవిచ్చినట్లయితే మేమందరము కృతార్థుల మౌతామని మనవిచేస్తున్నాను.

Sri N. V. Rama Rao:—అధ్యక్షా, ప్రస్తుతం వున్నటువంటి ఆంధ్ర ప్రభుత్వం మీద మా నాయకులు శ్రీ గౌతు లచ్చన్నగారు విశ్వాస రాహిత్య తీర్మానము ఇక్కడ ప్రతిపాదించినట్టి పరిస్థితులు, దానిని మేమంతా సపోర్ట్ చేసే పరిస్థితులు కల్గడానికి నేను హృదయపూర్వకంగా చాలా విచారిస్తున్నాను. ఎందువలనంటే, నిన్ననే మన గోపాలకృష్ణయ్యగారు అన్నారు. మీరు రాజగోపాలాచారిగారి గవర్నమెంటును సపోర్ట్ చేశారని. నిజమే. దానిని సపోర్ట్‌చేశామని చెప్పడానికి నేనేమీ సిగ్గుపడ్డం లేదు మేము చేసినది మహా పాపమో, మహాతపో, లేకపోతే అది రైటో, నిజంగా చెప్పుకుంటే, నిజంగా చేసింది పాపం అయితే పోతుంతని నేను ఒప్పుకుంటున్నాను. రాజగోపాలాచారిగారిని మేము సపోర్ట్‌చేసిన మాటా వాస్తవమే. మేము అలాగ సపోర్ట్‌చేసినది కొద్ది రోజులేకాదు. ఆయన ప్రభుత్వం ఉన్నంతకాలం కూడా రాజగోపాలాచారిని సపోర్ట్‌చేసిన మాటనిజమే. కాని, అటు రాజగోపాలాచారిని సపోర్ట్‌చేయడమేకాకుండా ఆయన కాన్ఫిడెన్స్ మోషన్‌కు అనుకూలముగాకూడా ఓటు చేసినటువంటి కె. ఎల్. పి. వాళ్ళము మేము. ఆ పరిస్థితులలో ప్రకాశంగారు, అందులో ముఖ్యంగా ఆంధ్రదేశం అంత

టికి పెద్ద ఆయన, మొదటినుంచి త్యాగాలు చేసిన ఆంధ్రకేసరి అనే ఆయన ప్రధానమంత్రిగా వున్నప్పుడు, అందులో వీరు అంతా మంత్రులుగా వున్నప్పుడు ఈ ప్రభుత్వానికి మేము ఈ no-confidence motion తీసుకువచ్చి ఈ విధంగా చర్చించవలసిన పరిస్థితి ఏర్పడినందుకు కారణం ఏమిటో మీరు తెలుసుకొనగోరుతాను. రాజగోపాలాచారి మొక్క ఆ సంవత్సరమున్నర కాలంలో కూడా మాకు ఎటువంటి పదవులుకూడా రాలేదు. మేము ఏవిధమైనటువంటి మంత్రి పదవులు లేకుండానే అక్కడ రాజగోపాలాచారి గవర్నమెంటును సపోర్ట్ చేశాము. ఒకకంటూ కూడా మేము వున్నంతకాలం, దానికి కారణం కాంగ్రెస్ పార్టీ నాయకుడైనటువంటి రాజగోపాలాచారిగారి కార్యదక్షత, రాజకీయ నేర్పరితనం, కారణం అని నేను మనవిచేస్తున్నాను. ఇప్పుడు ఈపరిస్థితులు కల్గడానికి ఇప్పుడు పరిపాలిస్తున్నటువంటి ప్రభుత్వపార్టీ నాయకుడైనటువంటి సంజీవరెడ్డిగారికి కార్యదక్షత లేకపోవడమో, చేతకానితనమో, మరి దురహంకార పూరితమైనటువంటి అసమర్థతో, కారణం అనుకొంటున్నాము. హృదయపూర్వకంగా మరొక ఉద్దేశ్యంతో ఈ విధంగా అనడంలేదు. మేము మరొకవిధంగా ఇదేమి జేయడంలేదు. హృదయపూర్వకంగా చాల విచారిస్తున్నాము ఎందుచేతనంటే గత జనరల్ ఎన్నికలు అయిన తరువాత కాంగ్రెస్ ఏ పరిస్థితులలో వుందో మీకు తెలుసు. ఎవరిని ఛీఫ్ మినిష్టరుగా చేయాలో మీకే అర్థంకాలేదు. అసలు ఈరాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వంఏర్పడుతుందా? లేదా? అనిమీరుఅయోమయావస్థలో ఉన్నారు ఆ పరిస్థితిలో సంజీవరెడ్డిగారుకూడా స్టేట్‌మెంట్ యిచ్చారు. మేము గవర్నమెంట్‌ను చేయదలచుకోలేదు. ఎవరైనా ఏర్పాటు చేస్తే మేము చూస్తాము అని అప్పుడప్పుడు అన్నారు. అటువంటి పరిస్థితిలో నాయకుడు దొరకని మీరు రాజగోపాలాచారిని అర్థించవలసి వచ్చింది. ఆలాంటి టైమ్‌లో మన ప్రకాశం పంతులుగారు ఇప్పుడు ఛీఫ్ మినిష్టరుగా వున్న ప్రకాశంపంతులుగారు యునైటెడ్ డెమోక్రెటిక్ ఫ్రంట్‌ను ఏర్పాటుచేశారు. ఆ ఫ్రంట్‌కి ఎంత సంఖ్య వుందో తెలుసును. మీకు 165 మంది సభ్యులు అక్కడ చేరారు. ఆ పరిస్థితులలో నిజంగా వారు clear majority చూపించుచున్నట్లయితే మేము సహాయంచేస్తే 180 మంది

[Sri N. V. Rama Rao] [6th November 1954

అయేవారు. అ రోజుననే ప్రకాశంగారు చీఫ్ మినిష్టర్ అయే వారు. 180 మంది చూపించినట్లయితే తప్పకుండా గవర్నర్‌గారు ప్రకాశం గారిని పిలువ వలసి వచ్చేది ఆ situation ను తప్పించింది మా నాయకుడు రంగాగారే మీకు నేనొకటిపనవిచేస్తాను. ఈ రోజుల్లో సౌతు ఇండియాలో కాని, యావదాంధ్ర దేశంలో కాని కాంగ్రెస్ జండా ఎగురుతోందంటే దానికి రంగాగారూ, మేమూ కారణం. మేము తప్పచేయవచ్చును మహాపాపం చేయవచ్చును నేను ఈ వేళ మీకు మనవిచేసేదేమిటంటే ఆ పరిస్థితిలో ఆ విధంగా తీసుకురావడానికి రంగాగారే కారకుడు. ఆ రోజునమేము ప్రకాశం పంతులుగారి నాయకత్వం క్రింద clear majority చూపించి వున్నట్లయితే ఆ ప్రకాశంగారు చీఫ్ మినిష్టరు అయ్యేవారు. మీరు ఫుల్లారెడ్డిగార్ని ఛాలంజి చేశారే మొన్న. ఆ ఫుల్లారెడ్డిగారు ఆ మంత్రివర్గంలో మినిష్టరుగా వుండేవాడు మిమ్మల్ని చిత్తుచేసిన నాగిరెడ్డిగారు అందులో వుండే వారు. మేము అంతా మినిష్టర్లుగా వుండేవాళ్ళం, మాతిమ్మారెడ్డిగారుకూడా అందులో మినిష్టరుగా వుండే వాడు. ఆయనకు మినిష్టరే కావలసి వచ్చింది కనుక మీలోకి వచ్చాడు. ఆయనకు అపుడు మినిష్టరు వచ్చేది కనుక అందులో వుండనే వుండును. మాకు సిద్ధాంతాల్లో తేడావచ్చి కాదు, మినిష్టరు కోసమేమీలోకివచ్చారు. అందువల్ల నేనుమనవిచేసేది. (Interruption)

The Hon. Sri P. Thimma Reddi:—జవాబు చెప్పవలసివుంది సభ్యులేదో మాట్లాడుతున్నారు మాట్లాడనీయమని మామూలుగా కూర్చుంటున్నాము. వారేమి మాట్లాడినా, (Interruption)

Sri N. V. Rama Rao :—నేను మాట్లాడిన మాటల్లో అసందర్భాలు లేవు. అసభ్యాలులేవు. అన్నీకూడా ... ... (Interruption)

The Hon. Sri P. Thimma Reddi:— కాబట్టే నేను కూడా ఊరికేనే కూర్చోవడం, మీరు మాట్లాడుతున్నారు. మాట్లాడే మాటలు సభకు మెప్పుగా ఉండేటట్లు మాట్లాడమని మనవి చెప్పిచేస్తున్నాను.

Sri N. V. Rama Rao :— మీకు కష్టంగావుంటే మీ పేరు ఉచ్చరించడం మానేస్తాను, క్షమించండి,

The Hon. Sri P. Thimma Reddi:—సభకు ఏమీ కష్టం లేదు. అబద్ధాలు చెప్పవద్దని, అసలు అన్నీ సరిగా నడిచి వుండేట్లు వుంటే ఆ రాజగోపాలాచారిగారి గవర్నమెంటులోనే నేను మంత్రిగా వుండేవాణ్ణి. మంత్రిపదవి కావాలంటే అప్పుడే మంత్రిగా వుండేవాణ్ణి అది అంతా మన వుద్యమే.

Sri N. V. Rama Rao :—ఆ ప్రకాశంగారు కమ్యూనిస్టులతో యేకమైపోయారని మానాయకులు రంగాగారు, కమ్యూనిస్టులంటే వున్న ద్వేషంవల్లనో మొత్తంమీద ఆసిద్ధాంతం వారికి నచ్చకనో, "మొత్తానికి ప్రజాస్వామిక పక్షాలన్నీ కలవాలి తప్ప, కమ్యూనిస్టులతో కలసిన ప్రకాశంగారిని నేను సపోర్ట్ చేయనని" వారు అనడంవల్ల మేము రాజగోపాలాచారిని తప్పనిసరిగా అపుడు సపోర్టు చేయవలసివచ్చింది. దానికి తగినట్లుగా రాజగోపాలాచారిగారు నడచుకొన్నారు. మొట్టమొదటగా రంగాగారు ఒక షరతుకూడా పెట్టారు.

Mr. Speaker:—All that is not releavent to the question on hand.

Sri N. V. Rama Rao :—మా no-confidence motion ను గురించేనండీ.

Mr. Speaker:—ఏమీ సంబంధం లేదు. చాలా అప్రస్తుతం.

Sri N. V. Rama Rao :— సరే, రాజగోపాలాచారిగారు కంట్రోల్స్ తీయించేశారు. మేము దేనికైతే వ్యతిరేకంగా ఉన్నామో ఆ సర్‌ఛార్జ్ ... ...

Sri G. Latchanna :—Point of order Sir, no - confidence motion మీద ... ...

Sri N. V. Rama Rao :—అయ్యా, policy నచ్చకే బయటికి పోయాం అని చెప్పడానికే నేను ఇలా మాట్లాడుతున్నాను. ఆవైపున కూర్చోవాలనే మాకు మొదటినుంచీ ఉందని ప్రపంచానికి తెలుసు. ఈ వైపుకు బలవంతంగా నెట్టివేయబడ్డాం అని చెప్పడానికి, ఈ విచారకర పరిస్థితి తెలపడానికే చెప్పుతున్నాను. అది దేశానికి మంచిది. కాంగ్రెస్ సభ్యులు అంతా బాగా

[Sri N. V. Rama Rao] [6th November 1954

ఆలోచించండి నేను దేశక్షేమంకోసం అని ఇవన్నీ చెపుతున్నాను. కాబట్టి తమరు కొంచెం time కూడా ఇచ్చి సావధానంగా మాట్లాడనివ్వాలని కోరుతున్నాను. అప్పుడు రాజగోపాలాచారి ప్రభుత్వాన్ని బలపరిచాం.

సరే support చేశాం అనుకోండి పొట్టి శ్రీరాములుగారు చచ్చిపోవడంవల్ల ఆంధ్రరాష్ట్రం రావడం, అందువల్ల ఆంధ్రదేశంలో వాంఛూగారు విచారణకు రావడం ఇవన్నీ ఒకందుకు చెప్పవలసి వస్తున్నది ఆ పరిస్థితులలో Congress sub-committee ఏమి రిపోర్టు ఇచ్చింది ? President's rule ఉండాలి, తరువాత ఎన్నికలు జరపాలని చెప్పారు మేము ప్రజాస్వామిక పక్షాలు అన్నిటికీ సహాకరిస్తాం. మేము కూడా Congress తో సహాకరిస్తాం. అందువల్ల President's rule వద్దనీ, ప్రజా ప్రభుత్వం ఏర్పాటుచేయాలనీ అన్నాం. అటువంటి పరిస్థితిలో సంజీవరెడ్డిగారు నాయకుడు అయిన తరవాతకూడా unconditional గా వారి నాయకత్వాన్ని అంగీకరించి కాంగ్రెస్ పార్టీ సహాయసభ్యులుగా చేరాం. తరవాత అక్టోబరు 1 వ తేదీన వచ్చిన ఆంధ్రరాష్ట్ర మంత్రివర్గంలో మమ్మల్ని దూరంగా పెట్టినమాట వాస్తవం తరవాత లచ్చన్నగారికి మంత్రిపదవి ఇవ్వక తప్పిందికాదు. బలంఉండదని ఇచ్చినమాట వాస్తవమే. కాని లచ్చన్నగారు resign చేయవలసిన పరిస్థితులుకూడా కల్పించారు. ఎందుకు కల్పించారంటే గుంటూరుకు ఓటు ఇస్తావా లేక Cabinet decision ప్రకారం మాకు ఓటుఇస్తావా అని అడగడంవల్ల ఆయన Cabinet కి ఓటుచేయనని చెప్పారు. ప్రజాభిప్రాయం సమంగాను లేక ఒకటి రెండు ఓట్లు హెచ్చుతగ్గుగానో ఉన్నప్పుడు Cabinet decision చేయకుండా ఎవరిష్టం వచ్చినట్లు వారు ఓటు చేయడానికి అవకాశం యిస్తే లచ్చన్నగారు resign చేయవలసిన అవసరం లేకపోయేది. పట్టుదలే ప్రధానంగా చూచుకొన్నారే తప్ప, సామరస్యంగా పోవాలి అనేదృష్టికి రాలేదు. ప్రతివిషయములో అందరితోటి సంప్రదించి ఏవిధంగా చేసుకొందాం అని ఆలోచించి సహాకారం తీసుకుంటే ఈ ప్రభుత్వం సుస్థిరంగా ఉండును. ఈ పరిస్థితులు ఇప్పుడు రావు. ప్రతి సమావేశంలో కూడా ఒకటి రెండు ఓట్ల తేడాతో ప్రభుత్వం ఉంటుందా పోతుందా అనే పరిస్థితికి తీసుకువచ్చారు. ప్రభుత్వం సుస్థిరంగా ఉండే

ప్రయత్నం సంజీవరెడ్డిగారు ఎప్పుడూ చేయలేదు అప్రయత్నమే లేదు. అందుచేత వారి ప్రయత్నానికి అసంతృప్తి చెందే... ...

Sri K. Varadachari:—Point of order, Sir ఇప్పుడు ఆ గుంటూరు, గింటూరు కేపిటల్ వ్యవహారం అంతా అయిపోయిందికదా, లచ్చన్నగారు మంత్రిపదవి యిప్పుడు స్వీకరిస్తారా?

Sri N. V. Rama Rao:—తరువాత మాట్లాడుదాం. నేనుమరొక ఉద్దేశంతో మాట్లాడ్డంలేదు. సామరస్యంకోసం మాట్లాడుతున్నాను. లచ్చన్నగారు మంత్రిపదవి స్వీకరించ వలసివస్తే తప్పకుండా స్వీకరిస్తారు. రామారావుగారు స్వీకరిస్తారు, ఇంకొకరు స్వీకరిస్తారు అవకాశం కలిగితే స్వీకరించడానికి అభ్యంతరం లేదు. మంత్రిపదవి స్వీకరిస్తారు. అవసరం అయితేసంజీవరెడ్డిగారు Deputy Chief Minister నుంచి Chief Minister కూడా అవవచ్చు. ఎవరెవరికి ఏ ఏ అవకాశా లుంటాయో యిప్పుడు చెప్పడం కష్టం. మొదటనుంచీ మంత్రివర్గం ఉండాలని నేను ఏ విధంగా చెపుతున్నానో మీకందరకూ తెలుసు.

Mr. Speaker:—I don't allow you to speak on this point. If you have any other point, speak on it, otherwise take your seat.

Sri N. V. Rama Rao:— నేను సామరస్యంకోసం చెపుతూంటే allow జేయడంలేదు అనుకోండి (శ్రీ) రామమూర్తికమిటి సిఫార్సులను ఈ Assembly pass చేసింది. ఆ సిఫార్సులను నిజంగా అమలుచేయడం ప్రభుత్వానికి ఇష్టంలేకపోతే ఇప్పుడు వెంకటయ్యగారి scheme ఉంది, ఆ scheme మంచిది కాదని అనడానికి నాకు శక్తిలేదు, ఆ scheme మంచిది అయివుండవచ్చు, ఆవిధమైన scheme అమలు జరప వచ్చునుగదా! కమిటీ సిఫార్సులను అమలుజరిపిన ఈ scheme ను కూడా అమలు జరపవచ్చు. ఆ scheme అమలుజరపాలంటే ఈ సత్యాగ్రహం చేయిస్తున్న నాయకులను ముందుగా పిలచి, అటు నాగిరెడ్డి గారిని, ఇటు ప్రజాసోషలిష్టు పార్టీ నాయకుడు రాజుగారిని, లచ్చన్నగారిని పిలచి ఏమయ్యా మీరు ఇట్లా pass చేశారు, మేము ఇట్లా ఒక scheme పెట్టతలుచుకున్నాం. మేము ఈ విధంగా చేయడంవల్ల వీళ్ళందరికి పనికల్పిస్తాం అని సామరస్యంగా ఒక understanding కు వస్తే ఈ విశ్వాసరాహిత్య తీర్మానం

ఇప్పుడు ఇక్కడకు వచ్చి ఉండేదికాదు అని మనవిచేస్తున్నాను రామమూర్తి కమిటీ సిఫార్సులను ఇలా pass చేశారు. పరిస్థితులు ఇలా ఉన్నాయి. కాబట్టి మీరు reconsider చేయవలసిందని కోరితే అది ఏమి చేసేవారో తెలియదు ఎంతసేపు అహంకారం, వాళ్ళను అరెస్టు చేయిస్తాను, వెలివేస్తాను, ఇలాటిమాటలతో ఉండడంవల్ల ఎవరైనాసరే ఆత్మగౌరవానికి దెబ్బతగిలితే ప్రభుత్వంలేదు, ఏమీలేదు, తరువాత ఏమైపోయినాసరే, అనేస్థితిలోకిమనుష్యులువస్తారు. కనుక మనంమాట్లాడే మాటలలో కొంచెం ఎదరివాళ్ళకు దెబ్బ లేకుండా, అందులోను ప్రభుత్వంలోఉన్నవారు బాగాజాగ్రత్తగామాట్లాడాలని కోరుతున్నాను.

Mr. Speaker :—It is not relevent.

Sri N. V. Rama Rao :—లచ్చన్నగారొక్కరే మా పార్టీ తరఫున మాట్లాడారు. ఇంకొక 5 నిమిషాల time ఇవ్వండి. ఇంకెవరూ మాట్లాడతలచుకోలేదు. సంజీవరెడ్డిగారికికూడా ఇమ్మని చెపుతున్నాను వారికేమీ అభ్యంతరం లేదని చెపుతున్నారు కాబట్టి.

Mr. Speaker :—వారి సిఫారసు ఇక్కడ పనిచేయదు.

Sri N. V. Rama Rao :—నేను ప్రతిపక్షంలోనివాడిని కాబట్టి నేను మాట్లాడే మాటలు వారికి అడ్డుగా ఉంటే నేను చెప్పడం మానేస్తాను. కూర్చుంటాను చెప్పమని మీరంతా కోరినట్లయితే అధ్యక్షుని అనుమతి ఇమ్మని కోరుతున్నాను.

అందుచేత ప్రకాశంపంతులుగారి గురించి మాకు గౌరవం లేనట్లు, అదంతా వారే కనిపెట్టినట్లు మన మేడూరి నాగేశ్వరరావుగారు చెపుతున్నారు. నిజమే. ప్రకాశం ఆంధ్రకేసరి. వారు గుండె ఇచ్చినమాట వాస్తవం అయితే నేను మనవిచేసేది ఏమంటే ప్రకాశంగారు కాంగ్రెస్‌పార్టీలో ఉండగా 1947 లో మీరంతా చేసిన పనిఏమిటి ? మిమ్మల్ని కొంచెం గౌరవంగా నెట్టాడనే దృష్టితో నేకదా ఆపరిస్థితులలో అప్పుడు ప్రకాశం పంతులుగారిమీద no-confidence motion తెచ్చిన దానిమీద ఈ నాగేశ్వరరావుగారు కూడా సంతకం చేశారు. ఈ సంజీవ రెడ్డిగారు సంతకంచేశారు. అప్పుడు ఈపౌగత్త ఏమయ్యిందో నాకు అర్థం కావడంలేదు. మేముఇంకో పార్టీలో ఉండి, పరిస్థితులు ఈవిధంగా ఉండ [illegible] no-confidence motion పెట్టింది ప్రకాశంగారిమీద గౌరవం

లేదనికాదు. మన నరసింహారావుగారు ప్రకాశంగారు బోనులో కేసరి అన్నారు. ఆపరిస్థితి రావడంవల్ల, assert చేసుకోపోవడంవల్ల ఈ తీర్మానం రావలసివచ్చింది. నిజంగా ప్రకాశంగారికి, విశ్వనాథంగారికి ఇది రద్దు చేయాలనేఉంది కాని వారు చేయలేక పోతున్నారు. సంజీవరెడ్డిగారికి, పట్టాభిరామారావుగారికి కూడా ఉంటే ఉండవచ్చు, కాని పైవారినుంచి ఏదో వచ్చింది. దానికి కట్టుబడి ఈ విధంగా చేస్తున్నారంటే, దానిని ఏదో సర్దుబాటు చేసుకొని, reconsider చేయుమంటే ఏమి జరుగునో. మాటలవల్ల ఈపరిస్థితికి వచ్చిందని మనవి చేస్తున్నాను తరువాత ఏ పరిస్థితులలోనైనా కమ్యూనిష్టులతో కలవకూడదన్న మీరు, ప్రజాసోషలిష్టు పార్టీ వారు కలసి ఓటుచేస్తారా అంటున్నారు. పరిస్థితులు ఆవిధంగా వచ్చినప్పుడు నిజంగా ఓటుచేయువలసి వస్తుందేమో? ఎందుచేతనంటే ఆ పరిస్థితులకు తీసుకు వచ్చింది మేముగాని మీరుకాదు. ఎందుచేతనంటే హిట్లరు, ముసోలినీల దారుణాలవల్ల రష్యా, అమెరికా, ఇంగ్లండు మొదలైన మూడు భిన్నాభిప్రాయలుగల దేశాలుకలసి హిట్లరును ఓడించవలసి వచ్చింది మొదట హిట్లరు ఎక్కువ విజయాలు సాధించినా, కడకు చావుదెబ్బలు తిన్నాడు ఇప్పుడు ఈ విశ్వాసరాహిత్య తీర్మానం నెగ్గచ్చు, ఓడచ్చు. కాని కడకు ఎప్పటికో ఒకప్పటికి గూబ గుయ్యిమనేలాగ తగిలేమాట వాస్తవం, మీరు ఈవిధంగా పరిస్థితులు సర్దుబాటు చేసుకోకపోతే అంటున్నాను. అందుచేత సామరస్యం లేకపోతే ఎప్పుడో ఒకప్పుడు ప్రతివాడూ దెబ్బతింటాడు.

The Hon. Sri T. Viswanatham:— అధ్యక్షా, చాలామంది స్నేహితులు అనేక దృక్పథాలతో మాట్లాడారు. ఈతీర్మానమును move చేసినటువంటివారు చెప్పింది అందరికీ తెలిసింది అయినా మరొకమారు ఆతీర్మానమును చదువు చున్నాను.

"That this Assembly expresses it want of confidence in the ministry, for they have failed to respect and implement the recommendations of the Ramamurthy Committee as decided by the Assembly on the 27th May 1954".

ఈ no-confidence అన్నది దానంతట అది no-confidence కాదు. ఒక కారణంచేత confidence లేదు, ఆ కారణం లేకపోతే confidence వున్నది అని అందులో సంపూర్ణంగా వున్నది. అందు

చేతనే మొదట్లో అనేకమైన no-confidence motions వచ్చినప్పుడు అందులో యేది సభముందు పెట్టటం జరగలేదు. మొత్తంపైన ఈ తీర్మానాన్ని ఇప్పుడు పెట్టటం జరిగింది. ప్రజాస్వామిక సాంప్రదాయాన్ని ప్రభుత్వం పాటించలేదు అంటున్నారు. ప్రజాస్వామిక సాంప్రదాయాన్ని Assembly లోకి వచ్చినతరువాత ప్రతివారు పాటించవలసినదే. పాటించమనే యిప్పుడు యీ తీర్మానాన్ని ప్రతిపాదించినవారిని కోరుతున్నాను. అయితే ప్రజాస్వామిక సాంప్రదాయాన్నికూడా మనం కొంచెం ఆలోచించాలి. వారు చెప్పేది Assembly లో pass అయినటువంటి తీర్మానమును మీరు implement చేయలేదు అని. Assembly లో తీర్మానము pass అయినతరువాత కొంతకాలం అయినది దీనిని implement చేస్తారా? లేదా? అన్నేప్రశ్న ఆలాగున వుంటూండగా మనం కలుసుకొన్నాం. Implement చేయలేదు కాబట్టి, "want of confidence" అని అన్నారు. సరే, దానిని ఆలాగున అట్టేపెట్టండి.

ఆ సాంప్రదాయాన్నే మిమ్ములనుకూడ పాటించమంటున్నాను. కొంచెం దీనిని నిష్పక్షపాతంగా ఆలోచించండి. ఈ తీర్మానము యిప్పుడు వున్నదా? లేదా? అన్నదే ప్రశ్న. ఆ తీర్మానమును మొన్న రెండు, మూడు రోజులక్రితం చూపించారు. ఒకటి మీరు జాగ్రత్తగా ఆలోచించండి. Governor's Address ను అభినందిస్తూ ఇచ్చిన తీర్మానము pass అయినదంటే, Government debate చేసినటువంటి policies ను యీ Assembly ఆమోదించినదని దాని అర్థం. అది యెప్పుడైతే ఆమోదించబడినదో ఆ సాంప్రదాయాన్ని అంటే, తిరిగి ఆ తీర్మానంయొక్క సాంప్రదాయాన్నే మనం అవలంబించాలిగాని, యెక్కడో పాతవి తీసుకురావడానికి అవకాశములేదు. పాతవి అన్నీ తీసుకొని, వాటిపై చర్చచేసి, సింహావలోకనముచేసి దీని విషయం యేమిటి అని చెప్పి అడగడానికే Governer's Address వచ్చింది. (Interruption) నేను చెప్పిన తరువాత దానిని కాదంటే చెపుతాను. మీరు చాలా సరసంగా అడుగుతారుగా; నేను చెప్పేది కాస్తవినండి. నేను లచ్చన్నగారికి దగ్గరివాడినికాని, దూరంవాడినికాను. కావలసినంత [illegible] నేను యేవ్యక్తిమీద చెప్పను. ఏవ్యక్తిని దూషించ [illegible] ఇది యేవ్యక్తికి సంబంధించినదికాదు. కొంతమంది [illegible] చెప్పారు, వారందరికికూడా ధన్యవాదాలు.

ఇది మిత్రులతో కాని, శత్రువులతో కాని సంబంధించినది కాదు. కేవలమూ ప్రజాస్వామిక సాంప్రదాయముమీద వున్నటువంటి తీర్మానము అని చెప్పారు; మిగిలిన కారణాలు కొన్ని చెపుతున్నప్పటికీ, మొత్తంమీద పల్లవిమాత్రం ప్రజాస్వామిక సాంప్రదాయం. కాబట్టి, చరణాలన్నీ వదలుకొని, పల్లవి మీదనే యిప్పుడు మన ప్రసంగం వుంచుకొన్నట్లయితే తెలుస్తుంది. ఏమని? ఈ ప్రజాస్వామిక సాంప్రదాయం అనేది వున్నటువంటి తీర్మానాన్ని ప్రభుత్వంవారు అమలుజరపటంలేదు అని దానికే ఒక అవకాశంవచ్చింది దీనిని ప్రభుత్వం వారు అమలుపరుస్తారా? లేదా? అని అడుగడానికి అవకాశమును గవర్నరుగారు యిచ్చినటువంటి Address పైన చర్చసందర్భంలో వచ్చింది.

(At this stage the Deputy Speaker occupied the Chair.)

Sri G. Latchanna:—Point of order Sir. ఇప్పుడు గౌరవ మంత్రిగారు చెప్పుతున్నటువంటి సమస్యగూర్చి యీ తీర్మానమును ప్రవేశపెట్టిన సందర్భములో point of order ను శ్రీ లక్ష్మీనరసింహం దొరగారు తేవటం, దానిమీద ruling యివ్వటం జరిగిన పిమ్మట తిరిగి ఆ subject మీదే చర్చించడానికి అవకాశము వున్నదా? అనే విషయం మనవిచేస్తున్నాను.

The Hon. Sri T. Viswanatham:—ఇప్పుడు క్రొత్తపరిస్థితులు యేర్పడినాయని మనవి చేస్తున్నాను. ఎందుచేతనంటే, నేను ఆవిషయం మీద చర్చచేయలేదు. నేను Chairman గారికి explanation చెప్పుకొంటున్నాను. నేను ఆ ruling మీద చర్చచేయుటంలేదు.

Sri G. Latchanna:—ఆ విషయం చర్చలో వున్నదా? అని నామనవి. ఆ విషయమై Chair ను నేను అడుగుతున్నాను.

The Hon. Sri T. Viswanatham:—కొంచెము cross table talk మానివేస్తే మంచిది. నేను మాటకు మాట యెట్లా చెప్పగలనండి. నాకు కొంచెము వయస్సు వచ్చేసింది. అయిపోయినటువంటి దానిమీద ruling విషయమై నేను మాట్లాడటంలేదు. నిన్నటిరోజున జరిగిన విషయం యిక్కడ ప్రసక్తిలోకి వచ్చింది. Government చేసిన policies అన్నీ ఆ Address లోనే వున్నవి. అందులో వున్న ముఖ్యవిషయాలన్నికూడా కొంతమంది సక్రమంగా ఉన్నాయన్నారు. కొంతమంది

సరిగా లేదని చెప్పి తరువాత సవరణలరూపంగా పెట్టారు. ఆ సవరణల మీద రెండుమార్లుగాదు, మూడుమార్లు వోటింగు చేశారు. మూడు నాలుగు పర్యాయములు voice vote తో తీసుకొన్నారు. పెట్టినటువంటి సవరణలు యావత్తూ పోయి, Governer's Address కు "thanks giving motion" ను ఆమోదించాము. సభాసాంప్రదాయాన్ని మన్నిం చండి అని నేను మనవిచేస్తున్నాను. ఆ వీగిపోయిన amendments లో ఈవిధంగా ఉన్నది.

"The failure of the Government to implement Ramamurthy Committee's recommondations on Prohibition approved by this House".

Sri Pillalamarri Venkateswarlu :—On a point of order, Sir, ఇదిగో, యిప్పుడు వారు సవరణలనేమో చదివారు. (ఆసవరణల copy యిట్లాయివ్వండి. మీ copy చదివిచూపిస్తూన్నాను.) ఇప్పుడు విశ్వ నాథంగారు చెప్పిన దేమిటంటే, దీనిలో శ్రీ పద్మనాభరాజుగారి సవ రణలో యేమిటి వున్నది ?

"The failure of the Government to indicate clearly the policy in regard to etc. etc." అని ఒక 5, 6, 7, 8 వ్రాసుకు వచ్చారు. దాంట్లో యిది ఒకభాగం. దానిని చదివి అంతా యిదేనని చెప్తున్నారు. వారు చదివేటప్పుడు యీసవరణ అంతా చదివి వుండ వలసింది. ఆలాగున చదువకుండా పార్టు చదివి "part representing the whole" అనే సిద్ధాంతం తీసుకువచ్చి వారు చెప్పటంవల్ల అది యీ House opinion ను guide చేయడానికి అవకాశం వుంటుందా? లేదా? అనే విషయమై తమ ruling కోరుచున్నాను.

Deputy Speaker :—Is it a point of order ?

Sri Pillalamarri Venkateswarlu:—It is a point of order. ఆయన ఒకభాగమే చదివారు. దానిలో వున్న amendment యేమిటి? "The failure of the Government to indicate its policy clearly etc. etc." అని వున్న 5, 6 clauses చదివారా ! విశ్వనాథంగారు సవరణ పూర్తిగా చదువకుండా, ఒకభాగమే చదివారు. సవరణ అంతా చదువకుండా పోయినట్లయితే House ను guide చేయుట సరిగా వుండ [illegible] ! అని [illegible] ruling యివ్వమంటున్నాను.

Deputy Speaker :—అది కాదు. మీరు వారు చెప్పేదానిలో భావం యేమిటో తెలుసుకోకుండా వారు వాక్యం ముగించకముందే మీరు యీ point of order ను వేస్తే, అర్థం చేసుకోవడం ఎలా ?

Sri Pillalamarri Venkateswarulu:—Mr. Deputy Speaker. Kindly follow me.

Deputy Speaker :—Yes.

Sri Pillalamarri Venkateswarulu :—ఈ amendment అంతా చదువలేదు. "నేను amendment చదువుతున్నానని" చెప్పి, దాని లోని ఒక వాక్యం యెత్తిచూపి, అంతా యిదేనని అర్థంచేసుకో మన్నారు. ఏదైనా ఒక quotation యిచ్చినప్పుడు, దానిలో వున్న దంతా చదువనన్నా చదవాలి, లేకపోతే దానిలోని ఒక భాగంగా దీసుకువచ్చి, వున్నది వున్నట్లు represent చేయటం అనేదైనా, మన సభా సాంప్రదాయం. విశ్వనాథంగారు చెప్పుతున్నది దీనికి అనుగుణంగా లేదేమోనని నా అనుమానం. దీనిమీద మీ ruling యిస్తే బాగుంటుంది.

Deputy Speaker :—లేదేమోననే అనుమానం దేనికి ?

Sri Pillalamarri Venkateswarlu :—నేను నా అనుమానం చెబుతున్నాను. నేనులేదని చెప్పితే, వారికికోపం వస్తుందికనుక.

Deputy Speaker :—Let me hear his speech.

The Hon. Sri T. Viswanatham :—నేను amendment లో యీలాగున వున్నదని అన్నాను. ఇందులో యీలాగునవున్నది.

Sri Pillalamarri Venkateswarlu :—Please read the whole amendment.

The Hon. Sri T. Viswanatham :—నేను amendement లో వున్న భాగం చదివి, నేనుఅంతా చదువుతున్నానని అనలేదు. అటువంటి భ్రమ గౌరవనీయులైన సభ్యులకు తప్ప, యెవ్వరికీ కలుగలేదని నేను మనవిచేస్తున్నాను. అందుచేత ఆ ప్రశ్న యింతటితో చాలిస్తాను. అప్పుడుకూడా వచ్చినది యీ చర్చ. ఈవిషయమై ఒక విశ్వాసరాహిత్య తీర్మానం పెట్టదలచుకొన్నారుకాదా ? ఇది వుంచుతారా? అని అంటే, ఆలోచించి "అవున"ని, "కాద"ని, "మేము తప్పకుండా దీనిమీద

వోటు తీసుకోవాలని" అన్నారు. సభ వోటుయిచ్చింది దీనిమీద. ఆ తీర్మానాన్ని త్రోసిపుచ్చింది. అడుగుతున్నాను సభా సాంప్రదాయం యేమని? సవరణ పెట్టి, "నేను పెట్టక మానన"ని చెప్పి దానికి సభ వ్యతిరేకం అయిపోయినప్పుడు తిరిగి ఆ కారణంచేత, అది వోడిపోయిన విషయం యేదైతే వున్నదో, అది మీరు చేయలేదు కాబట్టి, మీమీద నాకు confidence లేదు అని అనడమేనా సభా సాంప్రదాయమని నేను అడుగుతున్నాను

Sri T. Nagi Reddi :—మొన్నటివరకూ 5 నెలలు యేమి చేశారండి?

The Hon. Sri T. Viswanatham:—మొన్నటివరకు 5 నెలలు యేమి చేశారని Leader of the Opposition గారు అడుగుతున్నారు.

మొన్నటివరకు పనులు ఏమిచేశారు అనిచెప్పి అపోజిషను లీడరు గారు అడుగుతున్నారు. ఏమిచేశారు మీరు? నిద్రపోతున్నారా అని చెప్పి, ఆ భావముతో సవరణపెట్టినపుడు శాసనసభ తన తీర్మానమును చేసింది. నిద్రపోతున్నారా అని ఎవరో అడిగారు. నేను తిరిగి అంత మాట అనవలయునా? మొన్న జరిగినటువంటి వ్యవహారము మరచి పోయి అయిదు నెలలక్రిందట వ్యవహారము విషయమై మాట్లాడుతుంటే నేను తిరిగి అటువంటి వ్యవహారానికి వుపక్రమింప నవసరములేదు. సభా సాంప్రదాయాన్ని మన్నించండి అని మనవిచేస్తున్నాను.

Sri G. Latchanna :—విశ్వనాథంగారు చేస్తున్నటువంటి వుపన్యాస సారాంశము, Chair యిచ్చిన రూలింగుకు వ్యతిరేకంగా వుందని నామనవి. అది జరపవచ్చునో లేదో ఒకసారి Chair రూలింగు యిస్తే బాగుంటుంది.

Dy. Speaker :— వారు explanation చెప్పినతరువాత చెబుతాను, మరి తొందరపడుతారెందుకు!

Sri G. Satyanarayana :—గౌరవనీయులైన విశ్వనాథంగారు ప్రజాస్వామ్య సూత్రాన్ని గురించా, సభా సాంప్రదాయము గురించా మాట్లాడుతున్నారు? వారు చెప్పేది చాలా బాగానేవుంది. (Interruption)

అదే చెబుతున్నానండి. సభాసాంప్రదాయమును అందరూ పాటించ మని కోరుతున్నాను ఆసభా సాంప్రదాయాన్ని అనుసరించే ఈ విశ్వాస రాహిత్య తీర్మానము పెట్టబడింది. అంతకుముందు రోజున సభాసాంప్ర దాయము ననుసరించేకదా ఒక భాగాన్ని క్రోసివేసింది అదేభాగానికి సభాసాంప్రదాయాన్ని అనుసరించే కదా హౌసు పర్మిషను యిచ్చింది ఆపర్మిషను యిచ్చాక సభాసాంప్రదాయాన్ని అనుసరించి, ప్రజాస్వామిక సూత్రాన్ని అనుసరించి ఇక్కడ ఈతీర్మానము చర్చింపబడింది అదివరకు. గవర్నరు అడ్రస్సుపై వోటింగుమీద జరిగినటువంటి నిర్ణయమునకు వ్యతి రేకంగా ఇప్పుడు వర్తిస్తున్నారనే చెప్పి విశ్వనాథంగారు అంటున్నారు సభాసాంప్రదాయము అనుసరించే, ప్రజాస్వామిక సూత్రాన్ని అనుస రించే ఇక్కడ చర్చ జరుగుతోంది గనుక దానిపైన మీరు రూలింగు యివ్వాలి. సభా సాంప్రదాయము అనుసరించి ఇక్కడ యీ తీర్మానము ప్రవేశ పెట్టబడింది. తమరు చెప్పింది చాలా ... ...

Deputy Speaker:— గౌరవనీయులైన సభ్యులు విన్నారా? నేను లచ్చన్నగారికి చెప్పిన సమాధానము.

Sri G. Satyanarayana:—ఆ విన్నానండీ.

Deputy Speaker :—నేను వారి explanation విన్నతరువాత రూలింగు యిస్తానని చెప్పాను.

Sri G. Satyanarayana:—ఈవిషయం తమకు తెలియపరచడము అయింది.

The Hon. Sri T. Viswanatham:-నాభాష కొంచెములోపము అయివుంటుంది. స్పీకరుగారి రూలింగును అనుసరించి మూడురోజులు చర్చ సాగింది నేను చెప్పేది మీరు కొంచెము మనస్సునందు వుంచి వింటే మనవిచేస్తాను. ఎందుచేత అంటే ప్రతిపక్షంవారు సభా సాంప్ర దాయము, సభాసాంప్రదాయము అంటున్నారు. గవర్నరు అడ్రసును ప్యాసుచేసిన ఫలితములు ఏమిటో మీరు బాగా గమనించవలయును అని చెప్పి నేను మనవిచేస్తున్నాను. మూడురోజులుగా చర్చచేయడానికి ఏమి అభ్యంతరములేదు; స్పీకరు రూలింగు అయిపోయినతరువాత తప్పకుండా చర్చచేస్తాము. కాని constitutional implications ఏమో, ఆతరువాత ప్యాసు అయ్యేటటువంటి తీర్మానము, వోడిపోయిన తీర్మానముయొక్క

[Sri T. Viswanatham] [6th November 1954

implications ఏమో యావన్మందికూడా గమనించవలయును అని చెప్పి నాయొక్క మనవి ఏరోజున అయితే సవరణలు అన్నీ వీగిపోయినాయో ఆరోజున గవర్నమెంటుయొక్క పాలసీలు అన్నికూడాను అసెంబ్లి approve చేసిందని చెప్పి మనవిచేస్తాను దీనినికాదని ఉత్తరధృవము మొదలుకొని దక్షిణధృవమువరకుకూడ వచ్చేందుకు వీల్లేదని నేను మనవి చేస్తున్నాను.

Deputy Speaker :—ఒక్కవిషయము. ఒకపర్యాయము ఛైరు రూలింగు ఇచ్చినటువంటి విషయాన్నిమళ్లీ చర్చించ కూడదనే భావము మీవుపన్యాసంలో కన్పించుతున్నది. ఈవిషయముమీదస్పీకరు ఒక పర్యాయము రూలింగు యివ్వటము జరిగింది జరిగిన తరువాత ఎట్లాగున్న అది irrelevent అంటున్నారో నాకు భోదపడటములేదు.

The Hon. Sri T. Viswanatham : -నేను irrelevent అని అనలేదు. చర్చ చేయకూడదని చెప్పలేదు. మరొకమారు మనవి చేసుకొంటాను. నేను చెప్పినదానిలో నిజము వున్నట్టుంది. చాలామంది ప్రతిపక్షులకు ఇబ్బందిగా కనిపిస్తున్నది. నేను చెప్పినదానిలో నిజమే ఉన్నదని చెబుతున్నాను. గవర్నరు అడ్రసుపై ఒక సవరణక్రింద ఎప్పుడైతే వచ్చిందో అప్పుడు అదే విషయాన్ని తిరిగి తీసుకొనకూడదంటే ఈవాళ చర్చ చేయకూడదనికాదు, వోటుకు పెట్టకూడదనికాదు. సభా సాంప్రదాయము మంత్రివర్గము మన్నించలేదని చెప్పే వాదాన్ని నేను సరికాదంటున్నాను. సభా సాంప్రదాయము తెలుసుకోమంటున్నాను. శాసనసభా తీర్మానముయొక్క ఇంప్లికేషనులు తెలుసుకొని అటువంటి వాదము పెట్టండి అంటున్నాను. ఇవాళ వోటుకుపెట్టండి. కావలసివస్తే యింకా చర్చ చేయండి. నేను ఎంతమాత్రముకూడా దానికి అడ్డము రాలేదు. కాని సాంప్రదాయమునకు వ్యతిరేకము అనేటటువంటి వాదము మాత్రము మానండి అంటున్నాను. సాంప్రదాయం తెలుసుకోండి అంటున్నాను. గవర్నరుగారి అడ్రసు పాసుఅయిన తరువాత యీ కారణం వీగిపోయిన తరువాత, ప్రజాస్వామిక సాంప్రదాయము, సాంప్రదాయము అది పలుమార్లు అనడం సబబు కాదని నేను వినయపూర్వకంగా మనవిచేస్తున్నాను. తరువాత సభకు తోచినట్లు వారు వోటు యిచ్చుకో వచ్చు. అది వారిసంగతి.

6th November 1954]

Sri K Rajagopala Rao :--On a Point of order, Sir మీరు చాలా చక్కటి interpretation ఇచ్చారు మేము తమ దగ్గరనుంచి మరొక సమాధానము వస్తుందని ఆశించాము

Deputy Speaker :—ఇది పాయింటు ఆఫ్ ఆర్డరుయొక్క అగ్ర మాండి ?

Sri K. Rajagopala Rao :— తమరు హెచ్చరించి నప్పటికి, ఈ జరుగుతున్న చర్చ, సభ్యులు వెల్లడించిన అభిప్రాయాలు అన్నికూడా సభాసాంప్రదాయానికి భంగమేనని చెప్పి విశ్వనాథంగారు చాలా కుతర్కంతో వాదిస్తున్నారు. తమరు దానిని అనుమతించకుండా లచ్చన్న గారి పాయింట్ ఆఫ్ ఆర్డరుమీద రూలింగు యిస్తారేమోనని నిరీక్షిస్తున్నాము. విశ్వనాథంగారు explanation ఇస్తారంటే అదిపూర్తి అవుతుందేమోనని చెప్పి నిరీక్షిస్తున్నాము. అదీకాలేదు అందుచేత వారు చెబుతున్నటువంటిది తమరు యిదివరకు Chair నుండి యిచ్చినటువంటి రూలింగుకు విరుద్ధమైతే అది సభాసాంప్రదాయానికి భంగమని; సభలో చేసేటటువంటి వుపన్యాసము దీనికి వ్యతిరేకంగా వున్నదని వారు చెబుతున్న దాన్నిగురించి తమరు రూలింగు ఇస్తారని, మరి సభాసాంప్రదాయాన్ని నిజమైన పద్ధతిమీద కాపాడుతారని మనవి చేస్తున్నాను.

Deputy Speaker :—మీరు తదితరసభ్యులు చెప్పినటువంటి విషయాన్నే పునరుద్ఘాటించారు. అంతేకాని ప్రత్యేకంగా మీరు తొందర పడుతున్నారు అంటాను. వారు explanation చెబుతారు. చెప్పిన తరువాత దానిని నిర్ధారించుకోవచ్చును అని ఒకసారి Chair నుంచి చెప్పాను మీరు దానిని పాటించడములేదు.

The Hon. Sri T. Viswanatham :—ఈ విషయం చర్చ చేయ వచ్చునా ? లేదా ? వోటు పెట్టవచ్చునా లేదా అన్న విషయముకాదు నేను మనవిచేసేది. ప్రజాస్వామిక సంప్రదాయానికి విరుద్ధంగా మంత్రి వర్గము వర్తిస్తున్నారు అనే వాదాన్ని విరమించమని మాత్రమే వారికి మనవిచేస్తున్నాను. భేదము కొంచెము సూక్ష్మంగా వుటుందని. కాబట్టి కొంచెము జాగ్రత్తగా ఆలోచించమని చెప్పి నా మనవి 10 సార్లు పాయింటు ఆఫ్ ఆర్డర్లు వేసి చివరకు నాది కుతర్కము అనిచెప్పి నిందించి

నంత మాత్రముచేత ఆట్టే ఎక్కువ లాభించదని చెప్పి నేను మనవిచేస్తు న్నాను మోరిట్సు గురించి మాత్రమే ఆలోచించమని మనవిచేస్తున్నాను. గవర్నరు అడ్రసు ప్యాసుఅయింది, పెట్టినటువంటి సవరణలు పోయాయి. అందులో ఈ విషయంకూడావుంది. ఉన్నప్పుడు గవర్నమెంటుయొక్క పాలసీలు అన్నీకూడా అప్రూవుచేసినట్లు అవుతుంది. కాని తిరిగి అదే కారణములు పెట్టి విశ్వాసరాహిత్య తీర్మానం తెచ్చాము అనేది ఎంత వరకు ప్రజాస్వామికము అని ఆలోచించమని నేను అంటున్నానుగాని, సభలో తేగూడదనిగాని, సభలో చర్చించకూడదనికూడా, వోటుకు తేగూడదనిగాని నేను మనవిచేయలేదు తీర్మానంలోవున్న విషయమే నేను మాట్లాడుతున్నాను మూడవ తేదీన ప్యాసుఅయిన దానివిషయమై వోటు తీసుకోకూడదని, ప్రజాస్వామికంగా వుండదని, సభా సాంప్ర దాయము కాదనిచెప్పి మనవిచేస్తున్నాను.

Sri Pillalamarri Venkateswarlu :— విశ్వనాథంగారు ఇందా కటనుంచి చెబుతూ గవర్నరు అడ్రసుకు include ఆయన సవరణ ఓడి పోయింది, ప్రజాస్వామ్యం మీరు కూడా పాటించాలన్నారు. గవర్నరు అడ్రసులో శాసన సభాతీర్మానము అమలు జరపడంలేదని ఉన్నది.

The Hon. Sri T. Viswanatham : నాకు అర్థము కావడం లేదు. మీకు ఎవరికైనా అర్థం అయిందేమో నేను చెప్పలేను.

సరిగా ఆలోచిస్తే నేను చెప్పినది సరిఅయినదని తెలుస్తుంది. రెండవ పాయింటు కేవలము వివరములతో కూడిన సమస్య. ఈవిషయం మాట్లా డుతూ జైళ్ళల్లో చాలామందికి సరిఅయిన ట్రీటుమెంటు లేదనే ఆరోపణ జరిగింది. ఆవిషయమై కొంతవరకు మనవిచేస్తాను. జైళ్ళకు చాలామంది తొందర, తొందరగా వచ్చారు. వారికి కావలసిన సౌకర్యములు గురించి ఏమికావలెనో ఎవరైన చెబితే, మెంబర్లు చెప్పినా నేను ఆర్డర్లు జారీ చెయ్యకపోతే ఆరోపణలు చెయ్యవచ్చును. పాతపద్ధతుల ప్రకారము రైస్ డైటు అని వ్రాసినా, మిక్సేడుడైటు ఇస్తున్నారని చెప్పేరు. సెప్టెంబరు 17 వ తేదీన కర్రీ, రైసుడైటు ఇవ్వవలెనని ఆర్డరు ప్యాసు చేసినాము. తగిన కారణములుచూచి రైసుడైటు ఇవ్వవలెనని ప్యాసు చేసినాము. కొంతమంది పాతపద్ధతిలో ఉండి, మాకు న్యూసు పేపరు ఇవ్వవలెనని అన్నారు. నేను వెంటనే ఆర్డర్లు ప్యాసుచేసినాను. ఇంగ్లిషు [illegible] కావలెనని వారు అడిగితే వెంటనే కొనుక్కొనవచ్చునని ఆర్డరు

ప్యాసుచేసినాను. Law and prisons G. O. లో 11-9-54 ఆర్డరు చేసినాను. పరీక్షకు కూర్చోనడానికి పెర్మిషను అంటే పెరోలుమీదవదలమని చెప్పడం జరిగింది. ఖైదీలనంబరు ఎక్కువగా ఉండడంచేత కంపౌండరును, నర్సింగు ఆర్డర్లీని ఏర్పాటుచేసి రాజమండ్రి అసిస్టెంటు సర్జను వెళ్ళాలని ఆర్డర్లు వెయ్యడం జరిగింది

Sri G. Latchanna:— జైలు సూపరెండెంటుగారి రిపోర్టు తెప్పిస్తారా ?

The Hon. Sri T. Viswanatham :—తప్పకుండా తెప్పిస్తాను తప్పులుఉంటే దిద్దడానికి ప్రయత్నంచేస్తాను ప్రిజనర్సు ఎక్కువగా రావడంవల్ల కొత్తబిల్డింగు కట్టడానికి అవకాశం లేకపోయింది. ఇప్పుడు అంతమంది లేరు. Capacity కన్న ఇప్పుడు తక్కువే ఉన్నారు. Peak period లో కొంతమంది ఎక్కువగా ఉన్నారు. తొందరతొందరగా భవనాలు కట్టడం కష్టము. అల్లిపురం జైలుకు పంపడం జరిగింది. కొంతమంది రాజమండ్రి కావలెనంటే వారిని అక్కడకు తీసుకొనిరావడం జరిగిందని మనవిచేస్తున్నాను. ఈలాగ విశ్వనాథంగారు జైళ్లలో పెట్టినారంటే నాకు చాలా కష్టముగా ఉంది. విశ్వనాథంగారు చంపేరు అంటే అది శాసనసభ్యులు చెప్పేమాటకాదు.

Sri G. Latchanna :—ఒకవిషయం చెప్పవలయును. సెప్టెంబరు 24 న ఖైదీలకు interview ఇచ్చారా ? వారి కష్టములు విన్నారా ?

The Hon. Sri T. Viswanatham :—పచ్చిబియ్యము, న్యూసు పేపర్ల విషయమై అమలు జరుగలేదంటే నేను వెళుతూ, వెళుతూ జైలుసూపరెండెంటుకు చెప్పడానికివేళ్ళేను. ఎవరూ నన్ను interview అడగలేదు. Main Road కాబట్టి వెళ్లాను, ఎవరూ ఇంటర్వ్యూ అడగలేదు. నిరాకరించలేదు. స్నేహితులైనా వచ్చి చెబితే వీలైనంత చేస్తున్నాను. ఇదికాక ఇంకా ఏమైనా ఇబ్బందులు ఉంటే చెప్పండి.

Deputy Speaker :—ప్రశ్నోత్తరాలకిది సమయంకాదు.

The Hon. Sri T. Viswanatham :—నా శ్రద్ధలో లోపములు ఉంటే నేను సరిచెయ్యగలను అని మనవిచేస్తున్నాను. ఒక్కొక్కవిషయం సభలో అడిగితే విశ్వనాథంగారు చెప్పలేదనే సంతోషము ఉండడ

[Sri T. Viswanatham] [6th November 1954

వచ్చును. హృదయానికి కష్టంగా ఉండబట్టి నేనుచెప్పేను. ఇది న్యాయము కాదా! విశ్వనాధంగారు చంపేరుఅన్నారు నలుగురుచనిపోయినారు జైలు ఆసుపత్రిలో ఇద్దరు గవర్నమెంటు ఆసుపత్రిలో ఇద్దరు చనిపోయినారు. ఒకరు 60 సంవత్సరాలఆయన. వచ్చేముందు ఆయనజబ్బుగా ఉన్నారు. మరొకరికి 60 సంవత్సరాల వయస్సు పదిసంవత్సరాలనుండి అలసత్వం, Malignant అల్సరు perforate అయి తరువాత ఆయన పోవడం జరిగింది. ఇంకొకరికి dilated heart animia ఉండడంవల్ల బందరులో ఇంపేషెంటుగా ఉన్నారు. ఆయన పోవడం తటస్థించింది. మరొకాయన 35 సంవత్సరాల వయస్సువాడు. Acute appendicitis ఆపరేషను చేసుకోనేందుకు ఆయన అంగీకరించలేదు. ఆయన ఆలాపోయినాడు. ఈ నాలుగు కేసులు ఆవిధముగా జరిగినవి. నాతరపున, ప్రభుత్వంతరపునా ఇటువంటి మరణములకు మాసంతాపం తెలియజేస్తున్నాను. ఇది ప్రత్యేకంగా ఒకవిధమైన చెడ్డ ఏర్పాటువల్ల మాత్రంకాదు. బళ్లారి జైల్లో కూడా పరిస్థితులు బాగాలేవని చెప్పారు. వెంటనే ఒక పెద్ద ఉద్యోగిని అక్కడకు పంపించాను అక్కడ నీరు సరిపోయినంత దొరుకుటలేదు. మరొక రెండునూతులు త్రవ్వించారు electric పంపులు పెట్టించారు. ఇంక water supply అభివృద్ధి అవుతుందని మనవిచేస్తున్నాను. రాజమండ్రిలో కావలసిన ఏర్పాట్లు చేయడానికి మంత్రివర్గం మాట్లాడుకున్నాం, నెల్లూరు జైలు expend చేయడానికి డబ్బు sanction చేస్తున్నాము. త్వరలో ఈ congestion తగ్గుతుంది. Apologies దగాగా పుచ్చుకున్నారనే ఆరోపణచేసారు. ఈ విషయంలో నాకు కొన్ని instances ఇచ్చినట్లయితే నేను విచారణ చేయిస్తాను. దగాచేయడం ఎవరికి మంచిదికాదని ఉద్దేశంతో వున్నవాడిని. రాత్రప్పుడు apologies వ్రాసినారని అన్నారు. 1, 2, 3 అయితే సాధ్యం అవుతుందేమోకాని ఒకమనిషిని పెట్టుకొని చాలామంది ఖైదీలు apologies అకస్మాత్తుగా ఇవ్వడం చాలా కష్టమైన వ్యవహారం. ఎప్పుడైనా instances వ్రాసి ఇస్తే enquiry చేయిస్తానని మనవిచేస్తున్నాను. గవర్నమెంటుకు ఏ ఒక్కరిదగ్గర apology పుచ్చుకోవాలిఅనే ఉద్దేశం వుండదు. సత్యాగ్రహం ఆరంభమైన వారం రోజులలోపుగా ఎవరూ అనుకోకుండా apologies ఉత్తరాలు 1480 గవర్నమెంటుకు వచ్చాయి. సత్యాగ్రహం అంటే అభిమానంవున్న ఈగవర్నమెంటుకు సత్యాగ్రహాన్ని చెడగొట్టాలనే ఉద్దేశం వుండదని మనవిచేస్తున్నాను.

Sri G. Latchanna :—మొదటవచ్చిన ఉత్తరాలు కాక తరువాత వచ్చిన apology ఉత్తరాలు స్వదస్తూరీలోనివా ? రోనియోమీద తీసినవా ?

The Hon. Sri T Viswanatham :—వాళ్లు కొత్తమనుష్యులు. వాళ్లచేత compulsory గా చేయించారంటే నమ్మడానికి కష్టమైన వ్యవహారం అని మనవిచేస్తున్నాను నిన్న బళ్లారిలోని 130 మందిలో 30 మంది వచ్చి మేముకూడా apology ఇస్తున్నాం అని మమ్మల్నికూడా విడుదలచేస్తే వెళ్లిపోతాం అని చెప్పినట్లు తెలుస్తోంది ఎందుకు చెబుతున్నానంటే గంభీరంగా ఈ విషయంలో మిత్రుడు లచ్చన్నగారు చెప్పారు కాబట్టి ఆ విధంగా అనుకునేవారు గవర్నమెంటు పక్షాన మంత్రివర్గంలో కాని, ఉద్యోగస్థుల్లో కాని ఎవరూ లేరని మనవిచేస్తున్నాను ఉద్యోగస్థులు prisoners హెచ్చుగావస్తే ఎక్కువ సౌకర్యాలు చేయాలి అనివుంటారు కాని prisoners అక్కడకు రాకూడదని ఊహ ఉద్యోగస్థులకు ఉండదని మనవిచేస్తున్నాను. ఒకప్పుడు కొన్నిపొరపాట్లు జరిగివుండవచ్చు. బాపట్ల సబుజైల్లో over crowding జరిగిందని తెలిసిన వెంటనే telegram ఇస్తున్నాను. వెంటనే కొంతమందిని transfer చేస్తున్నాను రాజమండ్రిలో capacity కన్న 200, 300 మంది హెచ్చు అయినారు. అందుచేత మైసూరు గవర్నమెంటుతో మాట్లాడి వీలైతే కొంతమందికి వాళ్ళ central jail ఉపయోగించాలి అని ఆలోచిస్తున్నాం. కావలసిన భవనాలు వెంటనే కట్టడానికి ఏర్పాటు చేస్తున్నాం. నీటి సౌకర్యాలు కాని, వైద్యసౌకర్యాలుకాని ఏవిధంగా లోటు లేకుండా గవర్నమెంటు అన్నికూడా చూస్తుందని నేను మనవి చేస్తున్నాను. హెచ్చుగా ఈ విషయమై జవాబు చెప్పడానికి నిలబడలేను. శ్రీ నీలం సంజీవరెడ్డిగారు ఈ డిబేటుకు రిప్లై ఇస్తారు. మొదటిది ఎందుకు చెప్పానంటే సాంప్రదాయం, సాంప్రదాయం అంటూ పదిమారులు అంటే మొన్న pass అయిన తీర్మానం యొక్క సాంప్రదాయం ఈనాడు ఎట్లా పోతుందని వారికి తెలియజెప్పటకొరకు మాత్రమే.

The House then adjourned for lunch to meet again at 2-0 p. m.

After lunch.

Sri G. Latchanna :—నాకు కడపటలో reply ఇచ్చేదానికి అవకాశం వుంటుందా ?

[6th November 1954

Mr. Speaker:—దీనితరువాత Leader of the House మాట్లాడతారు.

Sri G. Latchanna:—Mover of the motion గా నేను last లో మాట్లాడాలి కదండి ?

Mr. Speaker.—చివరన Leader of the House మాట్లాడతారు.

Sri G. Latchanna :—Motion move చేసినవారికి ఆఖరున మాట్లాడడానికి అవకాశం వుంటుంది.

Mr. Speaker :—This is a special motion where the attackers against the Ministry must necessarily have the last say in the matter and the Leader of the House must be permitted to wind up the whole matter.

Sri G. Latchanna :—మీకు ఆ discretion వున్నది. కాని,

Mr. Speaker :—Discretion యిట్లా use చేయడం మంచిది.

Sri G. Latchanna :—అధ్యక్షా, ఇవ్వాళ యీ చర్చ సందర్భంలో తమకు ఒకటి మనవి చేయదలచుకున్నాను. గౌరవనీయులైనటువంటి విశ్వనాథం పంతులుగారు యీ సభా సాంప్రదాయాలగురించి ఒక point ను సూచిస్తున్నారు. గవర్నరుగారి సందేశానికి కృతజ్ఞతను తెలియజేసే తీర్మానాన్ని పాసుచేసి, మొన్న మద్యపాన సమస్యమీద వీగిపోయిన తరువాత తిరిగి అదే సమస్యమీద చర్చచేయడం అనేది సభా సాంప్రదాయమా అని వారు ప్రశ్నించారు. ఇది వారి ఉపన్యాసంలో వున్నటువంటి ప్రధానసమస్య. 30 ఏండ్ల రాజకీయ జీవితంలో ఆంధ్ర దేశంలో అతి ఉత్తమమైన ప్రజాస్వామికవాదిగా, పార్లమెంటేరియనుగా విశ్వనాథం పంతులుగారు యిచ్చినటువంటి సభా సాంప్రదాయం మీది వ్యాఖ్యానం ఆశ్చర్యం కలుగచేస్తున్నది. మదరాసు శాసన సభలో గవర్నరు వుపన్యాసముమీద సంతోషాన్ని వెలిబుచ్చే తీర్మానాన్ని pass చేసిన తరువాత మరల అదేసమస్యలమీద బడ్జెటులో cut motions తెచ్చి విశ్వనాథం పంతులుగారు చేసిన వుపన్యాసములు ఆంధ్ర దేశంలోని శాసనసభ్యులు ఎవరూ మరచిపోలేరు. అంతేకాదు సభా సాంప్రదాయం ప్రకారంగానే అధ్యక్షులు ruling యిచ్చిన ఒక సమస్యమీద చర్చించుకోవడము సబబైన విషయమేకదా. అందుచేత విశ్వనాథంగారు యీనాటి ప్రభుత్వ పక్షంలో వున్నంత మాత్రంచేత

వెనుక వారు ప్రతిపక్షంలో చేసిన ప్రసంగాలు మరిచిపోయి సభా సాంప్రదాయలకు క్రొత్త వ్యాఖ్యానాలు చేయడం దురదృష్టకరమైన సంగతని మీద్వారా వారికి మనవిచేస్తున్నాను. ముఖ్యంగా యీ సభా సాంప్రదాయాలగురించి, పార్లమెంటు సాంప్రదాయలమీద వ్యాఖ్యానం చెప్పసమర్థతగల విశ్వనాథం పంతులుగారికి యింతకంటే ఎక్కువ మనవి చేయగలిగింది లేదు ఇకపోతే యీ motion ప్రతిపాదించే సందర్భంలో యీ జైలు పరిపాలన గురించి వున్న సమస్యలన్నీకూడా వారిదృష్టికి నేను తెచ్చిన విషయాలగురించి వారిచ్చిన ఉపన్యాసంలో వారు శ్రద్ధవహించి, శ్రమ తీసుకుని department నుంచి లెక్కలను సేకరించి సమాధానం యిచ్చినందుకు మాత్రం ప్రత్యేకంగా వారికి నా కృతజ్ఞతావందనాలు తెలియజేస్తున్నాను. కాని యిచ్చిన సమాధానం సంపూర్ణంగా యిస్తే శాశ్వతంగా కృతజ్ఞుడుగా వుండేవాడను September 24వ తేదీన విశ్వనాథం పంతులుగారు రాజమండ్రి వెళ్ళినపుడు, అంతకు పూర్వం జైలులో నానాపాట్లుపడి, జైలు పరిపాలనా విధానంలో సక్రమంగా లభించవలసిన సదుపాయాలు లేకుండా, జైలు పరిపాలనా విధానంపై నిరశనవ్రతం సాగించ పూనుకున్న ఖైదీలను మంత్రిగారు చూడకుండా వెళ్ళిన సంగతిగురించి నేను శాసనసభ్యుడుగా చనువు తీసికోకుండా సామాన్యపౌరుడుగా అడుగుతున్నాను. నేను చెప్పినదాంట్లో ఒక అక్షరంకూడా పొల్లులేదని మనవిచేస్తున్నాను. నేను చెప్పేది ఒక అక్షరం కూడ అబద్ధంకాదని మనవిచేస్తున్నాను. ఆనాడు మాకు interview ఇప్పించండి అని ఖైదీలు అడిగితే ఇదిగో మంత్రిగారు వస్తున్నారు అని చెప్పిన సూపరెంటెండెంటు, మంత్రిగారు వచ్చిన తరువాత ఇదివరకు సాంప్రదాయములో లేని విధానాన్ని అవలంబించారు. ఏమంత్రి అయిన జైలు visit చేస్తే ఏదో కొద్ది ఖైదీలనైనా. ఇక్కడ రెండువేల మందిఉంటే కనీసము ఇద్దర్నైనా చూచి బాగున్నదని రిజిస్టర్లలో సంతకము పెట్టడం సాంప్రదాయంగా ఉండేది. అలాంటి సాంప్రదాయాన్నైనా పాటించకుండా సూపరెంటెండెంటు దగ్గర మంత్రిగారు కూర్చుని, 10, 15 నిమిషాలు వారితో మాట్లాడుకొని తిరిగి రావడం జరిగింది. కాని వారి ఉపన్యాసంలో నన్ను interview అడగలేదని చెప్పతున్నారంటే, ఆ Superintendent చెప్పింది అబద్ధమై ఉండాలి. మా ఖైదీలకు మా మంత్రిగారిని చూడటానికి అవకాశం ఇచ్చారు కారు, మేము ఇక ఎందుకు ఖైదీలుగా ఉండడమని 25 వ తేది

[Sri G. Latchanna] [6th November 1954

రాత్రినుంచి, సెప్టెంబరు 2 వ తేదీ వరకు ఖైదీలు ఉపవాసము జేసిన సంగతి మన మంత్రిగారికి తెలియదా? అని వినయపూర్వకంగా మనవి చేస్తున్నాను.

The Hon. Sri T. Viswanatham :— ఇందులో ఎవరు కూడ అబద్ధం చెప్పనక్కరలేదు. నాకది తెలియలేదు. తెలిసియుండినట్లైతే మొట్ట మొదట అక్కడికి వెళ్లిఉండే వాణ్ణి.

Sri G. Latchanna :— వారు తిరిగి 24 వ తేది నుంచి ఉపవాసము ప్రారంభిస్తూ వారు ప్రభుత్వానికి పంపిన రిపోర్టులో మంత్రిగారు interview ఇవ్వకుండా నిరాకరించినందుకు దాన్ని కారణంగా చూపారు. ఆకాగితాన్ని గనుక నిజంగా ఆ రాజమండ్రి జైలు సూపరింటెండెంటు ప్రభుత్వానికి పంపకుండా ఉండినట్లైతే ఆయన అనర్హుడు, dismiss కావాలి. లేకపోతే ఇటువంటి అబద్ధాలు చెప్పే నేనైనా ప్రజాసేవా రంగములో పనికి రాకుండా పోవాలి. ఈరెండే మార్గాలు తప్ప మరో మార్గం లేదని మనవి చేస్తున్నాను.

The Hon Sri T. Viswanatham :— అందులో అబద్ధము ఏమి ఉండి ఉండదు. కాని నేను వెళ్లినప్పుడు నాకు ఆసంగతి తెలియలేదు. అదే నేను మనవిచేసేది.

Sri G. Latchanna :—మంత్రిగారు ఈవిధంగా చెప్పిన తరువాత తెలిసి ఉంది. చెప్పుతున్నా నిందారోపణ చేయగలిగిన సమర్థతగాని తెలివి తక్కువగాని నాకులేదు. అందువల్ల నేను వారికి ఒకటే మనవి చేస్తున్నాను. ఇది నిజమా, అబద్ధమా అనేది విచారణచేసి నిజమైతే ఆ రాజమండ్రి జైలుసూపరింటెండెంటుమీద తగినచర్యతీసుకొంటారా? అని వినయ పూర్వకంగా మనవిచేస్తున్నాను.

ఇకపోతే నలుగురి సత్యాగ్రహులయొక్క మరణంగురించి కారణాలు తెలియజేశారు. కాని అయిదవ ఆసామి చచ్చిపోతున్నప్పుడు, విశాలహృదయంతో విడుదలచేస్తే, అతడు ఇంటికి చేరీ చేరక మునుపే చనిపోయిన విషయంలో మాకు బాధ్యత లేదుగదా అని మాని [illegible] సబబా అని వారికి మనవి చేస్తున్నాను. ఈ ఆసామిని విడుదల

[6th November 1954] [Sri G. Latchanna]

చేయకపోతే చచ్చిపోతాము అనే సందర్భంలో కొందరుచేస్తే, ఆ ఆసామి ఇంటికి చేరీ చేరకమునుపే, చనిపోతే ఆచావుతో మాకు నిమిత్తంలేదు అనేరీతిగా ఆ అయిదవ చావును విస్మరించారు. ఇది చాలా విచారకర మైన విషయం అని మాత్రం నేను మనవి చేస్తున్నాను

తరువాత ఆ ఖైదీల accommodation గురించి, అకస్మాత్తుగా ఒకేసారి ఇంతమంది ఖైదీలు వచ్చినందువల్ల మేము ఎక్కడ వీరికి భవనాలు ఏర్పాటు చేయగలమని అన్నారు 13 వందలమందిని పెట్టవలసిన రాజమండ్రి జైలులో మూడువేల ఎనిమిదివందల మందిని పెట్టవలసి వచ్చింది. అది పొరబాటు అనుకోవలసిన ధోరణిలో మాట్లాడారు కాని మనం ఒకరాష్ట్రాన్ని పరిపాలించడానికిగాను, గుడారాలతో కూడి నటువంటి ఒక temporary capital ను 20 రోజులలో యిక్కడ నిర్మింపజేయగలిగామే, అటువంటప్పుడు ఒక temporary జైలును ఏర్పాటు చేయలేరా? కావలసినన్ని జమీందారుల భవనాలు విడిచి పెట్టబడినవి మనరాష్ట్రంలో ఉన్నాయి. ఉంచదలచుకొంటే ఏ భవన ములో ఉంచలేకపోయినారు. 90 మందిని పెట్టవలసినచోట ఏమువందల మందిని lock-up చేయడమనేది ఈనాటి నాగరికతా ప్రజాస్వామిక సాంప్రదాయానికి సంబంధించిందా అని నాబాధ. ఇటువంటి విషయా లన్నీ ఎన్నో వున్నాయి. అవన్నీ ఇక్కడ ఏకరువు పెట్టడం నాకు ఇష్టంలేదు. కాని rice diet గురించి వారు ఒకవిషయం చెప్పారు. నాకు 17 వ తేదీన వచ్చి represent చేయగానే 19 వ తేదీన orders వేశామని అన్నారు. కాని మాకందరికి వారిదివరకే ఈ విషయం గురించి ప్రకటించినట్లు జ్ఞాపకమున్నది. పత్రికలు చదివినవారికికూడ బాగా జ్ఞాపకముంటుంది. విశాఖపట్నంలో మే నెలలో జరిగిన శాసనసభా సమావేశంలోనే rice diet విషయంలో ప్రశ్నవేస్తే, rice diet orders పంపిస్తున్నామని అప్పుడే ప్రకటించారు విశ్వనాథం పంతులుగారు. ఆవిధంగా ప్రకటించిన విశ్వనాథం పంతులుగారు సెప్టెం బరులో ఆర్డరు వేశామన్నారు కాని నెల్లూరు జైలులో, బళ్లారిజైలులో, అలీపురం జైలులో, ఉన్న ఆంధ్రప్రభుత్వఖైదీలకు, ఇటు మద్రాసు ప్రభుత్వంగాని, మైసూరుప్రభుత్వంగాని, ఆంధ్రప్రభుత్వ rules ప్రకారం ఆహారం ఇస్తున్నారాలేదా అనేవిషయం గురించి, ఇదమిద్ధంగా వారు సమాచారం చెప్పకపోవడం చాలా విచారకరమైనటువంటిది.

The Hon. Sri T. Viswanatham :—నేను చెప్పడంలో మరచి పోయాను. మరేమికాదు వారు ఇవ్వలేదని నిన్న enquiry వల్ల తెలిసింది. ఆవిధంగా diet ఇవ్వడానికి కొంత అదనంగా ఖర్చు అవుతుందని అన్నారు. ఆఖర్చును sanction చేసి బళ్లారిలోకూడా ఇవ్వవలసిందని order pass చేయడమైనది. నేను జవాబుచెప్పడంలో ఇది మరచి పోయాను

Sri G. Latchanna :—చాలా ధన్యవాదాలు. తరువాత, ఆ ఖైదీలకు newspaper లు ఇప్పించామన్నారు ఇది ఒక ప్రత్యేకమైనటువంటి సౌకర్యము. ఇది అభినందించవలసిన సౌకర్యము కాని చేస్తున్నటువంటి సౌకర్యాలు, ఇస్తున్నటువంటి అవకాశాలు ఒక చేతితో ఇచ్చి రెండోచేతితో లాగుకొనే పద్ధతిలో ఉన్నాయి. పూర్తిగా అన్ని పేజీలలోను మసి వ్రాసేస్తున్నారు ఈ విధమైన papers ఎందుకు allow చేయడమో నాకు అర్థంకావడంలేదు. బయటి ప్రపంచంలో ఉన్నప్రజలు చదువుకొనేవార్తలు జైళ్ళలో ఉన్న ఖైదీలు చదువుకొంటే వారు మరింత నేరస్థులవుతారనా, విప్లవవాదు లవుతారనా, లేక అరాచక వాదులుగా మారిపోతారనా, అదెందుకో నాకు తెలియడంలేదు. ఈ విధంగా పేపర్లనిండా మసివ్రాసే విధానంతో మీరు పేపర్లను చదువుకోడానికి అవకాశము కల్పించామని చెప్పడంలో మీరు చూపించినటువంటి ఉదారతగాని, విశాలత్వంగాని, కుంటుబడ్డదని మాత్రము నేను మనవిచేస్తున్నాను. కనుక ఇకనైనా అటువంటి విధానాన్ని విరమించి సరియైనటువంటి పద్ధతి ఆచరణలో పెట్టగలరని నమ్ముచున్నాను.'

ఇప్పుడు అనేకమంది మిత్రులు Prohibition శాఖామాత్యులు వీరందరు చాలా విషయాలు ఈ motion మీద మాట్లాడారు. అందరూ ఒకే సూత్రము చెప్పుచున్నారు. ఇదేమిటి కల్లుత్రాగమని చెప్పుచున్నారు, మహాపాపము అని అంటున్నారు. కల్లుత్రాగమని పోత్సహించిందా రామమూర్తి కమిటీ సిఫార్సు అని నేను అడుగుతున్నాను. ఏ అచ్చన్నో, బుచ్చన్నో చెపితే వారు దుర్మార్గులై ఉండవచ్చు, పాపాత్ములై ఉండవచ్చుగాని రామమూర్తికమిటీవారు ఈనాడు Prohibition చట్టంవలన ప్రతిచోట, ప్రతిఇంట విపరీతముగా పెరిగి పోతున్న ఈ [illegible] విపరీతాన్ని అరికట్టడానికి, మీ Prohibition

చట్టమును సవరించమన్నారు. కాని మీ Prohibition చట్టమును అమలు చేసే పద్ధతులుగురించి, రామమూర్తి కమిటీవారు administrative సవరణలుచేశారు. అటువంటిది ఉచ్చన్నచేస్తే, వరదాచారిగారు "ఏమిటి ఈయనకు వచ్చిన విపరీతకాలమని' చెప్పవచ్చు కాని, విశాలహృదయులు, పండితులు, ఉత్తమోత్తమమైన పరిపాలనాధ్యక్షులు అని ప్రఖ్యాతి సంపాదించి నటువంటి మీ ప్రవీణుల కమిటీవారు చేసిన సలహాలు, అవి శాసనసభ చేసినటువంటి తీర్మానమది. ఈ Prohibition పద్ధతివల్ల ఇంటింట నానాటికి పెరిగిపోతున్న నంటసారా, దానివల్ల కలుగుతున్నటువంటి జబ్బులూ, దానివల్ల కలుగుతున్నటువంటి లంచాలు, దానివల్ల కలుగుతున్నటువంటి అవినీతి, ఇదంతా చూస్తే చాలా విచారకరంగావున్నది అన్నిటికంటె ప్రమాదకరమైనటువంటి విషయమొక్కటున్నది. దానిని గ్రహించవలసిన అవసరమున్నదని మాత్రము మనవి చేస్తున్నాను. ఈProhibition చట్టమువలన నానాటికినామాన్యప్రజలలో ప్రభుత్వ పరిపాలనఅన్నా, ప్రభుత్వశాసనాలన్నా, ప్రభుత్వవిధానమన్నా, పెరిగిపోతున్న నిర్లక్ష్యభావాన్ని, వ్యతిరేకభావాన్ని, అరాచకభావాన్ని విస్మరించడం చాలా ప్రమాదకరమని నేను మనవి చేస్తున్నాను. దీనినే మీ రామమూర్తి కమిటీవారు సూచించి, ఇది చాలా ప్రమాద పరిస్థితిగా పరిణమిస్తుంది, దీనిని వెంటనే సవరించకపోతే, ఏ ఆశయాల గురించి, ఏ సదుద్దేశాల గురించి, ఏ ధర్మసంస్థాపనం గురించి ఈ Probihition చట్టాన్ని ఆచరణలో తెచ్చారో, అవి నెరవేరవు సరికదా, ఆసంస్థ సర్వనాశనానికి దారి తీస్తుందని సూచించారు. ఆ సూచనలనే అమలు జరపాలని అంటే, కల్లుత్రాగమని చెప్పుతున్నారనే విమర్శ సక్రమమైనదికాదు. న్యాయమైనదికాదు, సబబైనదికాదు, ఈ మాటలు నావికావు, విశ్వనాథంగారివి, నాసహచరుడు తిమ్మారెడ్డి గారివి అని మనవిచేస్తూ సెలవు తీసుకొంటున్నాను.

**Sri T. Nagi Reddi**:—ఈ తీర్మానంమీద చర్చలురకరకాలుగా జరిగాయి. మానవనీతిమీద జరిగాయి. నాగభూషణంలాంటి సభ్యులు Marxism మీద, Malthusian theory మీద చర్చ జరిపారు. తరువాత, విశ్వనాథంగారు లేచి 'అసలు ఈ తీర్మాన ప్రవేశమే అనవసరము, నిన్ననేగదా మనం తీర్మానంచేశాము. రామమూర్తి కమిటీమీద; మేము స్వచ్ఛమైనటువంటి సాంప్రదాయాన్ని

[Sri T. Nagi Reddi] [6th November 1954

అవలంబిస్తున్నాము, ఆ సాంప్రదాయాన్ని వ్యతిరేకిస్తున్నది మీరేగాని మేముగాదు, మేము స్వచ్ఛంగా శాసనసభ తీర్మానాలను అమలు జరుపుతున్నటువంటివాళ్ళము, నిన్ననే మీరు చెప్పారు రామమూర్తికమిటీ వారి సిఫార్సును అమలుపరచవలసిన పనిలేదని, చూడు మేము మూడు రోజులలో అమలుజరిపివేశాము మీతీర్మానాన్ని' అని అన్నారు. కాబట్టి ఈనాడు ఉన్నటువంటి ఈసమస్యను కొంచెము లోతుగా పరిశీలించి ఈ తీర్మానం ఏమి ఉద్దేశిస్తున్నదనేటటువంటి విషయాన్ని మనము ఆలోచించాలి

సాంప్రదాయాన్ని గురించి మాట్లాడినపుడే ఒకవిషయం నేను మొన్ననే చెప్పాను ఈనాడు చెప్తున్నాను మంత్రివర్గం ప్రజాస్వామిక స్వరూపానికి ఈనాడు యిచ్చినటువంటి రూపం ఉచ్ఛమైనటువంటి దశను అందుకొన్నది. కాబట్టే ఈ తీర్మానము రావలసివచ్చింది. విశ్వనాథంగారికి, ఈనాటి ఆర్థికశాఖా మంత్రిగారికి, జ్ఞాపకం వున్నదో లేదో కాని మద్రాసు శాసనసభలో, రాజగోపాలాచారిగారిని, వారు ఈతీర్మానం వచ్చినతరువాత, "రాజీనామా యిస్తారా" అని ప్రశ్నించారు. అంటే "మీరు అమలుజరుపుతారా లేక రాజీనామా యిస్తారా" అని. కాని వీరు అధికారంలోకి వచ్చినతరువాత అమలు జరుపుతారా, రాజీనామా యిస్తారా అని అడగడమే సాంప్రదాయ విరుద్ధమైపోయింది. అదిమాత్రమే అడిగాము ఒకనాడు కాదు అయిదునెలలపాటు ఈ question ను వేస్తూంటే ఈనాడు ఈ ఎసెంబ్లీలో నిలబడి ప్రజాస్వామిక సాంప్రదాయమును, నీతి నియమాన్ని గురించి ఇంత స్వచ్ఛంగా మాట్లాడడానికి పూనుకున్నటువంటి మంత్రిగారికి నేను చేస్తున్నటువంటి విజ్ఞప్తి ఒక్కటే. ఐదునెలల కాలంలో మీరు నిర్మించినటువంటి సాంప్రదాయం ఏది. ఎందుకు నిర్మించలేదు ? దానిని ఎందుకు మర్చిపోయారు ? నిన్న లేదు, మొన్న పాస్‌చేసిన తీర్మానమును మేము మరచిపోతున్నామని మీరు చెప్తున్నారే, 5 నెలల క్రిందట పాస్‌చేసిన తీర్మానము మీరు ఎందుకు మరచిపోయారు. అంటే మీకు అవసరం వచ్చినపుడు సాంప్రదాయం, అవసరంలేనపుడు - పొరపాటు అధ్యక్షా, 'మీరు' అనేది మరి అవాక్ ధోరణిలో పోతున్నది. కనుక, ప్రభుత్వానికి అవసరం వచ్చినపుడు సాంప్రదాయం, ప్రభుత్వానికి అవసరం లేనపుడు ఆ సాంప్రదాయాలను [illegible] అటువంటిది వారి విధానం. ఈ నూతన సాంప్రదాయాన్ని [illegible] తెచ్చారు ఈ తీర్మానము.

ఈ తీర్మానము అడుగుతున్నదేమిటి? వార్తేకు సమావేశంలో ఎసెంబ్లీ ఆమోదించినటువంటి ఈ తీర్మానాన్ని ఆచరణలో పెట్టడానికి నిరాకరించినటువంటి ప్రభుత్వంమీద ఈనాడు ఎసెంబ్లీ అవిశ్వాస తీర్మానము ప్రకటిస్తున్నది, అని ఈ తీర్మానములో వున్నటువంటి సారాంశం. ఇది మేము ఆచరణలో పెట్టవలసినటువంటి అవసరం లేదు అనేటువంటిదికూడా వుంది చాలాసార్లు ప్రజలందరూ తప్పుదోవను పోవడానికి, తప్పుగా ఆలోచించడానికి వీలు కల్గించేట్లుగా చెప్పడం జరుగుతోంది ఈ తీర్మానాన్ని ప్రవేశపెట్టిన పద్ధతి మంత్రులకందరికి జ్ఞాపకం ఉందని నేను అనుకొంటాను. మేము ముందుగా ఈ తీర్మానాన్ని ప్రవేశ పెట్టమని request చేస్తే తీర్మానాన్ని ప్రవేశ పెట్టలేదు ప్రభుత్వం. సరే ఈ request లు అన్నీ పనికిరావు కాబట్టి, తీర్మానాన్ని ప్రవేశ పెడతామని ఆనాడు వాగ్దానం యిచ్చి నిరాకరించిన ప్రభుత్వం మీద, ఇదుగో no-confidence motion అన్నతరువాత, ముల్లుకర్రతో పొడుస్తుంటేనేకాని కదల్లేకుండా ఉండేటటువంటి ప్రభుత్వానికి ఆముల్లుకర్ర అవసరమైనది. దానితో నాటువేసిన తరువాత ఆతీర్మానం అనేటువంటిది ఒకటి పెడతామని అంగీకరించారు. అంతేకాదు, అప్పటికప్పుడే non-official దినంనాడు ఏది చర్చించాలో నిర్ణయించడానికిగాను ballot వేస్తే పంజం నరశింహారెడ్డిగారి తీర్మానం ప్రప్రథమంలో వచ్చింది. అదిరామమూర్తి కమటీని గురించిన తీర్మానమే. దానిని చర్చిస్తామని ప్రభుత్వం యిచ్చిన సలహాను ప్రతిపక్షం తిరస్కరించింది. కారణం అనధికార దినంనాడు, అనధికార వ్యక్తిచేత ప్రతిపాదించబడినటువంటి తీర్మానాన్ని, పాస్‌అయినాకూడా అమలు జరుపనవసరం లేదనేటువంటి విషయం చెప్పబోతున్నారు అనేటువంటి సంగతి మేము తెలుసుకొని, అదిసాధ్యంకాదు, అధికారయుత దినంనాడు, అధికార తీర్మానాన్ని ప్రవేశపెడితే దానిని చర్చించడానికి, ప్రభుత్వం అంగీకరించింది కాబట్టి అలాచేయమని చెప్పాము. దానిని ప్రవేశపెడితే ఎసెంబ్లీ అంగీకరించింది, అనే సంగతి మనం చూచాము, జరిగిన తంతు, జరిగిన చరిత్ర, యిది. ఈ చరిత్రను మరచిపొమ్మంటే ఎట్లాగు మరచిపోవడం? ప్రభుత్వమే తీర్మానము ప్రవేశపెట్టి దాని నిర్ణయం అమలు జరగటానికి అంగీకరించకపోతే ఆ తీర్మానముయొక్క ప్రవేశం ఎందుకని అడుగుతున్నాను. అది ప్రవేశపెట్టవలసినటువంటి అవసరం ఎందుకని అడుగుతున్నాను. కాబట్టి ప్రభుత్వమే ప్రవేశపెట్టి, ఆ తీర్మానాన్ని చర్చించ

టానికిగాను non-official దినాన్ని official దినంగా మార్చి, అది అసెంబ్లీ ఆమోదించిన తరువాత నేరుగా ఓటింగ్ తీసుకోవడానికి నిరాకరించినటువంటి ప్రభుత్వం ఆ తీర్మానాన్ని 5 నెలలపాటు ఆచరణములో పెట్టలేదు అంటే ఏమిటి అర్థం. ఇది ఈనాటి ప్రధానమైనటువంటి సమస్య. మనకు వారు చెప్పేదేమిటంటే, కల్లు త్రాగమంటారా? అని ఒకసభ్యుడు ప్రశ్నించాడు. ఒక తల్లికి నలుగురు బిడ్డలుంటే, ఆడబిడ్డల చేత వ్యభిచారం చేయించి, ఉన్నటువంటి కొడుకును చదివించడానికి ప్రయత్నించినట్లుగా ఈనాడు కల్లు త్రాగి, మిగతా వాళ్లందరికీ చదువు చెప్పించేదానికి ప్రయత్నం చేయండి అంటున్నారనడం చాల విచారకరము. నేనుతిరిగి ఒక ప్రశ్నవేస్తే వారికి చాలా బాధాకరంగా ఉండదా అని అడుగుతున్నాను. నెహ్రూగారు పుట్టినటువంటి స్వరాష్ట్రంలో ఈనాటికి మద్యపాననిషేధం అమల్లో లేదుకదా! "మీరు చెప్పున్నటువంటి ఆ సూత్రాన్ని ఆ Jawaharlal Nehru గారు ఉన్నటువంటి రాష్ట్రంలో అమలు జరిపిస్తున్నారా?" అని అడుగుతున్నాను నేను. దాని అర్థం ఏమిటి? ఒక విధానాన్ని మనం అమలుపర్చడానికి ప్రయత్నం చేసినపుడు వచ్చినటువంటి లోటుపాట్లనుబట్టి, అందులో వచ్చినటువంటి అనుభవాలనుబట్టి దానిని ఏ విధంగా ఆచరణలో పెట్టాలి? అనేది నేర్చుకోవాలి. కాంగ్రెస్ శాసనసభ్యుడు మల్లయ్యగారు చెప్పినట్లు అన్ని చట్టాలకన్న ఎక్కువగా అమలుజరుగకుండా వుండేటువంటి చట్టం ఏదీ అంటే ఈచట్టమే. ఇది అందరికీ తెలిసిన సంగతే. ఆయన ఇక్కడ చెప్పారు? అనేక చట్టాలున్నాయి, criminal చట్టాలున్నాయి, civil చట్టాలున్నాయి, ఈ చట్టాలన్నిటిలోకి ఈచట్టం ఎక్కువ fail అవుతున్నటువంటి చట్టం అని చెబుతున్నాను.

**Sri T. Mallayya:**—On a point of personal explanation prohibition Sir, Prohibition చట్టాన్ని వ్యతిరేకించిన వారుకూడా జాస్తిగానే ఉన్నారు అనిమాత్రమే నేను చెప్పాను.

**Sri T. Nagi Reddi:**—నేను ఆ వాక్యాన్ని ఉన్నది, ఉన్నట్లుగానే రాసుకున్నాను ఇక్కడ. బాత్తిగా లేనిది నేను చెప్పినంతమాత్రాన వచ్చిన నష్టం ఏమీ లేదనుకుంటాను. అయినా కాంగ్రెస్ శాసనసభ్యులు మల్లయ్యగారే కాదు, అందరూ అంగీకరించినదే! Prohibition అనేటటువంటిదానిని ప్రజలలో, సక్రమంగా ప్రవేశ పెట్టాలి అంటే, మార్గం [illegible] ఆ మార్గాన్ని [illegible] సూచించలేకుంటున్నారు. మేము సూచిం

చాము. ఏమిటామార్గం అనేట్లయితే, ప్రజలయొక్క ఆర్థికస్థోమతును పెంచి, విద్యా, వైజ్ఞానికములను పెంచడానికి ప్రయత్నించాలి అని మనవి చేస్తున్నాను. ప్రజలు ఈనాటికీ గ్రామసీమల్లో ఏవిధమైనటువంటి స్వాతంత్ర్యములేక, వడ్డీవ్యాపారుల చేతుల్లో, భూస్వాముల చేతుల్లోను, నలిగిపోతున్నంతకాలం వారికి "నేనూ ఒక మనిషినే" అని అనుకోవడానికి వీలులేకుండా చేసినంతకాలం మద్యపాననిషేధమును అమలు పరచడం అసాధ్యం ఇది ప్రపంచంలో మనకు వచ్చినటువంటి అనుభవము. ఆ అనుభవమే 7 సంవత్సరాల అనుభవము అని మేము చెప్తున్నాము. కాని బీదవారినిగురించి అంతగా మాట్లాడుతున్నటువంటి ప్రభుత్వం నిన్న లేదు మొన్నను మనకందరికీ ఒకజవాబు చెప్పింది, ప్రశ్నోత్తరాల కాలంలో. 8 సంవత్సరాలక్రితం ఒకగ్రామంలో ప్రభుత్వానికి వెయ్యి రూపాయలు యిచ్చి యిళ్ళసమస్యలు తీర్చమని కోరితే, ఆ వెయ్యిరూపాయలు వారికి వెనుకకు యివ్వలేదుకదా! ఈ ప్రభుత్వం యిళ్ళస్థలాలను చూపించలేదుకదా! ఈనాటికీ ఈ ఇళ్ళసంగతి ఏమిటయ్యా అంటె దాని గురించి నాకు ఏమీ తెలియదు అని చెప్పేటువంటి దుర్భరమైన స్థితిలోకి వచ్చింది ఈ ప్రభుత్వం అంటే, పేదప్రజలమీద ఈ విధమైనటువంటి సానుభూతిని చూపి, కంటతడిపెట్టి, చేతలలో మాత్రం చేయతగినటువంటి సహాయాన్ని చేయకుండా ఉండేటటువంటి విధానమే ఈనాడు ఉన్నటువంటి పేదప్రజల దుస్థితికి ప్రధానమైనటువంటి కారణం కాబట్టి ఈ కారణాలను తొలగించక పోయేట్లైతే ఈచట్టాలన్నీ నిరుపయోగమని తెలియజేస్తున్నాను ప్రజలకందరికీ ఈ చట్టాన్ని వ్యతిరేకించడ మెలాగో నేర్పుతున్నారు చట్టాన్ని ఏవిధంగా ఉల్లంఘించాలో నేర్పే విధానం దేశంలో రాను రాను అశాంతికి కారణం అవుతున్నది మద్యపాన నిషేధాన్ని మనం అమలు పరచడానికి ఇదిమార్గంకాదు, ఇది పద్ధతికాదు. ఇకపోతే ఎప్పుడు దీన్నిగురించి విమర్శ వచ్చినా మద్యనిషేధం అవసరమా అనవసరమా అనేది వదలిపెట్టి ఒక పాట పాడుతుండడం అలవాటు. దీన్నిగురించి మాట్లాడిన వెంకటయ్యగారు ఒక సూచన చేశారు. మంత్రిగారు ఆసూచనను అంగీకరించినట్లు, అంగీకరించనట్లు మాట్లాడారు. అది అందులో వున్న విశేషంమరి! అంగీకరించలేదా? అంటే అవును అనికాని అది అంగీకరించారా అంటే లేదు అనికాని చెప్పరు. ప్రకాశం పంతులుగారు వార్తేరు సమావేశంలో ఒక విషయాన్ని తెచ్చి మధ్యలో పెట్టారు. ఏదో research చేసి నీరాబుడ్లు అనేవి వస్తున్నాయి వాటిద్వారా

దేశంలో నీరాను యింటింటికి అందజేయగలము అనేది ఆలోచిస్తున్నాం అన్నారు. అది ఆలోచనలో ఉందిఅన్నారు ఇప్పుడు మన మద్యనిషేధ శాఖా మంత్రిగారుకూడా మరొక చిన్నవాగ్దానాన్ని ఇట్లు విశిరేశారు. వారు ఇప్పుడు ఎంతబాగా ఉపన్యాసాలు ఇవ్వడం నేర్చుకొన్నారంటే అది ఎవరికీ అందకుండా పొందకుండా ఇవ్వడం నేర్చుకున్నారు.

The Hon. Sri S. B. P. Pattabhirama Rao :—Point of explanation, Sir, అది ప్రతిపక్షనాయకులు అంతబాగా అర్థం చేసు కున్నారంటే దాన్ని ఏమిటి అనాలో నాకుఅర్థం కావడంలేదు విస్ప ష్టంగా చెప్పాను. వారు ఎంతోచక్కని స్కీము ఇచ్చారు. దాన్ని అమల్లోపెట్టడానికి, ప్రయత్నిస్తాం, పెడుతున్నాము అనిచెప్పాను. తప్ప కుండా పెడుతుందనికూడా చెప్పాను.

Sri T. Nagi Reddi :— పోనియ్యండి. తప్పకుండా పెడతారని అన్నారు. వారి ఉపన్యాసంలోని కొన్ని వాక్యాలు చదువుతాను. "సాధ్యమైనంత త్వరలో దానిని అమలుచేయాలి, కొంతకాలం తప్ప కుండా దానికి ఇవ్వాలి" అన్నారు. ఆకొంత ఎంత కొంతో ఎవరికీ తెలయదు. అది సాధ్యమైనంత త్వరగా......

The Hon. Sri S. B. P. Pattabhirama Rao:—దానికి machinery తయారుకావాలి, అది రావాలి. మీరు అనుకొన్నంత మాత్రాన అవుతుందేమోకాని, నాకు సాధ్యమయ్యేదిగా కనిపించడం లేదు.

Sri T. Nagi Reddi:—ఈ ప్రభుత్వకాలంలో వరసపెట్టి ఇచ్చిన వాగ్దానాలన్నీ ఏ స్వరూపాన్ని పొందిఉన్నవో, ఆ వాగ్దానాలన్నీ ఏదోవను పట్టాయో, ఇప్పుడు కూడా సాధ్యమైనంతత్వరలో విచారించి, కొంత కాలంలో ఆచరణలో పెట్టగలం, అని మంత్రిగారు ఇచ్చిన ఈ వాగ్దానానికి కూడా విలువలేదని చెప్పడంతప్ప నేను ఏమీ చెప్పతలుచు కొనలేదు. ఎందుకు? సమగ్రమైన స్వరూపం ప్రభుత్వదృష్టిలోలేదు. ఒకనాడు ఒక తాడి గీయిస్తాం అన్నారు మంత్రిగారు. ప్రతి తాటిచెట్టుకు నీరా గియటానికి పాక్కు ఇస్తాం అని అన్నారు. ఆనాడే నేనుఅన్నాను. ఒక్కొక్క తాటిచెట్టుకింద ఒక Police వాడిని నిలపెడతారా? ఆ పోలీసువాడికి కాపలాగా ఉండడానికి ఒక C. I. D. ని పెడతారా? [illegible] ఆతీర్మానం fail అయిపోయింది. ఇంకొక తీర్మానం వచ్చింది. [illegible] అని! [illegible] కొన్నికొన్ని నీరా కేంద్రాలు పెడతామని,

ఆది చెప్పినతరువాత సంజీవరెడ్డిగారు ఒకసారి దానివల్ల ప్రభుత్వానికి చాలా నష్టం వస్తుంది కాబట్టి దాన్ని పెట్టకపోవచ్చు అన్నారు. అది పోయింది. ఇప్పుడు రెండు కేంద్రాలను సూచించారు, ఒకటి కర్నూలులోను, ఒకటి రొద్దములోను. కాబట్టి దినం ఒకమాటతో, దినం ఒక వ్యాఖ్యానంతో, ఒక విచారణతో ఈతంతులు అన్నీ నడుపుతూ, ఒక్క విషయాన్నీకూడా జాగ్రత్తగా ఆలోచించి అమలులో పెట్టలేని ప్రభుత్వం, ఈనాడు ఇచ్చిన ఈ ఆలోచనకు ఏమి విలువ ఉందని అడుగుతున్నాను. ఓట్లసందర్భం వచ్చేప్పటికి ఆలోచనలు ఎక్కువఅవుతాయి. అందులోను ఓటింగ్ దినం వచ్చేప్పటికి మరీ తీవ్రస్వరూపం దాలుస్తాయి నిన్న మొన్నటివరకూ లేని ఆలోచన ఈదినం వచ్చింది ఆ ఆలోచన కూడా ఒకటి ఉంది. అది గవర్నరు ఉపన్యాసంలో ఉంది మంత్రిగారు చెప్పనే చెప్పారు. పామ్‌ఫుర్ కమిటీని ఒకటివేశాం అని రామమూర్తి కమిటి అయిపోయింది. దాని నివేదిక వచ్చివేసింది, దాని ఆచరణ స్వరూపాన్ని చూచాం. ఇప్పుడేమిటయ్యా అంటే, పామ్‌ఫుర్ కమిటీని వేశారు. ఆకమిటీ విచారణజరిపి, ఆ విచారణ రిపోర్టువచ్చి మంత్రిగారి ముందుపడి, దాన్ని ఆలోచించి, దీనికి తగువైనటువంటి ఆయుధాలనన్నిటినీ సేకరించి ఆచరణలో పెట్టేప్పటికి మనమంతా ముసలివాళ్ళమయి ఈAssemblyలో ఉండనే ఉండం అని నాభయం, ఎన్ని కమిటీలు వేసినా నిర్ణీతమైనటువంటి అభిప్రాయాలు చెప్పకుండా తప్పించుకు తిరగడానికి చేస్తున్న ఈ ప్రయత్నములను నమ్మి ఒకసారి అయితే పొరపాటు పడవచ్చు, రెండుసార్లు అయితే పొరపాటుపడవచ్చు. ఎన్నిసార్లు అసెంబ్లీ పొరపాటు పడగలదో అనేవిషయాన్ని జాగ్రత్తగా ఆలోచించిచూస్తే బోధపడుతుంది. ఈదినం ఉదయంనుంచి ఆర్థిక మంత్రిగారు అన్ని సాంప్రదాయాలను గురించి చెప్పారు. ఆ సాంప్రదాయాలలో ఇటువంటి సాంప్రదాయాలను మేము ఎక్కడా చూడలేదే మరి. ఈ సంవత్సరం కాలంలో అలాటి సాంప్రదాయాన్ని ఎందుకు నిర్మించలేదు అని అడుగుతున్నాను. దేశంలో ఉన్నటువంటి ఏమంత్రివర్గంగాని చేయనన్ని వాగ్దానాలను మన ఆంధ్రకాంగ్రెస్ మంత్రివర్గం ఒక్క సంవత్సరంలో చేసింది. ఏకాంగ్రెస్ ప్రభుత్వం చెప్పిన వాగ్దానాలను తిరస్కరించినట్లుగా కాకుండా ఈ కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని వాగ్దానాలను బుట్టదాఖలా చేసింది. అందులోనే ఉంది ప్రధానమైన విషయం. అందుచేత ఈనాడు వాగ్దానాన్ని జ్ఞాపకం ఉంచుకోండని అందరికి చెప్పి, మొన్న మాకు Waltair లో

[Sri T. Nagi Reddi] [6th November 1954

ఓటుచేసిన వాళ్ళు అందరూ ఓటువేయండి, మరొకవాగ్దానం చేస్తున్నాం తీసుకోండి జేబులునింపేస్తాం మేము వాగ్దానాలతో అని చెబుతున్నారు. కాబట్టి Waltair లో ఓటుచేసిన వాళ్ళు అందరు ఈనాడు రామమూర్తి కమిటీ నివేదికను మేము అమలు జరుపకపోయినా మరోవాగ్దానం మీకు చేస్తున్నాం తీసుకోండి - ఈ వాగ్దానం చేబట్టి మాకు ఓటు ఇవ్వండని అడుగుతున్నటువంటి ఈ ప్రభుత్వానికి ఎంత దుర్గతి పట్టిందనే నాకు విచారం. కాబట్టి వాగ్దానాలతో ఏదోవిధంగా తప్పించుకొని తిరగాలని చేస్తున్నటువంటి ప్రయత్నంకాదా? అని అడుగుతున్నాను. అంతేకాదు మేడూరి నాగేశ్వరరావుగారు ఒకమాట అన్నారు. నేను ఆశ్చర్యపోయాను. ఎందుకు ? Assembly హాలులో ఇంతమందిముందు, రికార్డు అవుతూంటే అటువంటి ఉపన్యాసాన్ని ఇవ్వకలిగారే అని. కమ్యూనిష్టులు ఎన్నికలలో ఒక ఓటుకు ఒక ఆవు, అయిదు ఎకరాలు ఇస్తాం అని చెప్పారే, మేము రాజకీయంగా త్యాగాలుచేసిన వాళ్లకు పది ఎకరాలుఇస్తే నష్టమా? అని. కమ్యూనిష్టులు ఒకవోటుకు ఒకఆవు, అయిదు ఎకరాలు ఇస్తారు అని చెప్పినట్టుగా ఎక్కడో ఎవరో చెప్పారని చేసినటువంటిదాన్ని గురించి నేను వ్యాఖ్యానించ తలుచుకోలేదు. ఋజువులు లేని మాటలను గురించి ఎన్నయినా మాట్లాడవచ్చు కాని కాంగ్రెస్ నాయకులు దుగ్గిరాల ఎన్నికలలో గుంటూరుజిల్లా కాంగ్రెస్‌పార్టీ తరఫున, Dasson Press తెనాలిలో అచ్చువేసినటువంటి కరపత్రంలో వ్రాసిన విషయాన్ని మీముందు పెడుతున్నాను. "సమగ్రమైన భూశాసనంచేసి, 25 ఎకరాల భూమికంటె ఎక్కువ లేకుండాచేసి, కోఆపరేటివ్ ఫారమ్‌లద్వారా దున్నేవారికి భూమిపై హక్కును కల్పించుచున్నారు" అని అందులో ఉంది. ఎవరు? కాంగ్రెస్‌వారు. అయితే భూసంస్కరణలు తీసుకురండి అని మెమోలో చెబుతున్నా ఈ కాంగ్రెస్ మంత్రివర్గం వారు అందుకు పూనుకోవడంలేదు. దానికితోడు కమ్యూనిష్టులు ఒక్కొక్కరికి ఒకఆవు, ఒక్కొక్కరికి 5 ఎకరాలు, ఇంకొక స్వరూపంలో చెప్పాలంటే, పెళ్ళికానివారికి రంభలాంటి స్త్రీని ఇస్తాం అంటున్నారని ప్రచారం చేస్తున్న కాంగ్రెస్‌వారి విధానం ఎటువంటిదో గమనించండి. సత్యదూరమైన విషయాలనుగురించి ఎక్కువగా నేను ప్రస్తావించ తలుచుకోలేదు. ప్రజానీకం అర్థంచేసుకోకలదు. కరపత్రంలో ఉన్నవాటిని మాడి వదలిపెట్టి, ఎక్కడో ఏనాడో, చేశాడని, ఒకరిపేరు చెప్పి నీవు ఇట్లా చేశావని చెప్పటానికి వీలులేదు. ఫలానా నాగిరెడ్డి, ఫలానా

హనుమంతరావు, ఫలానా వ్రల్లా రెడ్డి, ఫలానా మీటింగ్‌లో ఫలానా తేదీనాడు అయిదు ఎకరాలు ఇస్తాం, ఒక ఆవు ఇస్తాం, ఒక రంభలాంటి స్త్రీని యిస్తాం అని చెప్పి ఉంటే ఆ తేదీ, ఆవూరు చెప్పి, ఇదిగో ఫలానా చోట నీవు చెప్పావని చెప్పడానికి చేతకాక ఆ విధమైన దుష్ప్రచారాన్ని చేస్తున్నటువంటి కాంగ్రెస్‌వారికి నేను ప్రత్యేకంగా చెప్పకలిగింది ఏమీ లేదు.

శ్రీ నాగభూషణంగారు లేచి, భూములను పంచుతే యీ సమస్య పరిష్కారం అవుతుందా? అది మీ కార్యక్రమము, అది మీ పద్ధతి అని అక్కడినుండి వెక్కిరిస్తే, ఆపార్టీకే చెందిన శ్రీ మేడూరి నాగేశ్వరరావుగారిని గెలిపించుకోనడానికి గాను గుంటూరు జిల్లాలో Congress Committee వారు 25 ఎకరాలకు హెచ్చుగా ఎవరికి వుండనివ్వకుండా మేము తీసివేసి ప్రజలకు పంచిపెడతాము, యిప్పుడే పంచిపెడుతున్నాము, కాబట్టి votes వేయండి అని చేసిన ప్రచారానికి యిక్కడ దృష్టాంతము మన కళ్ళయెదుట వుండగా, అనవసరమైన దుష్ప్రచారము తగదు. దానిద్వారా ప్రజలను మీరు యేమాత్రం నమ్మించటంగాని, మోసపుచ్చటంగాని జరుగదు అనేది కొంచెం జ్ఞాపకం వుంచుకోవాలి. ఆ పద్ధతిన ... (interruption).

Sri Pragada Kotaiah :—మన నాగిరెడ్డిగారు మాట్లాడుతూ యిప్పుడు యేదో పెండ్లికానివారికందరికి రంభలను యిస్తామని చెప్పారు. అదియేమైనా కాగితంమీద వారు అచ్చువేసి వారికి పంచిపెట్టిరా? లేక వారువూహించారా ?

Sri T. Nagi Reddi :—తి రు ప తి లో ఉపముఖ్యమంత్రిగారు యిచ్చిన వుపన్యాసాన్ని ఆంధ్రపత్రిక ప్రకటించి, comment చేసింది. అవి అన్నీ పత్రికలలో వున్నవి. శ్రీ ప్రగడ కోటయ్యగారికి అటువంటివి కానరావు. శ్రీ ప్రగడ కోటయ్యగారికి అటువంటివి అవసరము లేదు. కాబట్టి శ్రీ ప్రగడ కోటయ్యగారికి కళ్లు వుండిమాత్రము వుపయోగము యేమిటి? అని అడుగుతున్నాను. కాబట్టి యిప్పుడు (interruption).

Sri Pragada Kotaiah :—I am taking very serious objection to that.

Sri T. Nagi Reddi :—Yes, you can take a number of objections.

[6th November 1954

Sri Pragada Kotaiah :—No, no, Sir. ఇప్పుడు వారు చాలా అసభ్యంగా మాట్లాడుతున్నారు. ఇతరులు అసభ్యంగా మాట్లాడుతున్నారనే ఆరోపణలను తరచుగా చేస్తూవుంటారు ఇవతలవారి వుపన్యాసములను చెడగొట్టడానికి. ఇదికూడా సభ్యమేనా? అని అడుగుతున్నాను నాకేదో రంభను యిస్తామని చెప్పటంకూడా సభ్యమా? అనేటటువంటి విషయాన్ని అధ్యక్షులవారిని తెలుప గోరుచున్నాను. (interruption).

Sri T. Nagi Reddi :—ఆ ప్రశ్నను వేసినటువంటివారే తిరిగి చూచుకోవాలి. Party సభ్యులు కాని వారందరినీ party సభ్యులుగా తెచ్చివుండగా, యెక్కడో అయిదు యెకరాలు వున్నాయని నిరూపించలేక, నిరూపించ ప్రయత్నమూలేక, యిక్కడకువచ్చి ఒక general statement యివ్వగలిగినటువంటి మిత్రుల సభ్యత నాకు తెలుసు. అది వేరేసంగతి. నిరూపించుకోడానికి వీలైన విషయాలుతప్ప, వేరేమీ నేను చెప్పదలచుకోలేదు. ఇక్కడ నేను మాట్లాడినటువంటి మాటలను అచ్చయివున్నటువంటి విషయాన్ని నిరూపించడానికి సిద్ధమయ్యే నేను చూపించాను. కాబట్టి (Interruption)

Sri Pragada Kotaiah :—చాలా అసందర్భమైన విషయాలను, అసత్యమైన విషయాలను వారు చెబుతున్నారు. వాటిని ఒకప్పుడు నిరూపించలేకపోయారు. వారు పదజాలాన్ని గుప్పించినంత మాత్రముచేత ప్రయోజనములేదు.

కమ్యూనిష్టులకు సంబంధించినటువంటివారు యేవిధంగా రాజకీయ బాధితులవలె పొలాలు తీసుకొన్నారో వారి పేర్లు మొన్న స్పష్టంగా చెప్పబడినవి. ఇప్పుడు లచ్చన్నగారుకూడా 30 ఎకరాలుగల కొమ్మినేని వెంకటేశ్వరరావుగారు 8 యెకరాలు బంజరుల భూమిని యేవిధంగా ఆక్రమించుకొన్నారో చాలాస్పష్టంగా చెప్పారు.

Mr. Speaker :—Please take your seat. All this is irrelevant. It is not a point of order.

Sri T. Nagi Reddi :— వారి పార్టీసభ్యులే కాదు అని చెప్పినా నమ్మకపోతే ప్రపంచం చేయగల్గింది యేమీలేదు. ఆసంగతి అక్కడవున్నవారికి తెలుసు. కాదు, కాదు అని చెప్పినతరువాత, నాకు సంబంధములేదని చెప్పినతరువాత, అటువంటి భూమిని తీసుకొనివుంటే, పంచి[illegible]కి సిద్ధంతమ్మని మేము కోరుతున్నప్పుడు, ఆ భూమిని ప్రభుత్వ

మును దీసుకొమ్మని, తీసుకొని సామాన్య ప్రజానీకానికి పంచి పెట్టమని మేము కోరుతూ వున్నప్పుడు, కాదని చెప్పగల్గితే యేమి వుపయోగం ? కాబట్టి అసభ్యమైనటువంటిది, యీనాడు నిరూపించలేనటువంటిది, మాట్లాడి ఏమి ప్రయోజనం ఈవైపునుంచి మేము కాదనే విషయం గుర్తించుకోవటం మంచిది.

"ఎప్పుడైనా యెన్నికలు చూచినారా ? ప్రజలు అంతా మారి పోయారు అందరూ మావాళ్ళే నిన్న మొన్నటి దేశంకాదు, యీనాటి దేశం" అనిఅన్నారు ఎప్పుడూ దృష్టాంతాలతో చెప్పటంచేత కానప్పుడు, ఒక assertion అనేటటువంటిది పనిచేస్తూవుంటుంది. అందులో మన ఉప ముఖ్యమంత్రిగారి assertions వున్నాయే, చాలా గట్టిగా ఉంటాయి. ఆయన assertions తోనే యింతవరకూ జరుపుకొంటూ వచ్చారు. దానినిబట్టే మొన్న "ప్రజలు, ప్రజలు" అంటున్నారు వారు "మా ప్రజలు" అని అన్నారు.

పోనీ, మన ఆంధ్రదేశములో కొన్ని bye elections జరిగిన సంగతి అందరికీ తెలుసు. రెండే bye elections తీసుకొందాము. అన్నీ తీసు కొందాము. ప్రభుత్వ లెఖ్ఖలు మీచేతిలో వున్నాయి ఆలెక్కలు తీసుకువచ్చి యిప్పుడు చూచినట్లైతే, ఆంధ్రదేశములో జరిగినటువంటి bye elections అన్నిటిని లెక్కగట్టి, ఒక్కొక్క bye election లోనూ, అన్నిటిలోనూకూడా లెక్కగట్టి, general elections లో ప్రతిపక్షానికి ఆయా నియోజకవర్గాలలో యెన్ని వోట్లువచ్చాయో యీ bye elections లో యెన్నివోట్లు వచ్చాయో తెలుసుకోవచ్చు.

సంజీవరెడ్డిగారి నియోజకవర్గం తీసుకొందాము కాళహస్తి నియో జకవర్గం అది. General Elections లో Communists బ్రహ్మాండమైన sweep చేసిన సందర్భంలో, అక్కడ గెల్చి యెన్నికైనటువంటి శ్రీ బల రామరెడ్డిగారు, మొన్న సంజీవరెడ్డిగారు గెల్చినదానికన్న యెక్కువ వోట్లతో యెక్కువ percentage of majarity తో గెలిచారు. ముఖ్య మంత్రి కాబోతున్నారనేటటువంటి దశలో ప్రజలంతా వుర్రూత లూగుతున్నప్పుడు, వీరే అధికారంలోకి రాబోతున్నారనే ప్రచారం బ్రహ్మాండంగా జరుగుతున్నప్పుడు, ఆ జరిగినటువంటి యెన్నికలలో వచ్చిన ఫలితం యేమిటి ? బలరామరెడ్డిగారికి వ్యతిరేకంగా నిలబడిన వ్యక్తికన్న, సంజీవరెడ్డిగారికి యెదురుగా నిలబడినటువంటి వ్యక్తికి

ఎక్కువ వోట్లు వచ్చాయి. అయితే percentage of votes తీసుకొన్నప్పుడు దీనిని యేమనాలి ?

దగ్గిరాల యెన్నికలు తీసుకొందాము. ఇది మొన్న మొన్ననే జరిగింది దానిసంగతి మనం చూచాం. General Elections లో వచ్చిన వోట్లు యెన్ని ? మొన్న యెన్నికలలో వచ్చిన వోట్లు యెన్ని ? వారికి యెన్నివోట్లు వచ్చాయి. కమ్యూనిష్టు అభ్యర్థి మాత్రమేకాక మరి ఇద్దరు అభ్యర్థులు పోటీకి నిలబడినటువంటి ప్రదేశము అది. అక్కడ వచ్చినటువంటి votes ఇదివరకటికన్న యెక్కువగా వచ్చాయన్న సంగతి వారికి తెలుసు.

పోనీ రామచంద్రపురం యెన్నికలు తీసుకొందాము. ఈ ఒకసీటే ప్రతిపక్షం గెల్చిందన్న సంగతి వారికి తెలుసు. కాబట్టి మొత్తం యేదో అంతా అయిపోయిందని అనుకొంటూ, వున్నదానికి దృష్టాంతాలతో సమాధానం చెప్పుకొనేదానికన్న యేమి చేయగలం.

పోనీ ఒక దృష్టాంతము, నా జిల్లాయే తీసుకొందాము. శ్రీ వేమారెడ్డిగారు గెల్చినటువంటి నియోజకవర్గంలో, కదిరి పట్నంలో జరిగినటువంటి Panchayat Board యెన్నికలలో కమ్యూనిస్టులు గెలిచారు. తరువాత ఒకప్పుడు (Interruption).

దానినిగురించి, దీనినిగురించి general గా "అంతా మాదే" అన్న assertion చేయకండి అని ఎందుకు చెబుతున్నామంటే, యీనాడు జరిగినటువంటి Panchayat Boards యెన్నికలలోగాని, By-elections లోగాని మన ఆంధ్రదేశం మొత్తంమీద తీసుకొని చూచినట్లైతే మనకు కనబడుతున్నది యీనాడు ఆంధ్రదేశప్రజలలో, బ్రహ్మాండమైనటువంటి ఒక నిస్పృహ, నిరాశ, అశాంతి. దానికి ప్రధానమైన కారణం ప్రభుత్వవిధానమే. దానికి ప్రధానకారణం, ప్రభుత్వముయొక్క పరిపాలనా పద్ధతి అని చెప్పి, ప్రభుత్వము గుర్తించకపోతే మాత్రం ప్రభుత్వం బాగుపడటం అనేది జరుగదు. ఈ ప్రభుత్వము బాగుపడకపోతే వచ్చే నష్టం దేశానికి, ప్రభుత్వానికి అనేటువంటి విషయాన్ని మరచిపోవద్దని చెప్తున్నాను.

**Sri G. Nagabhushanam** :—What about Tamil Nad ?

**Sri T. Nagi Reddi** :—Regarding Tamil Nad, I will be able to tell you a long history, a very big history, how the

elections were conducted by marking; they have removed all the important methods of voting

Tamilnad లో, పెట్టెలకు గుర్తులువేసి వోట్లువేయాలని ప్రజలను అడిగినట్లయితే ఆపెట్టెలలో వోట్లు జాగ్రత్తగా వేస్తారని, ప్రతిఒక్క-వోటరూ ఒకకాగితం తీసుకొని, దానిలో మార్కు చేయాలని పెట్టెలో వోటు వేయాలని చెప్పారు మార్కు చేయలేనటువంటివారు వోటర్లలో చాలామంది ఉన్నారు. మనదేశంలో Congress వాళ్లు చాలామందికి చదువు చెప్పించారుకదా? యీఅయిదుయేళ్ళలోనూ. అందువల్ల అందరికీ చదువు వచ్చుననే అనుకొంటున్నారు. చదువురానివాళ్లను ఆవిధంగా మభ్యపెట్టి వోట్లు వేయలేకుండాచేసి, ఆవోట్లు అన్నిటినీ, ఆనాడు invalid చేసి, సామాన్యమైనటువంటి ప్రజానీకపు వోట్లనన్నిటినీ, కూడా రద్దుచేయడానికి ఏర్పడిన ప్రభుత్వచర్యయే కారణము అది అంతా ప్రపంచానికి తెలుసు కాబట్టి, చదువుకొనినటువంటి, మల బారుదేశంలో యెప్పుడైతే మార్కింగు వోట్లు వేయవలసివచ్చినదో అప్పుడు మలబారు కమ్యూనిష్టులు sweep చేసిన సంగతి మరచి పోయారా? అందరికీ తెలుసు. కాబట్టి, యీవిధంగా యీవిధమైన ప్రచారంవల్ల వచ్చినటువంటి వుపయోగము చాలాగలదు (Interruption)

The Hon. Sri N. Sanjeeva Reddi :—I will appeal to the Members to allow the Leader of the Opposition to speak so that we must have ehance of replying.

Sri T. Nagi Reddi :—No, let them disturb. I have no objection to it. The dirturbance will only help me, because it will help clarify matters. మలబారు సంగతి అంతా అనుకొనట్లే పత్రికలలో వచ్చినది. 24 సీట్లు కమ్యూనిస్టులకు, కమ్యూనిష్టులు బలపర్చి నటువంటివాళ్లకు వస్తే కాంగ్రెస్‌కు seats పన్నెండో పదహారో వచ్చి నట్లు చూచాము. దానినిగురించి నేను చెప్పినా నమ్మపోయినట్లైతే, దానిని నమ్మకూడదని నిర్ణయించుకొన్న తరువాత దానికి యెవ్వరూ యేమీచేయలేరు. నిద్రపోయిన వానిని లేపవచ్చునుగాని, నిద్రపో తున్నానని అనుకొంటున్నవాడిని మాత్రం లేపుతేమాత్రం లేస్తాడా.

ఇక "Madras Mail" ఒక editorial వ్రాసింది. Tamilnad communists వోడిపోయారని అనుకొంటున్నారు, వారికి general elections లో వచ్చినటువంటి వోట్లకన్నా యెక్కువ వోట్లు వచ్చినవి

సుమా! ఆ విషయాన్ని మరచిపోవద్దు, అని Mail పత్రిక editorial వ్రాసినటువంటి సంగతి మనం మరచిపోరాదు

"ఈ దినం యీమద్యపాన నిషేధంవల్ల బ్రహ్మాండంగా యెంతో చేశాము, ప్రజలు యెంతో బాగుపడ్డారు, అనేటటువంటిది కూడా వచ్చింది ఈ ఆరుసంవత్సరాల కాలంలో నిరుద్యోగసమస్య పెరుగుతోందా? తగ్గుతోందా? ఈ ఆరుసంవత్సరాల కాలంలో ప్రజలయొక్క అప్పులూ, నష్టాలూ పెరిగినాయా? తరిగినాయా? ఈ ఆరుసంవత్సరాల కాలంలో వ్యవసాయ కూలీల కూలీలు యిప్పటికీ తగ్గుతున్నాయా? తగ్గుముఖం పడుతున్నాయా? లేదా? అనే విషయాలు ఆలోచించండి. ఈ ఆరు సంవత్సరాల కాలంలో ప్రభుత్వenquiry reports ను బట్టి చూచినా, ప్రభుత్వము సూచించినటువంటి పద్ధతులనుబట్టి చూచినా, దేశంలోని వ్యవసాయ కూలీల సంఖ్య పెరుగుతోంది. దేశంలో వ్యవసాయ కూలీలయొక్క కష్టాలు పెరుగుతున్నాయి. దేశం మొత్తంమీద యీనాడు ఆర్థికంగా అట్టడుగున పడిపోయినటువంటివాళ్లు నానా అవస్థలకు గురిఅవుతున్నారు. "బాగుఅయిన ప్రదేశం యెక్కడా లేదు" అనే సంగతి మనం ఒక్కసారి చూచినట్లైతే బోధపడుతుంది. ప్రభుత్వము తమ రిపోర్టులనూ నమ్మక, తాము నియమించినటువంటి experts యిచ్చినటువంటి కారణములనూ నమ్మక, దేశంలో దీనివల్ల యెంతో మంది బాగుపడ్డారని ఒక general sweeping remark చేసినంత మాత్రమున బాగు అయినదని అనుకోవడం చాలాపొరపాటు. ప్రజలు బాగుపడ్డారని చెప్పుకోనడానికి ఎంతమాత్రం వీలులేదు.

సామాన్య ప్రజానీకాన్ని పోలీసులయొక్క చేతుల్లోకి లాగారన్న సంగతి తెలుసుకదా! అయినప్పుడు సామాన్య ప్రజానీకము పడుతున్న బాధలను లాభము పొందడానికి వీల్లేదనే చట్టాలన్నిటిని విస్మరించి లాభము లేదు. కనీస వేతనాల చట్టము చేయాలని ప్లానింగు మంత్రిగారు ఎప్పుడో 8 నెలల క్రిందట చెప్పారు. కాని ఈ నాటికి చట్టమును తీసుకు రావడానికి ప్రయత్నము చేయలేదు. దానినిగురించి మాత్రము బీద ప్రజలమీద ఏదో పాపము దయవున్నట్లుగా ఎక్కువగా హృదయవేదన పొందడము మాత్రం జరిగింది. ఈ హృదయావేదన సదుద్దేశం [illegible] అయితే [illegible] తగినటువంటి ఆచరణ విధానము [illegible] Good will [illegible] ఉపయోగపడదు. పేదప్రజలకు

ఉపకరించే పద్ధతులను ఈ ప్రభుత్వం అమలుచేయకపోవడంవల్లనే ప్రజలు సత్యాగ్రహం చేయవలసివచ్చింది. ఈ సత్యాగ్రహాలన్నింటికి కారణం యాజిటేటర్లేనని ఈనాడు ఒక వంతపాట పాడుచున్నారు బ్రిటిషువాళ్లూ ఈమాట చెప్పారు. ఇదిఒక పొలిటికలుగా కొంతమంది చేస్తున్నటువంటి కార్యక్రమము అని ఆనాడు చెప్పారు గ్లాడ్‌స్టన్ రోజుల్లో ఆయనకూడా ఆమాటే అన్నారు మనము మరచిపోయాము. ప్రతి భూర్జువా దేశం లోను ఇదిఅంతా యాజిటేటర్సు చేస్తున్నటువంటి కార్యక్రమము అని, కాని తమవల్లనే జరుగుతున్నటువంటి కార్యక్రమ విధానము కాదు అని అనుకుంటూవుండడము, పరిపాలకవర్గముయొక్క అలవాటు. జైళ్లలో నుంచి రాజీనామయిస్తే అయ్యా మేము వారిని రాజీనామ యివ్వమని బలవంతము చేయలేదు, వాళ్లంతట వాళ్లే యిచ్చేశారు, వాళ్లంతా వేళ బయటకు వచ్చేశారు అని ఎంత న్యాయంగా చెబుతున్నారోచూస్తే చాలా విచారము వేస్తుంది కాబట్టి ఇదిమాత్రము నేను యిక్కడ చెప్పకతప్పదు. జైళ్లనుంచి వచ్చినవాళ్లు హృదయపూర్తిగా క్షమార్పణ ఇచ్చి 'మేము చేసినది తప్పు' అని అంటున్నారనడము పొరపాటు. బళ్ళారి జైల్లో ఒక్కొక్కరికి ఒక బక్కెట్టు నీళ్లుకూడా యివ్వకుండా అవస్థలు పాలుచేసి మరి యిక్కడ వుండేటట్లయితే మీచేతను ఈ పనిఅంతా చేయిస్తాము, 'మీరు రాజీనామా యిస్తే 30 వ తేదీలోపల యివ్వండి, లేకపోయినట్లయితే ఆ తిరువాత నరకయాతనలు అనుభవించాల్సి వస్తుందని' జైళ్ళ అధికారులు వాళ్ళను బెదరించి రాజీనామాలు యిప్పించి బయటకు పంపించినటువంటి దృష్టాంతరము ప్రజలవద్ద దొరకుతుంది. ఈవిధంగా బయటకు వచ్చినవాళ్లు అందరూ ప్రభుత్వం చేసినటువంటి గాయాలు మరచిపోయినారనుకుంటున్నారు. వాళ్లు జీవించి వున్నంత కాలం వారిహృదయాల్లో వున్న ఆ గాయములు మానవు. ఆ గాయములను మరీ రేకెత్తించారు, మానకుండా ఆవుండును మరీ గోకిపెట్టారు. అది మానవ హృదయానికి సంబంధించిన వుండు. అటువంటి వుండ్లను రేపడం మంత్రివర్గానికి అలవాటు. 19 మంది వుండవలసిన బాపట్ల జైలులో 25 మంది, 50 మంది, 60 మంది వరకు పెట్టారు. అచట వాళ్లు పండుకొనుటకే వీల్లేదు. ఒకళ్ళ కాళ్ళమీద ఇంకొకళ్ళు కాళ్లు వేసుకొని పడుకోవలయును. ఆగదిలో ఒక్క చాపకూడా లేదు. ఒక చాపకూడా ఇవ్వడానికి ప్రభుత్వానికి వీలులేకపోయింది. వాళ్లు మంత్రాగాలంటే లోపల ముంతలులేవు. వారు కాలకృత్యాలు

డానికి అవసరమైన ముంతలులేవు. నేను కళ్ళారా చూసినటువంటి విషయ మున్నది అప్పటికి సత్యాగ్రహానికి సన్నాహాలు ప్రారంభమౌతున్నాయి. లెక్కలేనంతమంది జైళ్ళలోనికి వస్తున్నారు చాపలు యివ్వడానికి చేతకాలేదు ప్రభుత్వానికి వచ్చినవారికి చాపలు యివ్వాలికదా? కాబట్టి వాటిని పెట్టుకొనివుండాలనే రాజనీతి లేకపోయింది. మనం అంతా జైళ్ళకు వెళ్ళినప్పుడు చాపలు ఎట్లా పరుగెత్తుకొని వచ్చినాయో, బ్రిటిషువారు వున్నటువంటి రోజుల్లో? మనం అధికారంలో వుండగా అవి ఎందుకురావు అని అడుగుతున్నాను.

**The Hon. Sri T. Viswanatham:**— అధ్యక్షా, ఈ విషయం గురించి నేను ఎంక్వయిరీ చేస్తున్నాను అందులో ఎవరి అశ్రద్ధ అయినా వున్నట్లయితే చర్య తీసుకుంటాను. హెచ్చుమంది వున్నటువంటి సంగతి మాత్రము తెలిసింది. మిగిలిన అశ్రద్ధ ఏమైనా వున్నట్లయితే మేము తగినచర్య తీసుకొంటామని చెప్పి ఇంబాక మనవిచేశాను. అందుచేత అక్కడకు అది వదలటము మంచిది.

**Sri T. Nagi Reddi:**—నేను వెళ్ళివచ్చిన తరువాత ప్రభుత్వానికి ఎన్నో ...

**Sri N. V. L. Narasimha Rao:**—నేను చర్య తీసుకుంటాను అన్నారు. వారు ఎవరిమీద చర్య తీసుకుంటారు. జైలర్లమీదనా? ప్రిజనర్లమీదనా? ఎవరిమీద?

**Sri T. Nagi Reddi:**—మనం అందరము జైళ్లలో వుండి వచ్చి నట్టివాళ్లము. జైళ్లలో వుండడము ఎంతో కష్టమని మనకు తెలుసు. రోజుకు నాల్గుగంటలు వాళ్లను బయటకు వదలి, మిగతా 20 గంటలు జైలుగదిలో పెట్టి తాళమువేసి బంధిస్తున్నది ప్రభుత్వం. జైళ్ళలో కనీస సదుపాయాలు చేయాలని చెప్పిన కాంగ్రెస్ వారు ఆ విధానాల్ని కూడా ఆచరణలో పెట్టలేకపోయారు. ఈనాటికి పెట్టలేదు. అక్రమ పద్ధతి ఆచరణలో పెట్టి జైళ్లలో వున్నవాళ్ల చేత రాజీనామా లిఖింపించి, అందరూ రాజీనామా యిచ్చేశారు అని చెప్పుకోవడం ఎంతమాత్రం సబబుకాదు. ఈనాడు జరుగుతున్నటువంటి వుద్యమాలకు ప్రధానమైన బలము ప్రజల హృదయాలలో కలిగించినటువంటి గాయాలు అని మనవి చేస్తున్నాను. గిల్లి, అవహేళన చేసినటువంటి గాయాలు వున్నాయి. అవి

మాత్రం మానవు 1952 లో సంజీవరెడ్డిగారు చెప్పినట్లు గతఎన్నికలలో మా పాపపుచరిత్ర చాలావుంది అన్నారు మా పాపపుచరిత్ర కాదు. వారి పాపపుచరిత్రేనని కళ్లారా చూస్తున్నాము. చింతబరికెల దెబ్బలకును గురియైన ప్రజానీకము ఈనాడు ఆంధ్రదేశములో లక్షలాదిమంది ఉన్నారు. ఇంతగా సంజీవరెడ్డిగారు వారి పాపపుచరిత్రను గురించి మాట్లాడటానికి కించెత్తు అయినా పశ్చాత్తాపము చెందకుండా వుండడం శోచనీయము. ఆంధ్రదేశములో కాంగ్రెస్ పార్టీ ఈ మంత్రివర్గానికి వున్నటువంటి కాస్తబలాన్నికూడా త్రోసిపారవేయడానికి చూస్తుంటే ఇది ఎంత ప్రమాదకరమో ప్రభుత్వము గుర్తించలేకపోయినందుకు విచారకరము. ఎవరికైనా అనుభవము అనేటటువంటిది కొంత నేర్పుతుంది. అనుభవమునుంచి నేర్చుకోడానికి సిద్ధంగా లేనటువంటి పార్టీగాని ప్రభుత్వంగాని ఈనాడు అధికారంలోవుంటే ఎంతో ప్రమాదకరము అని గుర్తించాలని కోరుతున్నాను. మొన్న వోట్లు యిచ్చిన సభ్యులందరికి నేను కట్టకడపట విజ్ఞప్తి చేస్తున్నాను. మన అసెంబ్లీలో మన తీర్మానములను ఖాతరుచేయకుండా వుండే ప్రభుత్వానికి మీరు వోట్లు వేస్తారా అని అడుగుతున్నాను. మనం వున్నది ఎందుకు? ఈ అసెంబ్లీని సక్రమంగా నడిపించాలని, ఈఅసెంబ్లీలో మనము చేసినటువంటి తీర్మానములను మనము ఆచరణలో పెట్టాలని శాసనసభ్యులందరు జాగ్రత్తగా ఆలోచించాలి. మనము ఒక తీర్మానాన్ని చేశాము. ఆ తీర్మానాన్ని ఖాతరుచేయకుండా కూర్చున్నటువంటి ప్రభుత్వాన్ని ఈనాడు తీర్మానము చేసినటువంటి మనము అందరము ఈ తీర్మానమునకు వ్యతిరేకంగా వోటు చేయడము అనేటటువంటిది ప్రజాస్వామిక సాంప్రదాయాన్ని నాశనము చేయడమే అవుతుందని గుర్తుంచుకోవాలని నేనుకోరుతున్నాను. ఆనాడు చేసినటువంటి తీర్మానమేకాదు. మనము ఒక కార్యక్రమానికి ఆనాడు వోటుచేశాము. మనము విఫలమై పోయినటువంటి ఒక విషయాన్ని గురించి ఆనాడు చర్చించాము. ఆనాడు విఫలమై పోయినదని ప్రపంచానికి చూపెట్టాము. దానిద్వారా ఆంధ్రప్రజల్లో నూతనమైనటువంటి వుత్సాహము వచ్చింది. ఆ తీర్మానాన్ని ఆచరణలో పెట్టను అని ప్రభుత్వం నిరాకరించింది. వారిని మభ్యపెట్టడానికి నాల్గుమాటలు చెప్పినంత మాత్రాన ఆనాటి తీర్మానానికి వోటుచేసినటువంటి శాసనసభ్యులు ఆ మాటలకు మోసపోయికాని, శాసనసభా తీర్మానాలను ఆచరణలో పెట్టలేని ఈ ప్రభుత్వమే అధికారంలో ఉంటే చాలని ధోరణిలో వోటుచేస్తే

గాని ఆంధ్ర దేశముయొక్క జీవితానికి, ఈనాడు ఆచరణలో పెట్టదలచుకొన్నటువంటి ప్రజాస్వామికానికి సంపూర్ణముగా దెబ్బ తగులుతుంది. జాగ్రత్తగా ఆలోచించుమని కోరుతున్నాను. జాగ్రత్తగా ఆలోచించి ఈ విషయాన్ని గురించి తగుమైనటువంటి చర్య తీసుకొని భారత దేశంలో నిజమైనటువంటి ప్రజాస్వామిక సాంప్రదాయమును సృష్టించుకోడానికి పూనుకొని ఈ అసెంబ్లీలో మనము చేసినటువంటి చర్యలను సమర్థించుకోడానికి అందరి శాసనసభ్యులు వోటువేసి ఈ తీర్మానాన్ని నెగ్గించి. ఈ ప్రభుత్వాన్ని గద్దెనుంచి దించుతారని, దానికి ప్రత్యామ్నాయమైనటువంటి ప్రభుత్వాన్ని ఏర్పాటుచేయడానికి అందరూ శాయశక్తులా కృషిచేయడానికి తోడ్పడుతారని ఆశిస్తున్నాను.

(At this stage the Deputy Speaker occupied the Chair.)

The Hon. Sri N. Sanjeeva Reddi:—అధ్యక్షా, గడచిన 1, 2, 3 తేదీల చర్చకు, 4, 5, 6 తేదీలలో జరిగిన చర్చకు ఎంతో భేదము ఉంది. ఆనాటి ప్రసంగములు ఈనాడు లేవు. అంటే గతమూడు రోజులుకూడా చర్చలు సవ్యముగా జరిగినవి. ఘంట, అర్థఘంట, అయిదునిమిషాలు వచ్చినా ఉపన్యాసములు చాలా బాగా జరిగినవి. నేను ఇతర కార్యక్రమము వల్ల ఇక్కడ లేను. కాబట్టి నిన్నటి ఉపన్యాసములలో సారాంశము తెలుసుకొన ప్రయత్నము చేసినాను. వివరములు తెలియవు కాబట్టి నన్ను క్షమించవలెనని కోరుచున్నాను.

ముఖ్యపాత్ర వహించిన లచ్చన్నగారు, వారిని బలపరుస్తూ నాగిరెడ్డి, తరువాత మిత్రులు కాట్రగడ్డ రాజగోపాలరావు కొంచెము పొడుగుపాటి ఉపన్యాసాలు చేశారు. తక్కినవారు బలపరచారు. పాపము ఏమిచేస్తారు. లచ్చన్నగారు 'ఈ తీర్మానము అమలు పరచలేదు కాబట్టి మీరు అధికారముతో ఉండడానికి వీలులేదు' అని అన్నారు. కాని దానికి విశ్వనాథంగారు సమాధానం చెప్పేరు. కాని వారు ఒప్పుకొనతలచలేదు. అర్థము చేసుకొంటే అదిచాలు.

ఇక మద్యపాననిషేధము గురించి చెప్పవలయును. పట్టాభిరామారావుగారుకూడా వివరముగా మాట్లాడినారు కాబట్టి ఈనాడు మేము చెప్పాగల్గింది ఏమీ లేదు. లచ్చన్నగారు చెప్పినట్లు త్రాగడం దుర్మార్గం కాదని ఎవరూ చెప్పరు. ప్రొహిబిషను సిద్ధాంతానికి వారూ అంగీక

రించారు వారికినాకు తేడా ఎక్కడఉన్నది నాకు తెలియదు. తేడా లేనప్పుడు ఎందుకు ఈ వాదన. ఎక్కడకు తీసుకుపోతున్నారు. తాగుడు దుర్మార్గమని ఎవరు అనరు. ప్రొహిబిషన సిద్ధాంతానికి నేను వ్యతిరేకిని కాను ఈ రెండు సిద్ధాంతాలు వారు అంగీకరించినారు కాబట్టి సంపూర్ణ నిషేధానికి ఎందుకు ఈ తగాదాలు జరుగుతూయున్నవి ప్రొహిబిషనుకు గాను వారుపికెటింగు చేసినారు వారు చెప్పిన tappers కు ఉద్యోగము కల్పిస్తున్నాము ఈ ప్రభుత్వం వారికి అవకాశాలు కల్పిస్తుంది ప్రభుత్వంకొంతవరకు కృషిచేస్తున్నది. నీరా తాటిబెల్లం ద్వారా ప్రయత్నములు చేసినారు ఎంతవరకు సాధించినారో నేను చెప్పలేను సదుద్దేశంతో ప్రభుత్వం కార్యక్రమము ప్రారంభించారు. చెడుఫలితాలువచ్చినవి. రామమూర్తికమిటీ మార్పుకావలెనని అన్నారు. సదుద్దేశముతో ప్రభుత్వం ప్రొహిబిషన అమలుపరిచింది,గాని దానివల్ల లంచగొండితనము పెరిగిందని రామమూర్తికమిటీచెప్పింది రామమూర్తికమిటీ సభ్యుల గొప్పగురించి ఈనాడు ఆనాడు చెప్పారు, పండిత జవహరిలాలు గారి సలహాదారులలో ఒకరు అని అన్నారు. సెక్రటరీగా ఉన్నారు. తాత్కాలికముగా చీఫ్ సెక్రటరీ, గవర్నరుకూడా చేసినారు. కాదనను. వారు పెద్దవారు. గాని ఇది మొదటి కమిటీకాదు. ఇంతకు ముందుగూడా కమిటీలు ఉన్నవి ఇంతకుముందు చేసిన కమిటీ సిఫార్సులు ప్రభుత్వం ఏవైనా అమలుజరుపగలదా ? లచ్చన్నగారిని ప్రార్థించుచున్నాను. వారి సలహా ఎంతవరకు ఉపయోగించవలెను. కరవు ఉంది. ఇప్పుడు ఎక్కువ అయినది అభివృద్ధి అయినది కంట్రోల్సు ఉంటే లంచగొండితనము ఎక్కువ అగుతుంది. ఆహారపదార్థాల విషయంలో కంట్రోల్సు ఉన్నప్పుడు లంచగొండితనము ఎక్కువ అయినది గుడ్డకరువు రోజులలో కూడా లంచము ఇస్తేనేగాని గుడ్డ దొరకడంలేదు. కాని అప్పటి పరిస్థితులలో కంట్రోల్సు తెచ్చుకున్నాము బాధలు పడ్డాము. తరువాత దేశము పట్టుదలగా ప్రయత్నించడంవల్ల ప్రొక్యూరుమెంటు లేవనింగు పోయినవి. నేడు ఆహారముపైన, గుడ్డపైన కంట్రోల్సు లేవు. అక్కడ ఉన్న లంచగొండితనము పోయింది. అదేవిధముగా త్రాగకూడదు అన్నప్పుడు త్రాగుడుకు అలవాటు పడినవారు habit అయినందువల్ల దాసులు అయినందువల్ల దొంగతనంగా త్రాగేవారు. ఇది అంత గొప్ప నేరం కాదేమో అనుకుంటాను. జైళ్లలో చుట్ట, సిగరెట్టు, బీడీ త్రాగకూడదన్నారు. అక్కడ యోగ్యులు మాజీమంత్రులు మాటలాడి

వారుగాని జైలు శాసనములకు వ్యతిరేకముగా వస్తువులు జైలులో చేరుతూ వుండేవి. ఇక్కడ వున్నారు అలాంటి పెద్దలు. విజ్ఞానవంతులు అయినవారు తన అలవాటులకు లొంగిపోతే విద్యావిహీనులు, పేద వారు దానికి లొంగిపోతే ఇది ఏమో ప్రమాదము అయినదని దానిని రద్దు చేయ్యవలెనని లచ్చన్నగారు అంటే నాకు విచారముగా ఉంది. Ex Toddy Tappers కు వృత్తి కల్పించ వలెను. నేను చెప్పేను శాశ్వతముగా మాజీకల్లు గీతవారికి పనులు కల్పించాలని. వారిలో కూడ చదువుకొన్నవారు ఉన్నారు. వారు కూడా శాసనసభ్యులు కావడానికి అవకాశములు ఉన్నవి ఇంకా పైకిపోగలరు. వకీళ్ళగాను ఉద్యోగస్థులు గానువున్నారు. వారి ఆర్థికస్థితి బాగుపరిస్తే వారుకూడా బాగుపడగలరు. దానికి లచ్చన్నగారు సహాయంచేస్తే మేము సిద్ధముగా ఉన్నాము రామ మూర్తికమిటి లంచగొండి తనము పోగొట్టడానికి సూచనలు ఏవైనా చేస్తే స్వీకరించగలము. రామమూర్తి కమిటీవారు లంచగొండితనాన్ని రూపుమాపడానికి కొన్ని సూచనలుచేసారు లంచగొండితనం దేశంలో మధ్యపాన నిషేధంవల్ల ఎక్కువైనది అని అంగీకరిస్తూ, వారు చెప్పిన పద్ధతిద్వారా కాక అనేకపద్ధతుల ద్వారా దాన్ని అరికట్టడానికి మాజీ గీతపనివాళ్ళకు ఉద్యోగం చూపించడానికి ప్రభుత్వం ఆలోచిస్తోంది. ఆ ఆలోచన ఫలితంగానే కొందరి పెద్దలయొక్క కమిటీని ఒకదాన్ని నిర్మాణంచేసి అనుభవజ్ఞులు, యోగ్యులైన వెంకటయ్య గారిని కమిటిలోనికి దీసుకోవడం జరిగింది. కమిటీలో చర్చించాము. అన్ని పథకాలు చర్చించాము. అందులో వెంకటయ్యగారు వున్నారు. All India Palmgur Industries నుంచి గజానన నాయకుగారు ఆ సమావేశానికి హాజరైవారు. ఒక పథకాన్ని ఇచ్చారు. గ్రామగ్రామాన నీరాను ఉపయోగించే పథకం కొద్దిఖర్చుతో గాంధీగారి సిద్ధాంతాల ననుసరించి చేయగల పథకం ఒకటి వారు ఇచ్చారు. వెంకటయ్యగారు వాళ్లకు వృత్తి కల్పించగల పథకం ఒకటి 50 వేలతో ఒకటన్ను చక్కెర తయారుచేయగల ఫ్యాక్టరీ ప్రతితాలూకాలో పెడితే మాజీ గీతపనివారికి వృత్తి కల్పించడానికి వీలు అవుతుందని దేశంలో చక్కెర కొరత తీర్చి అభివృద్ధి చేయడానికి, చక్కెరకై జావా, సుమిత్రలపై ఆధారపడనక్కర లేకుండా వుండే మార్గం ఒకటి సూచించారు. వారు ఉపన్యసించినారు. వారు ఉపన్యసించినపుడు నేను ఇక్కడ వున్నాను. చాలా ఉత్తమమైన సలహా అది. Constructive అయిన సలహా అది, దానిని ప్రభుత్వం

అంగీకరించిందా, లేదా అని అడిగారు. మద్యనిషేధ మంత్రిగారు ఆలోచించి అంగీకరించినాము అన్నారు. ముఖ్యమంత్రిగారి అనుమతి కూడా పొందినాను. నేను చెబుతున్నాను. నూటికి నూరుపాళ్లు ఆ సలహా అంగీకరిస్తున్నాము. ఆసలహా అమలుచేస్తాము చక్కెర తయారు చేస్తే ప్రభుత్వం వద్దనగలదా? ఏ ప్రభుత్వమైనా వద్దనడానికి అవకాశం వుంటుందా? వెంకటయ్యగారు శ్రద్ధతీసుకుని తయారుచేసిన ఈ కార్యక్రమాన్ని పట్టుదలతో జయప్రదంగా చేయాలి అని వారిని ప్రార్థిస్తున్నాను. సవినయంగా, కావలిసినమద్దతు, సహకారం ఇవ్వడానికి ప్రభుత్వం సిద్ధంగావున్నది ఇందుకుగాను కొన్నిలక్షల రూపాయలు ఖర్చైనా రాష్ట్రప్రభుత్వం ఈ కార్యభారాన్ని పూనుకోడానికి సిద్ధంగా వున్నది. వెంకటయ్యగారి ఉత్తమసలహాను అంగీకరిస్తూన్నాం అని మరొక సారి చెబుతున్నాను. ఇంకా కొన్నిలోపాలు వున్నాయి. లక్షలకు చెట్లు వున్నాయి. దేశంలోవున్న చక్కెర కొరత తీరిపోతుంది. ఈ Prohibition Department లో లంచగొండితనం చాలా విపరీతంగా వున్నదని కొందరి ఆక్షేపణ. నేనుకూడా కొన్నాళ్లు Prohibition Minister గా వున్నాను. అంతా సవ్యంగా వుందని నమ్మిన వాణ్ణికాను. సత్యాసత్యాలు తెలుసు. అందులోని అందరూ పవిత్రులనికాని లంచగొండితనం లేదని కానిచెప్పను. ప్రభుత్వం దీన్నిగురించి కూడా ఆలోచిస్తోంది. ఇంతవరకు బైటచెప్పలేను రెండు నెలలకు పూర్వం ఉద్యోగస్థులను కొందరిని పిలిచి ఈడిపార్టుమెంటు లేకపోవడంవల్లనే prohibition జయప్రదంగాజరగడానికి బాగుంటుందేమో ఆలోచించండి, చట్టాలుచేస్తాము; దేవదాసీచట్టం అన్నాం, వీటన్నింటిని separate police పెడుతున్నామా? శాసనంచేసినపుడు ప్రత్యేక ఉద్యోగస్థులనుపెడుతున్నామా? Cr. P. C.లో వున్న అన్నిసెక్షన్లకు ఒకేపోలీసు; ఈprohibitionకు మాత్రం ప్రత్యేకమైన సిబ్బందివేసి కొన్నిలక్షలు రూపాయలు ఖర్చుచేయడంవల్ల ఉపయోగమా, నష్టమా అని పరిశీలన చేసుకొంటున్నాము నష్టమేమోఅనిపిస్తోంది. Prohibition Department లేకుండా చేయాలని ప్రభుత్వం నిర్ణయిస్తే వుండే ఇబ్బందులు ఏమిటి? ఒక రోజునే అందరిని పంపడానికిలేదుకదా? ఉద్యోగంలో వున్నవారందరిని dismiss చేస్తామని చెప్పడానికి ప్రభుత్వానికి కూడాహక్కులేదే? అందుచేత కష్టనష్టాలు ఆలోచించాలని చెప్పాను. Temporary గా వున్నవాళ్ళందరిని పంపడానికి అవకాశంవున్నదా? Permanentగా వున్నవాళ్లలో record బాగా

[The Hon. Sri N. Sanjeeva Reddi] [6th November 1954

వున్నవాళ్లని ఇతరత్రా ఉపయోగించుకున్నా మిగతావారికి proportionate pension ఇవ్వడానికి ఆలోచించండి అని చెప్పాను రెండు నెలలకు పూర్వం ముఖ్యమంత్రిగారు మిగిలిన మంత్రులతో సమాలోచన జరిపినతరువాత జరిపిన చర్యఇది. కానిచెప్పిన వెంటనే కార్యక్రమం జరుగదే? ఈ ప్రభుత్వం చెప్పినమాట తప్పిపోవడమే, వీరికి బాధ్యతలేదు అంటారు. అటుప్రక్కవున్నవారికి మాటలు చెప్పడమే వారిబాధ్యత, ఇటు పక్కన వున్నవారు చెప్పినమాటలు అమలుచేయాలి. అమలు చేయాల్సినవారికి, లేనివారికి తేడావున్నది. అయిదుఎకరాలు ఇస్తాము అనిచెప్పలేదని వారుఅన్నారు నేను అంగీకరిస్తాను చెప్పినవి ఎన్నో వున్నాయి. ఒప్పుకొన్నవి వున్నాయి. వాటిని అమలుచేయాల్సిన బాధ్యత మీకులేదు. ప్రభుత్వంలో లేముఅంటారు. మేము ప్రభుత్వంలో వుండి బైట మాటలుచెప్పడమేకాదు చెప్పినవి ఒకటితరువాత ఒకటిజయప్రదముగా సాధించుకోవటం మాబాధ్యత అందుకే కృషిచేస్తున్నాం. ప్రయత్నం చేస్తున్నాం. రామమూర్తికమిటీనివేదిక ఉద్దేశంలో prohibition అమలుజరగడంలేదంటే పేదవారికి పనికల్పించాలి అని మాభావం. ఇకపోతే పేదవారికి పనికల్పించటానికి వెంకటయ్యగారి స్కీము సంపూర్ణంగా ఒప్పుకుంటున్నాము, మేము machinery కి కూడా ఆర్డర్ ఇచ్చాము. వారు పనిచేస్తున్న factory లో machinery తయారు చేయడానికి ఒప్పుకున్నాం. ఇదిజరిగి ఇప్పుడు నెలరోజులైనది. వప్పుకున్న 10 రోజులకే machinery సృష్టించి మంత్రంతో supply చేయగలరా? వెంకటయ్యగారికి తెలుసు. మేము ఏదిచెప్పినా నమ్మము అన్నవారు చెప్పి లాభంలేదు. పోలీసు ఉద్యోగస్థులు అనవసరంగా ఈ toddy tappers ను బాధపెట్టకుండా కఠినంగా ప్రవర్తించకుండా వుండేట్లు జాగ్రత్తపడతాం అని హామిఇస్తున్నాను -పోలీసు డిపార్టుమెంటు అంతాసవ్యంగా వుందని చెప్పను. కాని పోలీసు డిపార్టుమెంటు లేకుండా ప్రభుత్వాలు నడిపిన దేశంలేదు. ఉత్తమమైన గాంధీగారిసిద్ధాంతాలు నూటికి నూరుపాళ్ళు అమలుజరిగితే పోలీసులేకుండా చేయగలం ఈనాడుకాదు. వారు ఇతర కార్యక్రమాలు చేయవలసిన బాధ్యతలు ఎన్నోవున్నాయి. వాటిలో ఇది ఒకటి వారు ఎవరైనా సక్రమంగా ప్రవర్తించకపోతే, వాటిని సరిగ్గా అమలుజరిపెట్లాచేయడానికి కృషిచేస్తాము అని ప్రభుత్వం తరఫున పోలీసు శాఖ మంత్రిగావున్న నేను హామి ఇస్తున్నాను.

[illegible]కటనారాయణగారు చెప్పినటువంటి చిన్న machine ద్వారా

చక్కెరచేయడం, నీరాసంఘాలు ఏర్పాటు చేస్తాము అని గ్రామాలలో ఎవరైనా పెద్దమనుష్యులు అంటే పంచాయతీబోర్డు ప్రెసిడెంటుగాని లేక యింకెవరైనా జవాబుదారీగల మరొకరుగాని వుంటే వారికి యీనీరా సంఘాల్లో ఉద్యోగాలు యిస్తాం ఈ రెండూకూడా అంటే బెల్లం చక్కెర తయారు చేయడానికి దేశంలోవుండే constructive worker ఎవరైనా వుంటేవుద్యోగులుగాని పెద్దమనుష్యులుగాని ఎవరికైనా యివ్వడానికి సిద్ధంగావున్నాం ఏమయినాసరే యీ ప్రభుత్వం మట్టుకు జవాబుదారీ గల మనుష్యులకేయిస్తుందిగాని అందరికీ యిచ్చి రసాభాసుచేసే కార్యక్రమాని యీ ప్రభుత్వం ఆచరించలేదు అందుచేత కుతంత్ర ప్రయత్నాలు ప్రసంగాలు మాత్రం ఫలించవని నేనుమిత్రులకు చెబుతున్నాను. వారి సహకారం అభ్యర్థిస్తున్నాను. చక్కెరచేయడానికి రండి. మీరందరు కూడా ఒక కార్యక్రమం తీసుకుంటే యిలాంటి factory లను గ్రామ గ్రామాన్ని తాలూకాల లోను స్థాపించి జవాబుదారీ గల పెద్ద మనుష్యులను గాని పంచాయతీబోర్డు ప్రెసిడెంటులనుగాని ఏర్పాటుచేసి యీసంస్థలు స్థాపించడానికి కృషి చేస్తాము. ప్రజాభిప్రాయము ప్రజాభిప్రాయము అని వుపన్యాసాలు యిచ్చేదానికి నేను ఒకటేసమాధానం చెబుతున్నాను. మీరు చెప్పినదే ప్రజాభిప్రాయమా మిమ్మల్ని ఎన్నుకున్న వారే ప్రజలా అని అడుగుతున్నాను. ఏదైనా అర్థజ్ఞానం తెలిసుకున్నవారి ప్రమాదాన్ని గురించి చెప్పాలి నాగిరెడ్డిగారు మాట్లాడుతూ నెహ్రూ రాష్ట్రంలోమద్యపాన నిషేధం అమలు పరచలేదన్నారు. దేశం అంతటా ఒకేసారి అమలు పరచడానికి వీలులేదు. మద్యపాన నిషేధాన్ని ఒక రాష్ట్రం తరువాత ఒకరాష్ట్రంలో అమలు జరపాలని చూస్తున్నారు. నూతనంగా అమలు పరచడానికి, అమలులోవున్న మద్యపాన నిషేధం చట్టం రద్దుచేయడానికి తేడాగుర్తించాలి. ఈసంవత్సరం U. P. లో కూడా మద్యపాన నిషేధం అమలు పరచారన్న సంగతి నాగిరెడ్డిగారు తెలుసుకోవాలి. వెంకటయ్యగారి స్కీమును పరిశీలించి అమలు పరచడానికి సిద్ధంగావున్నాము. అందుచేత ఒకేసారి మద్యపాన నిషేధం రద్దుచేయాలనడం పొరపాటు. ఇక్కడ రాజగోపాలరావుగారు మాట్లాడుతూ ప్రజల విశ్వాసం ప్రజల విశ్వాసం అని రెండు మూడుతూర్లు అన్నారు. ఇక్కడ ప్రజలున్నారు. అక్కడ ప్రజలున్నారు. వారేనా ప్రజల విశ్వాసాన్ని చూరగొన్నవారు. లేక దేశంలోని మిగతావారంతా ప్రజలు కారనే భావిస్తున్నారా? వారు

చెప్పిన దాంట్లో bye-election ల విషయం ఎత్తుకున్నారు ఇక్కడ Leader of the opposition wrong point ఎత్తారు. జాగ్రత్తగా వుంటారనుకున్నాను. ఏ విషయం వారికి వ్యతిరేకంగా వున్నదో దాని గురించి చెప్పారు. ప్రభుత్వం గెలిచినవి ఓడిపోయినవి bye-election విషయం చెబుతున్నాను ఒకటి తరువాత ఒకటి చెబుతాను. మొట్ట మొదట్లో యీ ఆంధ్రరాష్ట్రం ఏర్పడిన తరువాత జరిగిన bye-election కాకినాడలో జరిగింది. కాంగ్రెసు అభ్యర్థిని పెట్టలేదు. అప్పటికి general elections జరిగి కొద్ది నెలలుమాత్రము అయినది. అప్పటి పరిస్థితులలో అభ్యర్థిని పెట్టడం సమంజసంకాదని అను కున్నాను. మీ మాదిరి కాకుండావున్న పరిస్థితి తెలుసుకొని ఒప్పుకునే ధైర్యం మాకుంది.

Sri S. Venkata Rao:— మీరు అభ్యర్థిని పెట్టకపోయినా Schedule Caste Federation వారు పెట్టిన candidate ను బలపరచిన సంగతి సంజీవరెడ్డిగారు మరచిపోకూడదు.

The Hon. Sri N. Sanjeeva Reddi:— ఆనాటి కాంగ్రెసు General elections లో గెలిచిన ఆయన రాజీనామా యిచ్చిన పరిస్థితులలో అప్పటికి కాంగ్రెసు బలం చేకూర్చుకునే తాహతు లేకపోయినప్పుడు ఎన్నికలు వచ్చినాయి. తరువాత పార్వతీపురం ఎన్నికలు జరిగినవి అక్కడ వున్నటువంటి గౌరవసభ్యులు మద్రాసులో చిన్న యింజక్షను తీసుకుని కొద్దికాలంలో చనిపోవడం తటస్థించింది. నాకు వ్యక్తిగతంగా కురువాంగారు స్నేహితులు. 4½ గంటలకు ఆయన ఆస్పత్రిలో వున్నట్టు తెలిసింది 5 గంటలకు యింజక్షను యిచ్చారు. 5-2 నిమిషాలకు చచ్చిపోయారు. వారి స్థానంలో యింకొక కాంగ్రెసు అభ్యర్థి వచ్చారు. ఆనాటికి బలవంతంగా వున్న పార్టీలలో యీ కమ్యూనిస్టు పార్టీ విజృంభన చేస్తున్నది. ప్రభుత్వంమీద అనేక ఉపన్యాసాలు ఆంధ్ర దేశమంతటా చేస్తున్నరోజులవి. కాని అక్కడ ఒకమనిషిని కూడా పోటీ పెట్టలేక పోయారు. ఆంధ్రదేశంఅంతటా విజృంభించిన కమ్యూనిస్టుపార్టీ అక్కడ ఒకఅభ్యర్థినికూడా పెట్టలేకపోయింది. అక్కడ లచ్చన్నగారు మాత్రం K. L. P. తరఫున పెట్టారు. ఎందుకంటే అదివారిజిల్లా, అక్కడ శ్రీకాకుళం జిల్లాలో పోటీగా K. L. P. అభ్యర్థిని పెట్టకుండావుంటే పార్టీ గౌరవానికి భంగకరమని భావించి పోటీపెట్టారు. అప్పుడు ఎన్ని వేల తేడాతో కాంగ్రెసు గెలిచిందో చెప్పలేను కనీసం 28 వేల వోట్ల

majority తో అనుకుంటూ కాంగ్రెసు గెలిచింది. బలవంతుడైన ఒక advocate ను మేము ఒక చిన్న సభ్యుని నిలబెడితే 28 వేల మెజారిటీతో కాంగ్రెసు గెలిచింది. అది కాంగ్రెసు సాధించిన మొదటి విజయము. దేశంలో తలెత్తుకు తిరిగే తాహతు కాంగ్రెసుకు లభించింది అది జరిగాక పుత్తూరు కాంగ్రెసు అభ్యర్థి శాసనసభ్యుడు చనిపోవడం జరిగింది అస్థానం ఎలాంటిది ? లెజిస్లేటివు కవున్సిలు అధికారంలో కొన్నాళ్లున్న రామ క్రిష్ణారెడ్డిగారు 20 వేల వోట్ల తేడాతో ఓడిపోయిన స్థానం అది. అప్పుడు ఆలోచించాము. ఎందుచేత యిక్కడ పెద్దనాయకులే 18 వేలు 20 వేల మెజారిటీతో ఓడిపోయినారు ? ఎందుకు యిక్కడ బలహీనంగా వున్నది. జాగ్రత్తగా పరీక్షించాము కాంగ్రెసు కమిటీ ఆలోచిస్తున్నది. అప్పుడు బయట 5 మంది వర్కర్లువచ్చి బయట కూర్చున్నారు.

నాతో నాయకులు, జిల్లా నాయకులు కాంగ్రెసు నాయకులు మాట్లాడుతూఉంటే వారిని బలపరచడానికి వచ్చిన కాంగ్రెస్ వర్కర్లు బయట కూర్చున్నారు. అప్పుడు నాకొకటి తోచింది. ఈ నాయకులలో ఉన్న కలతలవల్లనే కాంగ్రెసుకు ఈ దుర్గతి ఏర్పడింది. నాయకులవల్ల ఇది అభివృద్ధికాదు, అనుకొని ఆ నాయకులను, వెళ్ళిపొమ్మని అక్కడ workers లో ఒకరిని రమ్మని అభ్యర్థికి nomination file చేయమని అన్నాను. అప్పుడు ఏ అభ్యర్థికి ఎంత బలమున్నదనిగాని. ఎవరికి ఎంత డబ్బు ఉన్నదని గాని ఆలోచన చేయలేదు. ఆ విధంగా ఒక అభ్యర్థి nomination file చేసిన తరువాత హైదరాబాదు కాంగ్రెసు మీటింగు ముగించుకొని election ఇంక 15 రోజులుండగా నేనూ A సత్యనారాయణరాజుగారు మొదలైనవారు అక్కడకిపోయి మకాము వేశాము. ఎవరు అక్కడ పోటీ చేసింది మాతో ? వీరులైనటువంటి దిగ్విజయము సంపాదించినటువంటి, బ్రహ్మాండమైన నాయకులు - కమ్యూనిస్టుపార్టీ వారు, వారొకరె పోటీ చేసింది. ఏ తాలూకాలో కాంగ్రెసు 20 వేలు తక్కువ వచ్చి ఓడిపోయిందో ఏ తాలూకాలో కాంగ్రెసుకు స్థానమున్నదా లేదా అనే పరిస్థితి ఉండెనో ఆ తాలూకాలో రెండే పార్టీలు పోటి చేశాయి. కాంగ్రెసు కమ్యూనిస్టు ఈనాయకులంతా ఈశాసనసభలో కూర్చొని ప్రజావిశ్వాసము మాపైన ఉన్నదని చెప్పే నాయకులంతా పాలకొల్లులో మకాంపెట్టారు. గ్రామగ్రామాలలో ఉపన్యాసములిచ్చారు. Leader of the opposition ఫలితం ఏమిటో వారినే చెప్పమంటున్నాను. 20 వేలతో ఓడిపోయిన తాలూకాలో 13,500 majority తో కాంగ్రెస్ నెగ్గింది.

[The Hon. Sri N Sanjeeva Reddi] [6th November 1954

ఆ seat ఎవరిది ? వారిదే, ప్రతిపక్షీయులదే (Loud laughter in the Opposition Benches) దీనికి ప్రత్యుత్తరం చెప్పలేక తలలు వంచుకోవడం మంచిది. కాని వారు నవ్వుతూ వుంటె నాకు సిగ్గవుతుంది 13,500 లతో ఓడిపోయి, ఇంక వెక్కిలినవ్వు నవ్వుతున్నారు పాపము.

తరువాత రామచంద్రాపురములో ఎన్నిక వచ్చింది. అక్కడఅభ్యర్థి కూడ చనిపోవడం తటస్థించింది అక్కడ K. L. P. పార్టీవారు నిలబడ్డారు వీరికి మన బలాన్ని చేకూర్చినాము అనే కారణంతో కాంగ్రెస్ వారిని పెట్టడం బాగలేదనుకొని మానివేశాము. K. L. P. పార్టీని మాత్రం అక్కడ పెట్టడం తటస్థించింది Withdraw చేసుకో గలిగిన తాహతు మాకు ఉన్నది కాబట్టి మేము withdraw చేసుకొన్నాము. అంతటి మూర్ఖులము కాము అయితే వీరు ఎవరిని నిలబెట్టారు. ఇదిపార్టీ బలమువల్ల జరుగలేదు. కొంతవ్యక్తిగతము గలిగినటువంటి, గౌరవము ఉన్నటువంటి వ్యక్తిని తమపార్టీ తరఫున పెట్టడంజరిగింది. వారుమిత్రులు కొరపాటి పట్టాభిరామయ్యగారు వారిని తమపార్టీవారని చెప్పుకొంటారు. ఆనాడు కూడ వారిపైన వీరు వ్రాసిన వ్రాతలు నాదగ్గర ఉన్నాయి. వారు దుర్మార్గులని మరేమేమో వారిని దూషించి వ్రాసిన జాబులు నాదగ్గర ఉన్నాయి. నాకుతెలుసు ఆవిషయాలన్ని. వారుకూడ చెప్పుతున్నారు. ఈకమ్యూనిష్టు యొక్క పురాతన పాతగాథ వీళ్లు కోసినకోతలు వీళ్లు చేసిన లోపాలు చేసిన దుండగాలు, త్రాగిన రక్తం. సంపాదించిన బంగారము" వీటి లెక్కలన్ని వారిదగ్గర ఉన్నాయి. కాదనలేరు.

తరువాత నాగిరెడ్డిగారు మేమేదో హింసలు చేశామని వారి ఉపన్యాసములో చెప్పుతూయుంటే దూరంనుంచి విని మామీదేమేమో చెప్పుతున్నాడని వెంటనే వినడానికి ఇక్కడికి వచ్చాను. ప్రభుత్వము ఏదో హింసలు చేసినదని అన్నారు. కాని వీటిగురించి ఎంత అలజడి జరిగింది దేశంలో. ఆనాడు మీలో ఒకరుగా ఉండి మీతో భాగస్వామిగా ఉండి మీకార్యక్రమాన్ని అంత అవగాహన చేసుకొన్నటువంటి మిత్రులు చెప్పుతున్నప్పుడు మీరు నవ్వుతుంటే నేనేమిచెప్పను. ఇది వారి చరిత్ర.

తరువాత ఆంధ్రరాష్ట్రం రావడానికి ఒక నెల రోజులుముందు కాళహస్తిలో ఒక ఎన్నిక వచ్చింది దాంట్లో General elections లో [illegible] వోట్లు నాకురాలేదని సంజీవ రెడ్డిగారన్నారు. లెక్కలు

బహుశా మరచిపోయారేమో ఎంతమంది General elections లో అభ్యర్థులు కమ్యూనిస్టు అభ్యర్థికూడా ఉండినారు K.L.P. అభ్యర్థి ఉండినారు. K.M.P. అభ్యర్థి ఉండినారు. కాంగ్రెస్‌తో పోటీకి వచ్చినవారు ఎవరు? లక్షాధికారులు. పేద ప్రజానీకానికి దేవత అయినటు వంటివారు, రైతు కార్మికులకు ఏకైక ప్రతినిధి అయినటువంటి K.L.P. వారు. వారు అప్పుడు ఎటువంటి ప్రచారం చేశారు ఉపన్యాసాలకు propaganda కు ఎటువంటి మైకులు. ఎటువంటి dynamos తెచ్చారు? ఒకరోజు నేను మద్రాసునుంచి వస్తూ ఉంటే, వెళ్ళి dynamos పెట్టుకొని mikes పెట్టుకొని మాట్లాడుతూ ఉంటే, అయిదు మైళ్ళ దూరంలో వినపడు తూంది అటువంటి dynamos, అటువంటి mikes ఆ arrangements అవన్నీ చూస్తే అది సామాన్య మధ్యతరగతివారు చేయగలిగినటువంటివి కాదని చెప్పకతప్పదు. లక్షాధికారులుమాత్రమే చేయగలుగుతారు అన్ని పార్టీలతోను unhappy alliance చేసుకొనిపైగా కమ్యూనిస్టులంటే మా దగ్గరకురాకూడదని చెప్పుతూఉంటారు K. L. P. వాళ్లు ఆనాడు K. L. P. వాళ్లకు నాయకుడు నేను. వాళ్లు Congress లో నన్ను నాయకునిగా స్వీకరించారు. వాళ్ళుపోటీ పెడుతున్న ఆనాడు, వాళ్ళకు నేను Legislative Party లో నాయకుడు, అటువంటి నాయకుని పైన పెట్టారు. అంతేకాదు. దేశమంత ఆగ్రహిస్తూ ఉన్నటువంటి కమ్యూనిష్టుపార్టీతో చేతులు కలిపి వారిసహాయంతోను కొన్నారు. ఇంతమంది కలిసి ఒక అభ్యర్థిని నిలబెట్టారు. ఎంత ప్రచండమైన ప్రచారము. వాళ్ళ ప్రచారానికి డైనమోలు, మైకులు మొదలైనవిలారీలలో తీసుకువచ్చారు. నాకుమిత్రులువచ్చారు నేనుపిలిపించి తెప్పించుకొన్నటువంటివారు కారు. వారంతకువారేవచ్చారు ఊరూరినుంచివచ్చారు ఎక్కడో దూరంగా ఉన్న శ్రీకాకుళంనుండికూడ వచ్చారు. అమాయకులైన రైతులుకూడ వచ్చారు. 70 ఏళ్ళ ముసలవాళ్లుకూడ వచ్చారు. వాళ్ళను నేను రమ్మని చెప్పలేదు వ్రాయలేదు. ఇక్కడి పరిస్థితులగురించి పత్రికలలో చదువుకొని వచ్చారు. అందులో "విశాలాంధ్ర" లో ఏమని వ్రాయబడింది? సంజీవరెడ్డి చిత్తు చిత్తు అయిపోయినాడని, ఒక పత్రికలో, భయపడి పరుగెత్తిపోయినాడని, మరొకదాంట్లో deposit వస్తుందో లేదో అనే అనుమానాన్ని వెలబుచ్చడం, ఇంకొక పత్రికలో ఈ విధంగా వ్రాశారు ఇదంతా చదువుకొని అక్కడ ఉన్నటువంటి స్నేహితులు ఇది నిజమేమో అనుకొని భయపడి వచ్చారు. చాలామంది ఎక్కడెక్కడ

నుంచీనో వచ్చారు. రాష్ట్రం మొత్తంపైన ఉన్న ప్రజానీకానికి అంతా డబ్బు ఇచ్చి పిలిపించుకొనగలనా. ఎవరి జీపుల్లో వాళ్లు ఎవరి కార్లలో వాళ్ళు వచ్చారు అసల అప్పుడు ఎవరెవరు వచ్చారో వాళ్ళను చూడ నైనా సరిగా చూడలేదు అప్పుడు ఎటువంటిరోజులు? మద్రాసురాష్ట్రం నుంచి విడిపోవడానికిగాను Partition committeeలో ఆ స్థితిపంచుకొంటు న్నాము. నేనూ, విశ్వనాధంగారు, లచ్చన్నగారు మద్రాసులో కూర్చొని రోజు రోజుకు ఆస్తులు లెక్కపెట్టుకొంటున్నాము. కాళహస్తి. అభ్యర్థిని అయినటువంటి నాకు ఆసమయంలో, కాళహస్తికి పోవడానికి కూడ వీలుపడకుండా ఉండినది. ఎప్పుడో సాయంకాలం మీటింగు అయిపోయినతరువాత అక్కడికిపోయి ఒక ఉపన్యాసం ఇవ్వడం, మళ్లీ తెల్లవారేసరికి మద్రాసుకు రావడం, ఈవిధంగా ఎన్నిక జరిపాను. ఆసమయంలో నామిత్రులు, కాంగ్రెసు మిత్రులు వచ్చి పనిచేశారని సగర్వంగా చెప్పుకొంటున్నాను. ఆమిత్రులే నాకు ఉన్న ఆస్తి, అప్పుడు నా స్నేహితులంతా వచ్చి పనిచేశారు. వారంతా పత్రికలలో వ్రాసి నటువంటిదాన్ని విని భయపడి వచ్చారు. మన గవర్నరు త్రివేదిగారు కూడ నీవు ఓడిపోతావని అంటున్నారే ఏమి సమాచారమని అన్నారు. నేనదివిని నిజమేనేమో అనుకొన్నాను. కాని చివరకు లెక్కవేస్తే 29½ వేలు నాకు, 14 వేలు ప్రత్యర్థికి వచ్చాయి. ఇన్నిపార్టీలు కలసి ఇంత ధనవంతులు చేరి పనిచేసినటువంటివారికి ఈవిధంగా వోట్లు వచ్చాయి. తరువాత general elections లో ఎన్నివచ్చాయి? 30½ వేలు బల రామరెడ్డిగారికి, అప్పుడు కమ్యూనిష్టుపార్టీకి ఎన్నివచ్చాయి? 45 వేల వోట్లు పోలు అయితే పెద్ద ప్రజానాయకులని, పేదవాళ్ల ప్రతినిధులని చెప్పుకొనే వీళ్లకు 2½ వేలు వచ్చాయి. అతడు మా candidate కాడు అనడానికివీలులేదు (Some interruption by Opposition Members) Nomination withdraw చేసుకొన్నామని అంటున్నారు. చూడండి అధ్యక్షా, ఓడిపోతే withdraw చేసుకొన్నామని అంటారు. గెలిస్తే మేము గెలిచామంటారు ఇదెక్కడి న్యాయము. అసలు withdraw చేసుకొనింది నిజమే అయితే deposit ఎట్లా పోతుంది? బళ్ళో "ఓ న మః" లు చదువుకొనే పిల్లవాళ్ళకు చెప్పినట్లు చెప్తారెందుకు? ఈ rules ఇవన్నీ అధ్యక్షులవారికి తెలియవనా మీఉద్దేశ్యం? అధ్యక్షుల వారికి ఇవన్నీ తెలుసును, వారుకూడా election లో కష్టపడి వచ్చినవారే ఇతరపార్టీల వాళ్ళకు, K. L. P. వాళ్ళకు, చూడండి, ఇది మాబలము

అని అంటున్నారు. ఆ నాయకునుకూడా K. L. P. వాళ్ళ బలంఎక్కడ? 2½ వేలు వచ్చాయి వాళ్ళకు, వాళ్ళకు 8½ వేలు, K M. P. వాళ్ళకు 3½ వేలు, మొత్తం అన్నీ కలిపి, 14 వేలు వచ్చాయి. లెక్కలువేసి ఏదో Mathematics student కాదను కొంటాను Leader of the opposition.

**Sri T. Nagi Reddi**:—Point of information Sir ; I have just tried to add the figures ; సంజీవరెడ్డిగారికి 29 వేలు వచ్చినపుడు ప్రత్యర్థులకు 14 వేలు వస్తే ఇపుడువచ్చింది అపుడు 30 వేలు 13,500 వచ్చాయి కాబట్టి ప్రత్యర్థులందరకి అప్పటికన్న ఇపుడు ఎక్కువ వచ్చాయి.

**The Hon. Sri N. Sanjeeva Reddi**:— ప్రత్యర్థులందరికి కలిపి కనీసం ఎక్కువ రావచ్చు ఎంత poor mathematicion అయినప్పటికి లెక్కలు కొంతవరకైన సరిగానే ఉన్నాయి. వెయ్యోట్లు ఎక్కువ వచ్చే ఉండవచ్చు. వారు ఈవిషయం తేవడమెందుకు? ఒక అనుకూలమైన **point లేదే** వారికి. కాని, ఏదో అదేదో అయినా మరచి పోయారను కుంటాను.

**Sri Pillalamarri Venkateswarlu**:—K. L. P. వారిని కూడా వారికి కలుపుకోవలసిందండి, మాకు కలిపారు. అనవసరంగా, అందు కోసరంగా....

**The Hon. Sri N. Sanjeeva Reddi**:— ఈరకంగా elections జరిగినాయి. ఈ point తేవడమెందుకు ఒకటిఅనుకూలమైనదిలేదే వారికి, పోనీ ఈమధ్యను అవేవో మరచిపోయారనుకుంటాను. ఈ మధ్యను ఒక ఉప ఎన్నిక జరిగింది, ఆంధ్రరాష్ట్రం ఏర్పడిన తరువాత దుగ్గిరాల నియోజకవర్గంలో....

**Sri P. Pundareekakshacharyulu** :—Point of order Sir! అన్నిటిల్లోను point of relevency అంటూ ఉంటారు. ఇందులో ఉన్న **point of relevency** ఏమిటో, తమరు సెలవివ్వాలి

**The Hon. Sri N. Sanjeeva Reddi** :—వారు elections సంగతి ఎత్తుకున్నారు, కాబట్టి నేను బదులు చెప్తున్నాను, లేకపోతే నాకు సరదాకాదు ఇది. ఇది ఆంధ్రరాష్ట్రం ఏర్పడక ముందు సంగతి కాదు. ఇపుడుఏర్పడిన తరువాత మనఅందరికి ప్రియతముడు, స్నేహితుడు

అయినటువంటి రామిరెడ్డిగారు చనిపోవడం తటస్థించింది; దుగ్గిరాలలో- దుగ్గిరాల ఏ జిల్లాలోది? గుంటూరు జిల్లాలోది. గుంటూరుజిల్లాకు capital యివ్వకుండా మేము ద్రోహం చేశామని, గుంటూరుజిల్లాకు High court కూడా యివ్వకుండా ద్రోహం చేశామని, ప్రచారం సాగుతున్న రోజుల్లో, గుంటూరు జిల్లాలో అభ్యర్థి అయినటువంటి రామిరెడ్డిగారు చనిపోయారు అందరూ కాంగ్రెస్ అంతటితో నశించింది. ఆ ప్రాంతంలో అనుకున్నాము ముందే ఫలితం; 18 సీట్లు గుంటూరు జిల్లాలో ఉంటె 3 సీట్లు మాత్రమే కాంగ్రెస్, general ఎన్నికల్లో గెలిచింది అలాంటి జిల్లాలో ఈ తరువాత capital కు వ్యతిరేకమని, High Court కు వ్యతిరేకమని ప్రచారం సాగిన తరువాత ఇక స్థానం లేదనుకున్నారు మిత్రులుకొందరు ఢిల్లీలో, గుంటూరు జిల్లాలో కాంగ్రెస్ అభ్యర్థిని పెడతారట అని హాస్యంచేశారు నన్ను. కమ్యూనిస్టు పెద్దనాయకులు K. L. P. వారు వచ్చి ఇపుడైనా ఈ congress వారికి బుద్ధివస్తే మా అభ్యర్థిని support చేస్తే కమ్యూనిస్టులను ఓడించవచ్చునుకదా? అని అన్నారు. అతి తీయటిసలహా వాళ్లు యిచ్చారు. మేము ఆలోచించాము. నిజమేనా? ఈ పరిస్థితిలో ప్రజానీకం అంత మభ్యపోయిందా? కమ్యూనిస్టులకు పోటీపెట్టటానికి అభ్యర్థి దొరకలేదని అంతాదిగజారిపోయాము మొత్తంమీద K. L. P. party కి సహకారమిచ్చి కమ్యూనిస్టులను ఓడించవలసిన దౌర్భాగ్యస్థితికి కాంగ్రెస్ సంస్థవచ్చిందా? అని ఇది మంచిపరీక్షాసమయము అనుకున్నాము. పోతే పోతుంది అంతటితో మనకు కనువిప్పుఅవుతుంది. దేశంలో కాంగ్రెస్ కి ఇంక లేదు చరిత్రఅని అంగీకరిస్తాను అన్నాను. నామిత్రులు ఢిల్లీలో ఉన్నటువంటి members of the Parliament Congress Party, తో, ఈసవాలును అంగీకరించాను. ఇదిఎన్నిక, ఈఎన్నికలో కాంగ్రెస్ ఆ దుర్గతిపడితేమాత్రం మేము అంగీకరిద్దామనుకున్నాము. అభ్యర్థికోసం వెతుక్కుంటున్నాము మేము. ఆతాలూకాలో ఉన్నవాళ్లను పెట్టడంలో ఇబ్బందులు ఎన్నోవచ్చినాయిమాకు నిజమే; ఆతాలూకావాళ్లను పెట్టలేకపోయాము. నిజమే, గుంటూరులో కాపురమున్నటువంటి పాతశాసన సభ్యుడు, ఒకపర్యాయం గుంటూరులో ఓడిపోయినటువంటి నాగేశ్వరరావుగారిని తెచ్చి దుగ్గిరాలలో పెట్టగలిగాము, ఎన్నికజరిగింది. కాంగ్రెస్ తరపున ఒక్క రంగారెడ్డిగారు తప్ప ఒకశాసన సభ్యుడు కూడా అక్కడికి, ఆతాలూకావాడైనటువంటి వెంకట్రామయ్యగారు ఆవూరివాడేనన్న

కోండి, బైటనున్న జిల్లావాళ్ళు ఎవరైనాసరే, కాలుపెట్టిన పాపాన పోలేదు. మేమూపిలువలేదు. అందరు కమ్యూనిష్టునాయకులు వచ్చారు.

An Hon. Member :—మంత్రులు ఎంతమందివచ్చారు ?

The Hon. Sri N. Sanjeeva Reddi :— మంత్రులు, నేను, పట్టాభిరామారావుగారు. సంజీవయ్య వచ్చాము. శాసనసభ్యులు అన్నపుడు మంత్రులు అక్కడికిపోయాము. Opposition లో ఉన్న కమ్యూనిష్టు పార్టీ శాసనసభ్యులు అంతాకూడా అక్కడేవున్నారు.

(Interruption from the opposition)

The Hon. Sri N. Sanjeeva Reddi :—చాలా మంది పోని మీారే చెప్పండి ఎంతమందో.

An Hon. Member :—5, 6 మంది

The Hon. Sri N. Sanjeeva Reddi :— , ఎంతమంది? 5, 6 మందా? పెద్దనాయకులందరూ వచ్చారు, ప్రచారం సాగించారు. ఒక ఊల్లో నేను పోతుంటే మాకుస్థానం లేదనుకున్న హరిజనవాడ క్రిష్టయన్ల హరిజన వాడ ఉంది అసలు ఆఊల్లో మాకుస్థానం లేదనుకొన్నాం నాజీప్నుఅట్లానె నడిపించుకొంటూ వెళ్లిపోతున్నాము. హాస్యానికేమో అన్నట్లుగా ఆహరిజన వాడలోనుంచి ఒక కుర్రవాడు వచ్చి రండి, రండి మాకు meeting చెప్పిపోదురు అన్నాడు జీపులో ఉన్నవాళ్లు వద్దన్నారు నన్ను. ఏమి, పోతేతప్పా, వింటే వింటారు, లేకపోతేలేదు, పోదాము అన్నాను. వాళ్లు కమ్యూనిష్టు నాయకుడి కోసమోకూర్చున్నారు! పెండాలను వేసుకొని జీపులో కాంగ్రెస్ flag కనబడింది. సంజీవరెడ్డి కన్పడ్డాడు, రమ్మన్నారు, హాస్యంగా, పోయాను అక్కడ కూర్చున్నారు. కుర్రవాళ్లుఅంతా ముందు కూర్చున్నారు. నేను ఉపన్యాసం చెప్తుంటే హాస్యం, ఒకడు కిలకిల, ఒకడు కలకల, మద్యపాన నిషేధాన్ని గురించి చెప్తున్నపుడు మరీ తమాషాలు ప్రారంభించారు. నేను చూచాను, "ఇటుప్రక్క ఆడవాళ్ళు కూర్చున్నారు. ఆ ఉపన్యాసం ముగించి ఆడ వాళ్ళదగ్గర నిలబడ్డాను. "ఏమమ్మా చూస్తున్నారా? వింటున్నారా? నా ఉపన్యాసం"అని "వాళ్ళయొక్క ఆనందం చూస్తున్నారుకదా" అన్నాను. ఇందుకు కారణం మేము కల్లంగడులు పెట్టవద్దన్నామట, వాళ్ళకు ఇవుడే కావాలట"అని వాళ్ళకు చెప్పాను. వాళ్ళుప్రశాంతంగా

విన్నారు. ఆ పిల్లవాళ్లు ఎట్లా అరచినా సరే, మీ ఓటు అనేది, ఈ పవిత్రమైన సంస్థకు వేయండి అనిచెప్పి వాళ్ళను ఒప్పించగల్గాను. అందులో తప్పకుండా మాకు 50% అయినా ఓట్లువచ్చి ఉంటాయని విశ్వసిస్తున్నాను. ఆ రకంగామార్చుకున్నాము. ఆ రకంగా ప్రజానీకానికి ఉన్నటువంటి, సత్యాన్ని చెప్పాము. ప్రజానీకం యొక్క ప్రేమను మారగొన కల్గాము ఆ ఫలితం మీకు తెలుసు ఉపాధ్యక్షా, ప్రజలు మావాళ్లు కారుకాని, మీవాళ్లోకారు అన్నారు లచ్చన్నగారు అది కూడా inverted comas లో పెట్టుకున్నాను. మావాళ్ళుకాదు కాని మీవాళ్లో కారన్నారు, వారుకూడా అక్కడనే వున్నారు అది చెప్పక పోవడంమంచిది, ఆఫలితం. ఇక మిగిలినవారు చెప్పిన విషయాలను చూద్దాం. సుబ్బారెడ్డిగారు పల్నాడుతాలూకా శాసనసభ్యులైనటువంటి సుబ్బారెడ్డిగారు మాత్రం చక్కటి ఒకనిదర్శనం చెప్పారు, సారాయి త్రాగుతున్నాడు, కాంగ్రెస్ వాది అని D. S. P. తో చెప్పినా అరెస్టు చేయలేదట. ఆయన చెప్పినవాళ్ళను అందరిని అరెస్టు చేసిఉంటే గుంటూరుజిల్లాలో కాంగ్రెస్‌వాడు ఉండనే ఉండడు. సుబ్బారెడ్డిగారు పోయి, D. S. P. కి "ఇదుగో! ఫలానివాడు సారా త్రాగుతున్నాడు" అంటే వెంటనే అరెస్టు చేస్తే ఈ ప్రభుత్వం ఎందుకు? అని. Head-constable పైన మొదలుకొని reports వస్తూంటాయి ఆయనదగ్గర్నుంచి. ముఖ్యంగా ఇదొక duty క్రింద పెట్టుకొని కార్యక్రమాన్ని నడుపుతున్న వాళ్లు D. S. P. కి చెప్తూనే, కాంగ్రెస్ వాళ్ళను అరెస్టుచేస్తే ఇదెట్లా అవుతుంది?

**Sri K. Subba Reddi:—** వారు నేను చెప్పిన విషయాన్ని mis-represent చేశారు అని మాత్రము నేను చెప్తున్నాను. నేను "కాంగ్రెసు వాది తాగితే పట్టించమని చెప్పలేదు. ఒక కాంగ్రెస్ నాయకుడు బట్టీపెట్టి అమ్మిస్తూంటే నేను D. S. P. కి వ్రాసెను. ఎన్ని బట్టీలు కాంగ్రెస్ వాళ్ళు పెడుతున్నారో, దీన్ని గురించి మీరు వచ్చి విచారించండి అని నేను ఉత్తరం వ్రాశాను. దానిని ఇంతవరకు విచారించలేదు." అనే నేను చెప్తున్నాను కాని, వారు తాగుతున్నారని చెప్పలేదు.

**The Hon. Sri N. Sanjeeva Reddi:—**మీరు చెప్పిందే వ్రాసు కున్నాను. అంతేకాని నాకు మిగిలినవి అవసరం లేదు. అవుడవుడు

వ్రాసినవి ఉంటే ఉంటాయి. కాని ఆ రాసినవన్నీ, వారు చెప్పినట్లు వెంటనే అరెస్ట్ చేయడానికి మొదలు పెడితే, నేను చెప్పానుగా అక్కడ ఎవరూ కాంగ్రెస్‌వాళ్లే ఉండరని, తరువాత గోపాలస్వామిగారు చెప్పారట; వారు చెప్తుండగా ఉదయము బైటికి పోవలసి వచ్చింది Let us face elections అన్నారు, ఎన్నికలు పెట్టుకుంటాను, ఈ సమస్యపైన అది శోభాసైన కలహం. పోయినసారి పొగిడాను, ఈ తూరికూడా పొగిడితే చాలా పొగిడాను అనుకుంటారేమో కాదు. శోభాసైన సలహా, అది నిజంగా అలాంటి పరిస్థితులు ఏర్పడితే ఇది ఒకసమస్య తరువాత సంగతి చూడవచ్చు. తరువాత రాజాగారు మాట్లాడినారు, ఉదయం, P.V.G. రాజుగారు; Socialist party నాయకులు, వారు చెప్పినదానికి, corruption ను control చేయడానికి, ఏదో చెప్పారు; దానికి సమాధానం మొదటనే చెప్పాను ఇక రామమూర్తి కమిటీ recommendations ను గురించి ఏమిటో చెప్పారు. వారు తాను పిళ్ళైని గురించి ఆక్షేపించారు, ప్రభుత్వాన్ని గురించి, ఆ విషయాన్నిగురించి మన కెందుకు ? వారు పార్టీలో చర్చించి, అక్కడివారికి ఇష్టం లేకపోతే వారి చేత రాజీనామా యిప్పించుకోవచ్చు అది మన సమస్యకాదు. కాబట్టి వారు చెప్పినా నేను సమాధానం చెప్పగలను. కాని మనకెందుకు అని వదలిపెడుతున్నాను. అక్కడవారు, పార్టీ పెద్దలు ఆలోచించుకొని వారిని ఉంచటమో, బైటికి రప్పించడమో, వారే నిర్ణయించుకుంటారు.

Deputy Speaker:—మీకా, నాకా ?

The Hon. Sri N. Sanjeeva Reddi :— మాకు I am sorry, I accept the correction Sir, తరువాత Theory and Practice of Socialism గురించి చెప్పారు. వారు చెప్పినది నేను చిన్నపుడు చదివాను. నాకు అర్థంకానిలాంటివి. నేను చిన్నప్పుడు జయప్రకాష్ నారాయణ వ్రాసినది చదివాను. ఎప్పుడో 20 ఏళ్లకు పూర్వము Theory and Practice of Socialism అని. అది, ఆ theory అంతా మారిపోతుంది. ఇపుడుకొత్త సోషలిజాలు వస్తున్నాయి. మనుష్యులు మారినట్లే theory లూ మారుతున్నాయి. అది ఏమిటో చెప్పారు. ఇపుడు మనకు ఇక్కడ అవసరమైనదికాదు. పాపం వారిని శ్రమపెట్టి మనం శ్రమపడడానికి, ఆ అర్థం చేసుకోడానికి ప్రయత్నిస్తే నాకు శ్రమ, నేను సమాధానంచెప్పడానికి ప్రయత్నిస్తే వారికిశ్రమ, రెండూ మానేసే సె

ఎవరికీ శ్రమ లేకుండా పోతుంది. (Alternative Government వస్తే ... నీరుకొండ రామారావుగారు చాలా ఉద్రేకంగా ఉపన్యశించారు. వారు ఉద్రేక పడడానికి కారణాలు ఉన్నాయి లేకపోలేదు నేను ఇక్కడ చెపితే వారికి కోపంవస్తుంది, ఎందుకు చెప్పడం నేను ఉద్రేకపడితే ఎట్లా? ఎవరో ఒకరు చల్లగా ఉండాలి, నాకు ఉద్రేకం వచ్చినప్పుడు వారు చల్లగా ఉండాలి, వారికి ఉంద్రేకం వచ్చినప్పుడు నేను చల్లగా ఉండాలి అట్లు adjustment ఉంటేతప్ప లేకపోతే అంతా కూడా ఉద్రేకం అయిపోతుంది కాబట్టి నాయొక్క పొగరు బోతుతనంవల్ల చెడిపోయిం దనిచెప్పారు. నిజంగా ఆలాంటిది ఉంటే నేను చూచుకుంటాను I will touch my heart and try to find out where I am wrong. ఈనాటికి అయినా ఆపొరపాట్లు ఉంటె సవ్యంగా ఇకమీదట అయినా, దేశాన్ని ప్రేమించీ గౌరవించేవాళ్లు అందరూ వ్యక్తిగతంగా కాదు దేశక్షేమం దృష్ట్యా చూచుకొని కలిసిపనిచేయడానికి ఏమైన మార్గాలున్నా యేమో అన్వేషించు కుంటాం శాసనసభ్యులకే కాదు. దేశాన్నిప్రేమించి గౌరవించేవాళ్ళు అందరికి కూడా ముఖ్యం దేశ క్షేమమే. పరాయి దేశాలక్షేమంమేముఎప్పుడూకోరం. భారతదేశంయొక్క క్షేమమే మనక్షేమం. ఎక్కడో ఎవడో ఆనందపడితే మనదేశం బాగు పడిందిలేదు. ఎక్కడో ఎవడో చేస్తే మనమంతా జై అంటూ వాళ్ళకు జై కొట్టే వాళ్ళంకాదు మనం మేము అందరం కూడా దేశానికి జై అని కోరేవాళ్ళం. మనం ఏదైనా పొరపాటుచేసి ఉంటే ఆ హృదయ పరి వర్తన ఎట్లాకావాలో ఆలోచించుకుందాం. అంతకంటె ఎక్కువగ నేను ఏమీ చెప్పతలుచుకోలేదు.

నాగిరెడ్డిగారు వారి ఉపన్యాసం మధ్యలో ఇతరులకుచెప్పిన సమా ధానమే వారికికూడా అన్వయిస్తాయి. Waltair session లో ఏదో చెప్పాం అని, అది అమలు జరుపలేదని చెప్పారు అమలుజరపడం బాధ్యతలేని వాళ్ళు చెప్పడం సులభం. చెప్పినవి అమలు జరపవలసి వచ్చినప్పుడు.

**Sri T. Nagi Reddi**:—Assembly అంతా కలిసి బాధ్యతలే కుండా చెప్తోందని అర్థమా?

**The Hon. Sri N. Sanjeeva Reddi**:—Assembly లో నేకాదు, Opposition Party లు చెప్పేవి ఎన్నైనా చెప్పవచ్చు. జవాబు దారీగా వాటిని అమలు జరుపవలసిన అవసరంలేదు. కాబట్టి ఎన్నైనా

చెప్పవచ్చు. ప్రభుత్వం అమలుజరపడానికి చేస్తున్న కృషికి ప్రయత్నం చేసినా, ఎన్నో అడ్డంకులను దాటుకొని కార్యక్రమాన్ని సాధించు కుంటూ వస్తోంది. Administration అంటే ఏమిటో తెలియక ఇతరులు పడే ఈ ఇబ్బందులను వారు అర్థంచేసుకొనక లేకపోతున్నారు. ఇక వారు ఈ దగ్గిరాల elections గురించి మొదలు పెట్టారు. కోటయ్య గారు ఎవరో ఏదో భూములు తీసుకున్నారని చెప్పితే, వారు మాపార్టీ కాదన్నారు కాదని వారన్నప్పుడు అంగీకరిస్తాను కాని విచారం ఏమంటే- కమ్యూనిస్టు పార్టీకి A. B. C. D. నుంచి Z వరకూ, సభ్యత్వాలు ఉన్నాయి, Member, Associate member ఇంకా ఏవో వున్నాయి. వారి constitution అంతా నాకు తెలియదు.

Sri T. Nagi Reddi:—మీకు లేవా?

The Hon Sri N. Sanjeeva Reddi:— మాకు legislative లో మాత్రమే అటువంటివి మాకు లేవు, పార్టీ సభ్యత్వం మాత్రమే, పార్టీ సభ్యుడు అవునా కాదా అనేది మా దానిలో. కాబట్టి అది ఎట్లాసాధ్యం అయిందో అది అవునో కాదో చూస్తాం ఇంకా అలాంటివి ఏమైనా ఉంటే.

Sri T. Nagi Reddi:—ఆ భూమి ఎవరిదైనాసరే అటువంటి భూమి వాళ్ళ చేతుల్లో ఉంటే దాన్ని తీసుకొని ఇతరులకు పంచిపెట్టమని మేము చెప్తున్నాము. కాబట్టి మా పార్టీ సభ్యుడు కాదనలేదు. భూమి తీసుకోమని కూడా నేను విజ్ఞప్తి చేస్తున్నాను.

The Hon. Sri N. Sanjeeva Reddi:—ఇంకా ఏవో పంచాయితీ elections అని నాగిరెడ్డిగారు చెప్పారు. మునిసిపాలిటీల ఎలెక్షన్లు అయిపోయినాయి, పంచాయితీ ఎలెక్షన్లు అయిపోయినాయి, కాంగ్రెసు అభ్యర్థి వేమారెడ్డిగారు గెలిచిన కదిరిలో పంచాయితీబోర్డు అధ్యక్షులు ఒక్కరు కమ్యూనిస్టు పార్టీకి సానుభూతిపరులు అయినారని. మీరు ఒక నాడు మీ constituencies కి పోండి ఎన్ని పంచాయితీలు ఉన్నాయో, ఎంతమంది మీ పార్టీసభ్యులు అధ్యక్షులు అయ్యారో తీసుకురండి, నే అంగీకరిస్తాను మీ సవాలు. నాకు గవర్నమెంట్ లెక్కలు అవసరంలేదు. వారి constituency లో ఏ మునిసిపాలిటీలో opposition member లకు వచ్చిందో, ఎన్ని పంచాయితీలలో వారి సానుభూతిపరులు అయిన అధ్యక్షులు వచ్చినారో

లెక్కలు తెమ్మని వారిని కోరుతున్నాను ఒక స్వీప్ క్రింద అప్పుడు ఉన్న పరిస్థితులలో కొన్నిసీట్లు గెలుచుకోడంతో దేశ ప్రజలు సర్వస్వమూ శాశ్వతంగా తమకు గుత్తకు పట్టాలిచ్చినట్లుగా వారు ప్రజలపేరు, ప్రజానీకాన్ని ఎంతగా వాడుకుంటున్నారు! వీరి సానుభూతితో నలిగిపోతున్నారు పేదవాళ్లు. ఇదివరకు పేదరికంతో నలిగిపోతే, ఇప్పుడు మీ సానుభూతిలో నలిగిపోతున్నారు. పాపం మీరంతా చేయలేదా agitation అన్నారు మేమూ చేశాం. ఎవరిపైన చేశాం? పరాయి ప్రభుత్వమైన బ్రిటిష్‌వాళ్లపైన మన దేశాన్ని లొంగదీసి మన దేశానికి విపరీతమైన కష్టాలు కలిగించిన పరాయి ప్రభుత్వంపైన స్వాతంత్ర్య సమరాన్ని శాసించాం. ఈనాడు మీరు ప్రజచే ఎన్నుకోబడిన ప్రభుత్వాలపైన, ప్రజలచేత విశ్వాసం చూరగొన్న ప్రజలపైన జరుపుతున్నారు. ప్రభుత్వాలను తీసేందుకు మార్గంలేదు, అయితే no-confidence motion పెట్టారు దాన్ని చట్ట సమ్మతంగా పెట్టారు. ఈనాడు అయితే చేసినప్రతిచట్టాన్ని బాధ్యతకలిగి శాసనసభ్యులుగా ఉండి, ప్రజాప్రభుత్వాలపైన చట్ట ధిక్కరణను గ్రామగ్రామంలో ప్రోత్సహిస్తుంటే అదిమీకు సబబుగాఉందా అని తమద్వారా వాళ్లను ప్రశ్నిస్తున్నాను. ఇది మానుకోవాలనికూడా వారిని అర్థిస్తున్నాను. ఇవన్నీ వదలిపెట్టండి ఈ సంవత్సరంలో ఏదైనా కార్యక్రమం జరిగిందా! లేక వీళ్ళుచెప్పతున్నది చిత్రహింసలేనా అనేవి మీలాంటివాళ్ళనుకోరను, ఈ పార్టీకి ఆపార్టీకి సంబంధించ నటువంటి చిన్నమ్మరెడ్డిగారిలాంటి వారినో వెంకటశెట్టిగారిలాంటివారినో తెలుసుకోనిరమ్మంటాను. మీరువద్దు. నా కాంగ్రెస్ సభ్యులు చెప్పిన మాటలు మీరు వినవలసిన అవసరం కాదు. చిన్నమ్మరెడ్డిగారు చిత్తూరు జిల్లావారు ఆజిల్లాలోకి పోనివ్వండి. ఈఒక్క సంవత్సరంలో ఆంధ్రరాష్ట్రం ఏర్పడిన తరవాత ఎన్నితాలూకాలకు elcetricity పోయిందో, ప్రాజెక్టులుఅనీ ఎట్లాపని జరుగుతున్నది చూడండి. ఎక్కడనో అంధకారంలోఉన్నజిల్లాలో అటు నెల్లూరునుంచి గూడూరునుంచి electricity కాళహస్తికివస్తోంది. ఎప్పుడో వస్తుందని కాదు ఇది sanctioned scheme, స్తంభాలు నాటుతున్నారు. ఈ సంవత్సరంలో పూర్తిగా పనిజరగాలి, ఇటు రేణిగుంటనుంచి పోతుంది. కాళహస్తి నా consituancy అని అక్కడఒక్కచోటే వేసుకొన్నానని ఎవరైనా అనవచ్చు, కాని అలాకాదు. పుత్తూరు తాలూకాకు పోంతోంది. పలమనేరుకు పోతుంది, కుప్పంనుంచి రామకుప్పానికి పోతోంది. మదనపల్లి

నుంచి వాయిలపాడు మీదుగా పీలేరు మీదుగా ఇట్లాకూడా పోతోంది అది communist constituency కూడాను- ఇవన్ని ఇక్కడ ఏదో మిమ్ముల్ని మభ్యపెట్టడానికో మోసపుచ్చడానికో పునాది రాళ్ళు వేసినవి కావు. స్తంభాలు వేసినవి. ఫిజికల్‌గా ఉన్నాయి అక్కడ ఇవి ఉపన్యాస రూపంలో కావుఅక్కడ ఉంట.

ఇక projets ఉన్నాయి స్వర్ణముఖి ప్రాజెక్టుకు ఫిబ్రవరి 14 వ తేదీన పునాదిరాయి వేయబడింది. ఆరు నెలల్లోపులో చెరువునీరు ఇవ్వగల ప్రాజెక్టు ఈ ప్రాజెక్టు ఈ ప్రభుత్వం సాధించింది. కాళింగ ప్రాజెక్టు అనేది ఇంకొకటి జరుగుతోంది చంద్రగిరి తాలూకాలో మల్లిమడుగు అనేది జరుగుతోంది. ఇవన్నీ 15, 16 లక్షలతో అయ్యేవి. అన్నిటికన్న ఉత్తమమైంది తిరుపతి విద్యాకేంద్రం దాన్ని మనముఖ్యమంత్రి ప్రకాశం పంతులుగారు స్థాపించకలిగారు. ఇవన్నీ కూడా నిజంగా అబద్ధమా? పెద్దలు, స్వతంత్రులు కాంగ్రెస్ పార్టీ సభ్యులుకాని చిన్నమ్మ రెడ్డిగారి వంటివారివి విచారించి వచ్చేసమావేశంలో చెప్పమని చెపుతున్నాను. ఇందులో ఏమైనా అసత్యం ఉందేమో చెప్పండి. ఫంగనూరులో అగ్రికల్చరల్‌ను ఫారం ఒకటి, sead research station ఒకటి, ఇవన్నికూడ స్థాపించబడ్డాయి. ఈకార్యక్రమం అంతా మరచి పోవలసిందేనా ప్రజానీకాన్ని దృష్టిలో పెట్టుకొని చేసిన కార్యక్రమం కాదా అని నేనడుగుతున్నాను. మీరుదానికి ఒప్పుకోరు. నాకు తెలుసు మిమ్మల్ని నేను ప్రశ్నించను. Opposition పార్టీవారియొక్క సమాధానానికి నేను ఎదురుచూడను వారియొక్క విశ్వాసాన్ని చూరగొనడానికి చేసినపనికాదు. పెద్దలు అయిన, వారిని, ఇతరప్రజానీకం అలోచించడానికి అవకాశం ఇవ్వమని నేనుకోరుతున్నాను. ఇక కర్నూలు జిల్లాచూడండి. ఎంత డబ్బుఖర్చు అయింది ఈజిల్లాలో- ఎలెక్ట్రిసిటి స్కీంలకు నీటిసరఫరాకు సంబంధించిన కార్యక్రమమునకు, ఒకసారి స్వతంత్ర సభ్యులు పోయి చూడవచ్చు.

పూర్వపురోజులలో మద్రాసులో నేను మంత్రిగా వున్నరోజులలో, నంద్యాలలో ఒక Thermal Station వేయించాను. తాడిపత్రిలో ఒక Thermal Station వేయించాను. దానిని దీనిని కలపాలని ఆనాటి నా ఆశ. కాని అప్పటినుంచీ 4, 5 యేండ్లు యేమీ కాలేదు. కలుపుకోగల్గినటువంటి సదవకాశం యిప్పుడు నాకు కలిగింది. ఈ ప్రభుత్వములో

వారి ఆశీర్వాదమువల్ల ఆ అవకాశం యీ ప్రభుత్వానికి కల్గింది. అందులో భాగస్తుడనైన నేనుకూడా ఆనందిస్తున్నాను. నంద్యాలనుంచి–కోయిలకుంట్ల, కోయిలకుంట్లనుంచి బనగానపల్లి, బనగానపల్లినుంచి పాణ్యాం, బేతంచెర్ల, ద్రోణాచలం, ఇవన్నిటినీ నేను పేర్కొంటున్నది పేర్లుకాదు. జరుగుతున్నది కార్యక్రమము. ద్రోణాచలంనుంచి గుత్తికి బస్సులో వెళ్లేటప్పుడు యెవరైనా చూచివుంటారు అక్కడ పని జరుగుతున్నది. డిశెంబరు 1 వ తేదీనాటికి ద్రోణాచలంనుంచి గుత్తికి యీ బస్సులో వచ్చేవారు యెవరైనా చూచివుంటారు. విద్యుత్ దీపాలు వెలిగించబడతాయని శ్రీ వెంకటశెట్టిగారిని నేను అడుగుతున్నాను. వారు యీ కార్యక్రమం అంతా చూచివచ్చి, యీ మిగిలిన సభ్యులకు అందజేస్తారని నేను ఆశిస్తున్నాను. 300 లక్షలు ఖర్చుపెట్టి K. C. canal ను వెడల్పు చేస్తున్నాం. లక్షరూపాయలు ఖర్చుచేసి, యీ క్షామప్రాంతానికి నీటిసరఫరాచేసి, యీ క్షామ ప్రాంతంలోని రైతులకు నీరుయివ్వాలని, రెండేండ్లలో two summers లో యీ కార్యక్రమం పూర్తి చేయాలని, యెంతమందో engineers ను పెట్టి, ఆ కార్యక్రమానికి పూనుకొంటున్నాం ఇది కాదని యెవరైనా అంటారేమో, యీ జిల్లా వారినేపోయిచూడమని అడుగుతున్నాను. Communist Party అవసరం లేదు. అక్కడ ప్రభుత్వపక్షంగా కాంగ్రెసు పక్షమో, ఆంధ్ర ప్రజాపార్టీ పక్షమో అవసరంలేదు. స్వతంత్రులను పొమ్మనమని చెబుతున్నాను. కర్నూలు జిల్లాలోని కార్యక్రమం వున్నది. కడప జిల్లాలో వున్నది. కడప జిల్లాలో చూచేవుంటారు. ఈ మధ్య మద్రాస్ ముఖ్యమంత్రి గారుకూడా వచ్చారు. మన రాష్ట్రానికి శ్రీ కామరాజ నాడార్ గారు మన ముఖ్యమంత్రి గారిని అడిగి, వారిని ఆహ్వానించాము. Badvel తాలూకాలో యెన్నేండ్లగానో, "సగిలేరు ప్రాజెక్టు, సగిలేరు ప్రాజెక్టు" అని అక్కడి ప్రజానీకం యేడుస్తున్నది. అక్కడ 40 లక్షల రూపాయలు ఖర్చుపెట్టి, ఆ ప్రాజెక్టు ప్రారంభోత్సవము జరిపి, వెంటనే enginerrs ను post చేసి, ఆ పనిని జరుపుతున్నాను. పూరికే పునాది రాళ్లను వేయటమేకాదు. దానికి చిదానందంగారు సాక్షి (At this stage the Speaker resumed the Chair)

ఇక ఆదేశాను. ఆదినారాయణ రెడ్డిగారి తాలూకాలో [illegible] [illegible]నే, కొద్ది రోజులకుముందు 28 వ తేదీనాడు రాయచూరు తాలు [illegible] (40 లక్షల రూపాయలు) [illegible] 25 లక్షల రూపా

యులు ఖర్చు అయ్యే projcet కు ప్రారంభోత్సవము జరిపాము శ్రీ ఆది నారాయణరెడ్డిగారు దీనికిసాక్షి వీరంతా కాంగ్రెస్ సభ్యులుగారు. ఈ కార్యక్రమమంతా, యిది కాంగ్రెస్‌వాళ్లకే, corgress party చేసుకొంటున్నది కాదు. స్వతంత్రసభ్యులు చెప్పినప్పుడైనా యీ కార్యక్రమం జరుగుతోందని చెప్పినప్పుడైనా మీరు వొప్పుకుంటారా? ఎంతోమంచి పనిచేసినా మీరు వొప్పుకోరు ఇలాంటిపని కాబట్టినీన్ని మీకు ఇలాంటివి కావాలని మీరు యెప్పుడూ అడగరు. ప్రతిపక్షాలు ఇలాంటివి కావాలనే కాదు. వారు కోరేది అల్లరికావాలి, అలజడి కావాలి, రక్తపాతం కావాలి, వర్గానికి వర్గానికి యుద్ధంకావాలి, దేశంలో అలజడి కావాలి, గౌరవంగా బ్రతకడానికి యెవరికీ వీలులేకుండా వుండే పరిస్థితులు కావాలి దానిని మమ్ములను బలపర్చమంటారు. దానినే యిక ఈ పార్టీల వారిని బలపర్చమంటారు. అలాంటి అరాచకాన్ని K. L. P. and P. S. P. (పార్టీల) వారిని బలపర్చమంటారు. నేను K. L. P. & P. S. P. మిత్రులకు ఒక్కటే చెబుతున్నాను. మీ పార్టీలు యీ నాడు వుపయోగపడుతాయి వాళ్ళకు. ఏ దేశ చరిత్ర అయినా చూచుకోండి మీరు హంగెరి, ఆస్ట్రియా, బల్గెరియా, రుమేనియా దేశాల చరిత్రలను అన్నిటినీ తీయండి ఈ నాడు Communist party తప్ప యితర పార్టీలు, ఆ రాజ్యాలలో వున్న పార్టీలు మచ్చుకు మందుకు యేమైనా sample కు వున్నాయా? అని నేను అడుగుతున్నాను. కండ్లు విప్పుకొని చూడండి. జాగ్రత్తగా మేము చిన్నపార్టీలు (Interruption) మొన్ననే శ్రీ లక్ష్మీనారాయణ రెడ్డిగారు China నుంచి వచ్చారండి, నెహ్రూగారితో (Interruption) (Addressing Sri T. L. Reddi A,B,C,D లు రావు. ఏదోమాట్లాడుతాడు.) వూరికే చైనాలో వున్నాయంటాడు. నాకూ తెలుసు China సంగతి China సంగతినేనూ చదువుకొన్నాను. అంతవరకు. ఏమైనా మచ్చుకు వున్నాయా! అని అడుగుతున్నాను ఎన్నో యితర దేశాలు నలిగిపోయాయి. ఇలాంటి పార్టీలు అన్నీ యీ నాడుకూడ మీరూ వుపయోగపడతారు. మిమ్ములను వుపయోగించుకొంటున్నారు. ఈనాడు కొంతమంది రాజకీయపార్టీల వారిని jail లో పెట్టారని, కాంగ్రెస్ వాళ్లు వాళ్ళను హింసపెట్టారని శ్రీ విశ్వనాథంగారిని యింతవరకు నిందించారు. రేపు యీలాంటి కమ్యూనిస్టు ప్రభుత్వములో మీ వాళ్ళను jail లో పెట్టకుండా వుంటారని అనుకొన్నారా? అట్లా జరుగుతుంది,

లచ్చన్నగారు యింతగంభీరోపన్యాసాలు కమ్యూనిస్టు రాజ్యాలలో చేయడానికి వీలు అవుతుందా? అని అడుగుతున్నాను. (Loud cheers and applause.)

Sri G. Latchanna :—Chow-en-lai రాజ్యంలో జవహర్ లాల్ చేయవచ్చు. (Hear, Hear.)

The Hon. Sri N. Sanjeeva Reddi :— నాకు Chow-en-lai కాదు. కమ్యూనిష్టులు యేమిచెప్పారో నాకు తెలుసు. Congress Working Committee సభ్యుడుగా, వారిమధ్య జరిగిన ప్రతి కార్యక్రమము నాకు తెలుసును. మిమ్ములనుగురించి యెంత సదభిప్రాయము వున్నదో నేను చెపుతాను యిక్కడ. కాని నాకు చెప్పవలసిన అవసరము లేదు. Higher level లో జరుగుతున్నాయి. కాబట్టి నేను చెప్పను యిక్కడ. నేను రహస్యంగానే (Interruption-చెప్పిచూడండి) కావాలంటే! చెపుతాను నోటితో చెబుతాను, కావాలంటే, నేను అది చెపుతాను. నేను విజయనగరం రాజాగారికి యీ ప్రమాద పరిస్థితులను కల్పించవద్దని చెప్పతున్నాను. మాకుగాను కాదు ఈనాడు శ్రీ సంజీవ రెడ్డి మంత్రి గావచ్చు. రేపు యింకొకరు రావచ్చు. కాని, దేశాన్ని అప్పజెప్పినతరువాత, మీరూ మేమూ కలసినా, తరువాత కావాలంటే సాధించలేము దేశాన్నిమరి. ఆనాడు, యీ elections లో voting, ballot papers కాదు ఈనాడు యేదో తీర్మానం pass చేస్తూ, వ్యతిరేకిస్తామంటున్నారు. ఆనాడు తీర్మానాలే వుండవు మీ votes యెవ్వరికి కావాలి? ఆనాడు మీ vote కావాలని అడిగే వాడెవ్వడు? Assembly సమావేశం యెక్కడ? ఎన్నికలో యెవరైనా నిలుస్తున్నారా? వారి ప్రియతమమైన దేశాలలో యెన్నికలు అనేటటువంటివున్నాయా? ఆవి ధంగా మీరు చదివారా? లేక చూచారా? అని నేను అడుగుతున్నాను వారిని. కాబట్టి, అటువంటి ప్రమాదమైన పరిస్థితులను దేశానికి తెచ్చిపెట్టకండి. తాత్కాలికమైన లోపాలు యేవో వుంటాయి. అంతా ఒక సంఘానికి చేరినవారము. కీచులాటయెందుకు. ఈనాడు యీ వృత్తులను కల్పించడానికి ఈ కార్యక్రమములను యెన్నో జరుపడానికి, నేను యిస్తాను సలహా. శ్రీ వెంకటయ్యగారి సలహాను అంగీకరిస్తాము మేము దానిని బట్టిబాగా, గట్టిగా, త్వరగా, ఖచ్చితంగా పనిచేస్తాము. వీలైనంత [illegible] [illegible] యేవో యిస్తామన్నారు, వాటిని సంపాదిస్తాము.

అందువల్ల ఆరకంగా బాగాపనిచేయడానికి ప్రయత్నిస్తాము అనవసరంగా పేదలను యిన్వోళ పోలీసు వాళ్లు అంతా యేడిపించకుండా వుండేటట్లు కట్టుదిట్టంచేస్తాము. అందరమూ కలసి ఇంకేమైనావుంటే ఆలోచిద్దాము. ఆ వెంకటయ్యగారి scheme ఒక్కటే అయితే వెంటనే spread కాదు అని మీరు అనవచ్చు దానికిగాను గజాసన్ నాయక్‌గారు scheme ను, గ్రామాలలో పెద్దలైనవారు గ్రామాలలో పంచాయితీబోర్డు అధ్యక్షులైనటువంటివారు పెద్దలెవరైనా మనతోసహకరించేవాళ్ళు వుంటే వారి సహకారముతో వాటిని, కూడా అమలుపరుస్తాం. చేయగల్గిన కార్యక్రమాలు నిర్మాణాత్మకమైన కార్యక్రమాలుదేశంలో లేకపో లేదు. ఇది... (Interruption).

Sri G. Latchanna :—అమలులో వున్న 12వేల బెల్లం, నీరా సొసైటీల యొక్క ఫలితాలు చేరుతాయండీ?

The Hon. Sri N. Sanjeeva Reddi :—ఆ ఫలితాలు కలుగుతున్నాయా? అని మనం యిక్కడ వాదించుకొంటూ కూర్చుంటే, యెన్నాళ్ళుమనం యీరకంగా వాదించుకొంటూ ఒకరినొకరు బూతులు తిట్టుకుంటూ కూర్చుంటామో, దేశంయేకార్యక్రమము ప్రారంభించినా, యిలాంటిఫలితాలే కలుగుతాయి అందుచేత మనం అందరమూ కలసి, సంఘవిద్రోహులను యేరిపారవేసి, దేశక్షేమానికి వారిని విడిచి పాటుపడతామో అంటేనే దేశం బాగుపడుతుంది. కనుక తాత్కాలికమైన వుద్రేకాలకు గురికావద్దని ప్రార్థిస్తున్నాను.

Sri G. Anjaneyulu :— సంఘానికి విద్రోహంచేసే వాళ్లెవరో చెబుతారాండి?

The Hon. Sri N. Sanjeeva Reddi :—అందులోఆంజనేయులు గారు వున్నారో? లేదో? తెలియదు. (cheers)

Sri T. Nagi Reddi :—మీరైనా వున్నారో! లేదో! మీకు తెలుసా!

The Hon. Sri N. Sanjeeva Reddi :—ఇది నేను యివ్వగల్గిన సలహా. వెంకటయ్యగారి scheme work చేయడం ఒకటి, ఖచ్చితంగా, త్వరగా ఆ machines యేవో తెచ్చుకోవడం ఒకటి, వీటికి యిన్ని లక్షల రూపాయలు ఖర్చు పెట్టడానికి ప్రభుత్వం సిద్ధంగా వున్నది,

లక్షలమంది పేదవారికి పని కల్పించడానికి యిది వుపయోగపడితే, పది లక్షలరూపాయలను ఖర్చుపెట్టడంమహా బ్రహ్మాండమైనవిషయంఅయింది. కాదు. యెంతో పెద్దఖర్చుకాదు రాష్ట్రానికి.ఇదిఅంతావారిపై నపడకుండా వుండేటట్లు తరువాత, యీ పోలీసువాళ్లుజులుం వారిపై పడకుండా వుండేటట్లు, నేను ప్రభుత్వంకూడా తోడ్పడడానికి సిద్ధంగావున్నాము. పంచాయితీబోర్డు అధ్యక్షులు యెవరైనా గ్రామాలలో భారాన్నిఅంతా తమ తలపై వేసుకొంటామంటే యే పంచాయితీబోర్డు అధ్యక్షుడైనా యే గ్రామ పెద్దమనుష్యుడైనా సహకరిస్తామని చెపుతే, వారి సహకారం మేముస్వీకరిస్తాము. అలాటిదికాదని మనం అనవసరంలేదు. వారి సహకారాన్నికూడా స్వీకరిస్తాము. ఇలాంటి కార్యక్రమము అంతా చేయవలసినది. యింకా యెంతో వున్నది నేను Prohibition మంత్రిగా వున్నరోజులలోచెప్పాను. ఆనాడే నాకుతెలుసు. ప్రతిదివమూ permits కొరకు నావద్దకు files వచ్చేవి. ఎలాంటి యేలాంటి పెద్ద పెద్ద మహారాజులువి, వాళ్ళవి, వీళ్ళవి అన్నీవస్తూండేవి. permits కు రహస్యంగా పేర్లు బయటకు చెపుతే కష్టం. వారంతా కూడా వస్తూవుండిరి. ఎవరైన medical certificates కు "ఫలానా ఆయనకు జబ్బుగావుంది. ఈయన ఆరోగ్యం మధ్యపాన నిషేధంవల్ల నష్టం కనబర్చుతోంది. కాబట్టి, యీయనకు యేదో ఒక certificate యిస్తేనే తప్ప యీయన చచ్చిపోతాడు"అని చెప్పితే certificate యిస్తే ఆయనకు 'యివ్వడంఅనే ఆచారంవుంది, నేనుచూచాను. ఈ medical certificate యేలాంటి వాడికైనాయిస్తూన్నారు. 14 సం॥ముల కుర్రవాడు కూడా పోయి 41 సం॥ల వయస్సు అని వ్రాయించుకొని రావచ్చు దానికి వున్న fees యిస్తే తాలూకాలో certificate తెచ్చుకోవచ్చు. ఆ certificate వారుయిచ్చే fees ను బట్టి వుంటుంది. ఆ fees యెవరిస్తే వారికి వ్రాస్తాడు డాక్టరు. ఈ certificate అవసరమా ? అనవసరమా అని తెలిసికోవడం సాధ్యం కాదు. అది సాధ్యం కాదనిసంగతి ఈ విషయం ఆనాడే గ్రహించాను. ఒక పెద్ద మహారాజులుంగారు నాదగ్గరకు ఒక తూరివచ్చారు. ఆయన application నేను reject చేశాను. ఆయన medical certificate లో "He is habituated to western life" అని అన్నారు. నేను Reject చేశాను. తరువాత, నేను Ooty కి పోయివుంటే, ఆయన అక్కడికి వచ్చారు. "పొరపాటున వ్రాశారండి డాక్టరు ఇచ్చే fees [illegible] యిచ్చుకొన్నాను. కాని యింకా fees యిచ్చి మరొక

doctor దగ్గరనుంచి తీసుకువస్తాను. మరొకలాగున వ్రాయవలసిన పద్ధతిలో certificate తెచ్చుకొంటాను" అని అన్నారు వేరువిధంగా తెచ్చుకొంటాననా్నరు ఇది అంతా ఒక ఫార్స్ అని నాకు తెలుసు. ఆనాడు దీనిని Cabinet ముందుకు తీసుకుపోయాను ఏదైనా, Cabinet వ్రాసివుండింది నేనుచెప్పటంలేదు, reject చేయుబడింది కాబట్టి. ఆనాడు నేను Juniourmost Minister of the Cabinet. 10-వ వాడినో, 11-వ వాడినో నాకు తెలియదు శ్రీ పరమేశ్వరన్ 10-వ వాడో, లేక నేను 10-వవాడినో నాకు తెలియదు, వున్న 10మంది Ministers లోనూ కాబట్టి ఆనాడు యిచ్చినటువంటి సలహా నేను నేను చెప్పాను. ఇప్పుడు permits కు యెంతో డబ్బు పెట్టారు రెండింతలు మూడింతలు చేయండి ప్రభుత్వానికి డబ్బువస్తుంది. (మనం వారికి) గౌరవంగా వున్నవాళ్ళు వాళ్లచుట్టూ వీళ్లచుట్టూ తిరిగి, పదిరూపాయలో, పాతిక రూపాయలో యిచ్చి certificates యిది అంతా వ్రాయించుకొనే కష్టం అంతా యెందుకు? ఆకష్టం అంతా తప్పిపోతుందని ఆనాడే నేను సలహా యిచ్చాను. ఈనాడు యేదో క్రొత్తగా చెపుతున్న రహస్యంకాదు. యిది ఆనాటి records యెవరైనా తీసి చూడగల్గుతే ఆవిధంగా ఆ records లో వుంటుంది. ఆ సలహానే యీనాడు ఆచరణలో పెట్టించడానికి సిద్ధంగా వున్నాను. ఏమిటి యీ farce (అని అడుగుతున్నాను) త్రాగ గల్గినవారిని economical గా రు 50, 60 లు ఖర్చుపెట్టగల్గిన వారిని ఖర్చుపెట్ట నివ్వండి.

కాబట్టి ఆనాడు నేనిచ్చిన సలహాలను చెప్పిన ఇప్పుడు ఈపర్మిట్లుకు డబ్బుపెట్టారు. రెండు అంతలు, మూడు అంతలు చేయండి, ప్రభుత్వానికి కాస్తో కూస్తో డబ్బువస్తున్నది. మనము వారికికూడా గౌరవముగా వున్న వాళ్లు అయితే వాళ్ళకుచూపి, వీళ్ళకుచూపి, 5, 10, 25 రూ॥లు యిచ్చి సర్టిఫికెట్లు వ్రాయించుకొన్న కష్టముకూడా తప్పిపోతుందన్నారు. ఆనాడే నేను సలహాయిచ్చాను, నేనీనాడు క్రొత్తగా చెబుతున్న సలహాకాదు. ఆనాడు రికార్డు ఎవరు అయినా తీసి చూపగలిగితే ఇది ఆరికార్డుల్లో వుంటుంది. ఆసలహాను ఈ నాడు పాటించడానికి సిద్ధంగా వున్నాము. ఏమిటి ఈఫార్సు, డబ్బుకల్గినవాళ్ళు యుకనమిక్ గా 50, 60 రూ॥లు ఖర్చుపెట్ట కలిగినవాళ్లు ఖర్చుపెడతారు. ఈసర్టిఫికెట్సులాంటి, అన్ని ఫార్సులే. ఈ ప్రొహిబిషను act లో అలాంటిది ఏమైనా loop holes వుంటె వాళ్ళను తీసివేస్తారు. అట్లుప్రక్క ఈ ప్రొహిబిషనును బాగా

[The Hon. Sri N. Sanjeeva Reddi] [6th November 1954

అమలు జరుపుతాము ఈ దుర్మార్గులుగా, లంచగొండులుగా వున్న వాళ్ళను తీసివేస్తాము. ఈ పంచాయితీల పెద్దమనుష్యుల ఇలాంటివాళ్ళని సహకారానికి తీసుకుంటాము. వెంకటయ్యగారు చెప్పిన స్కీమును అమలు జరుపుతాము. ఈస్కీమును రెండేళ్ళపాటు అమలు జరిపి fail (ఫైలు) అయిందా సక్సెసు అయిందా, ఎన్నిటన్నుల సుగరును మనము పండించినాము, ఎన్నిటన్నుల సుగరును ఇతర దేశాలనుంచి దిగుమతి చేసుకున్నాము అని చూచుకొందాము. ఇదైనా ఏమాత్రము చూచుకోడానికి వూపిరి ఆడనిస్తారా అంటే వచ్చినరోజు మొదలుకొని ఒకటే పోరు వూపిరి ఆడకుండా (నవ్వులు) ఈ ఎవరిక్షేమంకీపోరు పోనీ మీరైనా బాగుపడ్డారా? ఇంత పోరుపెట్టినా ప్రభుత్వానికి ఏమైన లోపము జరిగిందా? నరశింహారావుగారు వున్నారు ఆయన ప్రకాశంగారిపై నాకుబాగా గౌరవముఅని, కాని సంజీవరెడ్డిగారిపైన అంత కోపము లేదనిఅన్నారు. ఆయనకు ఇంకా ఎవరో బయటవున్నారట. ఆ వెంకట్రావుగారి పేరుఎందుకు. ఆయన చచ్చిబ్రతికి వచ్చాడు. బ్రతుకుతాడని అనుకోలేదు. మూడు నెలలు నాగపూరు అస్పత్రిలో వుండి ఎట్లానో వూపిరితో బయటపడ్డాడు. బ్రతికాముర్రా దేముడాఅంటూ నలుగురిని చూచిపోవడానికి యిక్కడకువచ్చి అప్పుడేవెళ్ళిపోయాడు పాపము. ఆయన రాజకీయాలు యింకా చర్చించేస్థితిలోవున్నాడా? ఆయన చెబితే వినేవారు ఎవరు. ఆయనవున్నారు యిక్కడ ఈసమావేశంలో మంచలలో వుండే ఏడాక్టర్ల చేతనో, నీవంటివాళ్ల చేతను చెప్పి స్టేటుమెంటులు వ్రాయించియివ్వడానికి వీలుంది. అపోజిషను పార్టీవారు ఎవరయినా దొరికినప్పుడు ఒక్క స్టేటుమెంటులు యివ్వడము లేదు. ఆయన ఏదో 3 4 నెలల తర్వాత ప్రాణాంతో బయటపడ్డాడు. అంతే ఆయనకు సంతోషం. ఆయనప్పుడు కొంచెం కదలి స్వయంగానడచిపోతే పడుతాడు యిలాటస్థితిలో వున్నాడు వచ్చి ప్రకాశం గారిని మార్చి నన్ను మార్చి, విశ్వనాథంగారిని మార్చి ప్రభుత్వాన్ని మారుస్తున్నారు అని మీరంతా అంటే మీరు ఏమీ అమాయకులు కాదు ఎందుకో అని అన్నారు ఏవుద్దేశ్యముతో అన్నారో నాకుయింకా బోధపడ్డము లేదు. నేను అమాయకుణ్ణి కాబట్టి బోధపడ లేదు. మీరు ఎందుకుఅన్నారు అని గోపాలరెడ్డిగారు

**Sri N. V. L. Narasimha Rao:—On a Point of order, Sir,** మేము అంటున్నారు ప్రజలు అంటున్నారు. నాకు ఇక్కడకు

వచ్చిన తరువాత చాలామంది ప్రజానీకము అంటే ఏమిటో తెలుసుకొన్నాను ఆ ప్రజానీకం అంటున్నారు (నవ్వులు).

**The Hon. Sri N. Sanjeeva Reddi**:—అదేమా దురదృష్టము. మరే ప్రజానీకం సావాసంలోవున్నారు. ఇప్పుడు తప్పుదారిలో వున్నారు రండి ఇటువైపునుంచి నిజమైన ప్రజానీకము. (నవ్వులు) మీ ప్రేయస్సును కోరే ప్రజానీకము ఇటు ప్రక్కవుంది మీరే ప్రజానీకము శ్రేయస్సును కోరుతున్నప్పుడు ఆ ప్రజానీకాన్ని రక్షించేనాయకుడు, అందరికినాయకుడు ప్రజానీకానికి. మీకు, నాకుకూడా పంతులు గారు యిక్కడవున్నారు. మర్చిపోతున్నారు. మధ్యపడిపోతున్నారు. ఎక్కడికో పోతున్నారు మీరు దారితప్పిపోకండి అని ప్రార్థిస్తున్నాను. ఎవరైనాసరే మంచిసలహా చెబితే స్వీకరించడానికి సిద్ధంగా వున్నాను. ఈ ప్రభుత్వాన్ని ఏదోచేయాలి, దూమ్కొత్తిపోయాలి అని మా తమ్ము తిడుతుంటే దానికి సమాధానము చెప్పలేను నాకు వ్యక్తిగతంగా కొంచెము అహంభావము అధికారంలోవున్నప్పుడు వుండాలనుకుంటున్నానునేను. నీరు కొండరామారావుగారుకూడా ఒకపర్యాయము అధికారంలోనికి వస్తేఅహంభావము ఎంత అవసరమో వారికి తెలుస్తుంది. (నవ్వులు) అహంభావములేకపోతే కొద్దిగా ప్రతివారువచ్చి జుట్టుపట్టుకొని లాగి ఈ సబిన్స్పెక్టరును యిక్కడకు మార్చు, ఈ D. S. P. ని అక్కడకుమార్చు అని అందరూ ఎన్నోయిబ్బందులుపెడతారో వారికి తెలుస్తుంది కొంచెము అహంభావము ఎందుకోనాకు ఇంటరెస్టులోలేదో కాదో, ఇది నువ్వుచెపోతున్నది పొరపాటు. నేను ఇది చేయను అని చెప్పగలను. అదిలేకపోతేరాజ్యంపాడైపోతుంది. అదిచెప్పగలరా మంత్రి వుంటాడా లేదా వూడిపోతుంది. అదికావాలి. నేను ఒకతూరి మంత్రి అయినప్పటిఅనుభవమునుబట్టి దీనిని యిక్కడ చెబుతున్నాను.

**Sri N. V. Rama Rao**:—నేనేదో మంత్రులకువున్న రీవి, తప్పులు చెయ్యడము అహంభావముఅని నేను ఎప్పుడు అనలేదు. కాకపోతే సోదర సభ్యులు మాట్లాడేటప్పుడు కాస్త నిరసనగా, చులకనగా మాట్లాడే విధి మంత్రిగ వున్నవారు కాస్త నిదానంగా మాట్లాడాలి. సహనభావంతో వుండాలి. వుదారంగా వుండాలి. అందులో ఉపముఖ్యమంత్రి కేవలం యింకా వుదారంగా వుండాలని నేను అన్నాను కాని...

[6th November 1954

The Hon. Sri N. Sanjeeva Reddi:—చాల సంతోషం. నీరు కొండ రామారావుగారు చెప్పింది ఎప్పుడూ కొంచము అహంభావము వుండాలనివారు వొప్పుకుంటే తిన్ బోర్డరు అది ఎక్కడో అహంభావము ఎక్కువ ఎక్కడ అవసరము అనేది కొంచము ఇంకా కొంచెము అనుభవము అయితే నాకు బాగా తెలుస్తుంది అంతే రీవి లేకపోవడంవల్ల చేసిన పొరపాట్లు ఇంతేబాగా జ్ఞాపకం వున్నాయి. 1945, 49 50 సంవత్సరములో 5 యేళ్ళు ఆరు యేళ్ళుగా మంత్రిగా వున్నప్పుడు ఇది లేకుండా మనము అంధరము ఒకటే కదా అని యెక్కడకు అయినా రావచ్చును అనుభవముపైన ఎప్పుడు కొంచెము అహంభావము లేకపోయిన కావాలని కొంచెము అలవర్చుకుంటున్నాను. దేశక్షేమదృష్ట్యా అంతేకాని యింకొరకంగా కాదు. ఇది అహంభావము అనికాదు. ఇక్కడ ఇబ్బందులు ఇంకా కొంచెము యెక్కడ యేమైనా చేయాలని పనిచేస్తాము అని చెబుతారు. ఈ అహంభావము అంతా తరుచు చేస్తున్నవే. అంతా వ్యక్తిగతంగా మిమ్ముల్లను ఎవరు అయినా ఎప్పుడు అయినా, ఏమైనా అని అంటున్నాను అనుకొంటాను, అనివుంటే క్షమించమని చెబుతున్నాను. నీరాస్కీముకు జయప్రదంగాచేయడము ఈ పాలసీ ఎంతో దుర్మార్గంగా, ఆ నీరా చేసినవాళ్ళను గాని త్రాగుతున్నవాళ్ళను గాని నిరసించకుండా చూడ్డము పంచాయితీలద్వారా దానిని జయప్రదంగా సాగించడానికి చూడ్డము ఈ మెడికలు సర్టిఫికెట్లు ఇలాంటి హింసలు లేకుండా యింకా 50 వేల రూ॥లు డబ్బు ప్రభుత్వానికి యింకా ఎక్కువడబ్బు సంపాదించుకొనే ప్రజలకు వుపయోగించేట్లు ఈ కరప్షను తగ్గించడానికి ప్రయత్నం చేయడము అనికూడా మనము సాధించాలి. మనము సాధించడానికి త్వరగా సాధించడానికి మీ అందరి సహకారం వుంటే త్వరలో సాధ్యమవుతుంది అని నేనుచెబుతున్నాను. విశ్వాసరాహిత్యతీర్మానం వచ్చింది. కాబట్టి సంతోషకరమైన విషయము ఏమిటంటే ప్రభుత్వం ఈ అసెంబ్లీ యొక్క రిజల్యూషను త్రోసివేసిందని లేక సంజీవరెడ్డికి అహంకారము అనో, కోటిరెడ్డికి ఇంకా ఏమో అనో ఇంతవరకు చెప్పారుగాని నాకు ఒక సంతోషకారణమైనటువంటిది ఏమిటంటే ఈనాడు మంత్రిగా లేకుండా దిగిపోయినా ఇప్పటికీ ఈరకంగా చేయించి ద్రోహములు చేసారని చెప్పినందుకు నేను అందరిని అభినందిస్తూ, హర్షిస్తూ, ఆనందిస్తూ ఇంతటితో సెలవు తీసుకొంటున్నాను.

6th November 1954]

Sri N. Sankara Reddi:—అధ్యక్షా వెంక[illegible]య్యగారు యిచ్చిన స్కీము చాలా up to rule స్కీము అని పేపర్లో ఇదివరకు బహుశః సంజీవరెడ్డి చూచియే వుండవచ్చును

Mr. Speaker :—What is it the hon. Member is saying. I am not able to hear Further the discussion is closed because the Leader of the House has already replied.

Sri N. Sankara Reddi.—I am not going to make a speech. I want to make a statement.

Mr. Speaker :—No statement is necessary now. The discussion is closed and we are going to the next step.

Sri N. Sankara Reddi :—It is all right, if you don't allow.

Mr. Speaker :—The question is :

"That this Assembly expresses its want of confidence in the Ministry, for they have failed to respect and implement the recommendations of Ramamurthy Committee as decided by the Assembly on 27th May, 1954"

The Motion was declared lost. A poll was demanded.

Sri G. Latchanna :— అధ్యక్షా, ఛేంబరు తాలూకు గేటు close చేయిస్తే బాగుంటుంది

The House divided thus :

Ayes

1. Sri N. Sankara Reddi
2. ,, A. Venkatasubramaniam
3. ,, B. Ramakrishna Reddi
4. ,, K. Bapanna Dora
5. ,, P. Suryachandra Rao
6 ,, P. V. R. Gajapathi Raju
7. ,, C. V. K Rao
8. ,, K. V. S. Padmanabha Raju
9. ,, R. Siddanna Gowd
10. ,, M. Subba Reddi
11. ,, M. Venkatasubba Reddi
12. ,, N. V. L. Narasimha Rao
13. ,, G. Suryanarayana
14. ,, K. Venkata Shetty
15. ,, S. Vemiah
16. ,, G. Yellamanda Reddi
17. ,, K. Krishna Rao
18. ,, Vavilala Gopalakrishnayya
19. ,, G. Latchanna
20. ,, Saka Venkata Rao
21. ,, T. Lakshminarayana Reddi
22. ,, G. C. Kondayya
23. ,, N. V. Rama Rao
24. ,, K. Subba Reddi
25. ,, M. Bapiah Chowdary
26. ,, B. Gangayya Naidu
27. ,, P. Pundarikakshacharyulu
28. ,, K. Malakondayya
29. ,, K. Pattabhi Ramiah
30. ,, P. Bapu Naidu
31. ,, D. Lakshmayya
32. ,, K. Appala Naidu
33. ,, Kavali Narayana
34. ,, M. Pentanna Naidu
35. ,, M. Hanumantha Rao
36. ,, K. Venkaiah
37. ,, C. Pulla Reddi
38. ,, G. Bapanayya
[illegible] K. Rajagopala Rao

40. „ K. Govinda Rao
41. „ Prabhakara Chowdary
42. „ D. Seetharamiah
43. „ T. Potha Raju
44. „ P. Venkatasiviah
45. „ P. Narasimha Reddi
46. „ N. Sivarami Reddi
47. „ B. Sankarayya
48. „ G. Rama Rao
49. „ P. S. Ramachandra Rao
50. „ B. Lakshminarasa Raju
51. „ P. Rama Rao
52. „ G. Anjaneyulu
53. „ G. Joseph
54. „ M. Narayanasamy
55. „ K. Ranga Rao
56. „ P. Syamasundara Rao
57. „ M. Kune Rao
58. „ G. Nageswara Rao
59. „ M. Lakshmanasamy
60. „ T. Nagi Reddi
61. „ P. Venkateswarlu
62. „ M. Veerabhadram
63. „ G. Satyanarayana
64. „ V. Sri Krishna
65. „ Chandra Ramalingaiah
66. „ A. Venkatrama Raju
67. „ V. Kama Rao
68. „ S. Kasi Reddy
69. „ R. Venkatajagga Rao

Noes.

1. The Hon. Sri T. Prakasam
2. „ Sri N. Sanjeeva Reddi
3. „ Sri K. Koti Reddi
4. „ Sri T. Viswanatham
5. „ Sri D. Sanjivayya
6. „ Sri S. B. P. Pattabhirama Rao
7. „ Sri P. Thimmma Reddi
8. Sri P. Ranga Reddi
9. „ M. Nageswara Rao
10. Srimathi Thamma Kotamma Reddi

[6th November 1954

11. Sri Raju V. V. Krishnam Raja Bahadur
12. „ K. Adikesavulu Naidu
13 „ D. Ramabrahmam
14 „ R. B V Sudarsana Varma
15 „ M. Doraikannu
16 „ T N Venkatasubba Reddi
17 „ L. Lakshmana Das
18. „ K V. Vema Reddi
19 „ B. Krishnamurthy Rao
20 „ K. Varadachari
21. „ V. C. Chudamani Deo
22. „ P. Sangam Naidu
23. „ H. Ramalinga Reddi
24. „ P. Satyanarayana Reddi
25. „ G. Nagabhushanam
26. „ H. Satyanarayana Dora
27. „ T. C. Atchannaidu
28. „ K. Suryanarayana
29. „ K. Shanmugam
30. „ D. Narayana Raju
31. „ P. Gunnayya
32. „ P. Venkatasubbayya
33. „ Thota Ramaswamy
34. „ G. Sivasankara Reddi
35. „ S. Narayanappa
36. „ M. Appa Rao
37. „ N. Ramabhadra Raju
38. „ K. Balanarayana Reddi
39. „ A. Venkatramiah
40. „ Ch. S. R. V. P. Murthy Raju
41. „ Srungaram
42. „ P. Venkataswami Reddi
43. „ T. Mallayya
44. „ M. Rajeswara Rao
45. „ Y. V. Krishna Rao
46. „ P. Gopalakrishna Reddi
47. „ K. Chenchurama Naidu
48. „ D. Dasarathararamaiah
49. „ Asi Neeladrirao Reddi
50. „ K. Santhappa
51. „ Ch. Indrayya
52. „ K. Venkatanarayana Dora
53. „ R. Lakshminarasimham Dora

6th November 1954]

54. „ Y. Audinarayana Reddi
55. „ K. V. Ramesam
56 „ K. Veeranna Padal
57. „ C. Subbarayudu
58 „ P. Kotaiah
59. „ Raja Sagi Suryanarayana Raju
60. „ K. Ramaiah
61. „ D. Basivi Reddi
62. „ K. Ramamurthy
63 „ Bhojja Appala Swamy
64. „ K. Srinivasulu
65. „ K. Ramiah Chowdary
66 „ P. Chinnamma Reddi
67. „ Sri B. Subba Raju
68. „ N. Venkatayya

Neutral: Sri V. Chidanandam.

Ayes: 69, Noes: 68, Neutral: 1

Mr. Speaker :—The Motion is carried. I adjourn the House Sine Die.